ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఆగష్టు 1, 2025 | సంపుటి - 21 | సంచిక 317 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

- పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి
- పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగలదని వ్యాఖ్య

**వాషింగ్టన్:** భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్


వివరాలు 6లో..



## ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ

### ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం

### అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



**అమరావతి (నినాదం):** రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన' అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ. 2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 ▸▸వివరాలు 2లో

## రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు



- పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం
- పరామర్శించ డానికి వస్తే తప్పేంటి
- ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు
- ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు
- జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ
- మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ
- మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు

**నెల్లూరు, (నినాదం):** రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ ▸▸వివరాలు 2లో

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

### ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం

### మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం



2

**న్యూఢిల్లీ, (నినాదం):** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది.



## జగన్ కువిమర్శలు మానాలి

### బాబు కాదు..నీవే బావిలో దూకాలి - జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కోటంరెడ్డి

**నెల్లూరు, (నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అలాంటి సీఎంను అభినందించుకున్నా ఫర్వాలేదు కానీ.. ఆయనను శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. గతంలో హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగితే పోలీసుల వైఫల్యం అంటూ ప్రభుత్వంపై నిందలు వేశారని గుర్తు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. గురువారం నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అయితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా.. ముందస్తు చర్యలు తీసుకుంటే ఆంక్షలంటున్నారని వైసీపీ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబును బావిలో దూకాలని వైఎస్ జగన్ అంటున్నారు.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ జగన్ బావిలో దూకాలని పేర్కొన్నారు. జగన్ పర్యటన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చెయ్యి విరగొట్టారన్నారు. ▸▸వివరాలు 2లో

## వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది



- ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్‌కు మెయిల్
- మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు
- రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం
- రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు
- మీడియాతో మంత్రి నారా లోకేశ్

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిళ్లు పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీకృష్ణకు సంబంధమున్నట్లు తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ▸▸వివరాలు 2లో

## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

### స్పీకర్ ఓంబిర్లతో మర్యాదపూర్వక భేటీ

### సమస్యలపై మనోహర్ లాల్ ఖట్టర్‌కు వినతులు



2

పార్లమెంటు ఆవరణలో నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పార్టీ ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే



- ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాల పరిమితి విధించాలనే అంశంపై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం

వివరాలు 2లో..

### సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ





## తీర్పును స్వాగతించిన కెటిఆర్

చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు

3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై



2

**చెన్నై:** తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు.

## మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

### సిట్‌ను ఆదేశించిన ఎసిబి కోర్టు



**విజయవాడ(నినాదం):** మద్యం కుంభకోణం కేసులో నగదు సీజ్ వ్యవహారంపై ఏసీబీ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సీజ్ చేసిన ఈ నగదు మొత్తాన్ని బ్యాంక్‌లో డిపాజిట్ చేయాలని సిట్‌ను ఏసీబీ కోర్టు గురువారం ఆదేశించింది. విజయవాడ ఎస్‌బీఐ మాచవరం శాఖలో ఈ నగదునంతా డిపాజిట్ చేయాలని జారీ చేసిన ఆదేశాల్లో కోర్టు స్పష్టం చేసింది. బుధవారం హైదరాబాద్ శంషాబాద్‌లోని ▸▸వివరాలు 2లో

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

### 15 నెలల పాటు విచారించిన కమిషన్

కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ

115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్



**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. ▸▸వివరాలు 2లో



2

## పరామర్శలా.. బలప్రదర్శనలా ?

మహిళా ఎమ్మెల్యేను దుర్భాషలాడితే పరామర్శలా

ఇదెక్కడి రాజకీయ నీతి జగన్

మండిపడ్డ హోంమంత్రి అనిత

## ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ

కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారథి హాజరయ్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎ▢ `లాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎ▢ `లాంటేషన్పై చర్చించారు. అమరావతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్

వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే ప్రక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరు దేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే ప్రక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

## పార్లమెంటు ఆవరణలో బాలకృష్ణ సందడి

తన నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులు సమర్పించారు. అంతకుముందు బాలకృష్ణకు తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తాను రోజూ పార్లమెంటుకు వచ్చేందుకు ఉపయోగించే సైకిల్‌ను చూపించారు. దీంతో బాలయ్య అక్కడ సరదాగా కాసేపు సైకిల్ నడిపారు. అనంతరం టీడీపీ ఎంపీలతో కలిసి స్పీకర్ ఓం బిర్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పీకర్‌ను ఘనంగా సన్మానించి పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఆ తరువాత కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీ-అయ్యారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు వినతులను ఆయనకు సమర్పించారు. తెలుగు దేశం పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తున్న పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ పాటుపడుతోందని బాలకృష్ణ ఈ సందర్భంగా అన్నారు.

## మద్యం కేసులో దొరికిన డబ్బు డిపాజిట్

కాచారంలో రూ. 11 కోట్ల నగదును సీజ్ చేసినట్లు- కోర్టులో సిట్ అధికారులు మెమో దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఏసీబీ కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఏసీబీ కోర్టు ఆదేశాలతో మరికొద్దిసేపట్లో సిట్ కార్యాలయం నుంచి రూ. 11 కోట్ల నగదును తరలించి మాచవరం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో సిట్ అధికారులు డిపాజిట్ చేయనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే పలువురిని సిట్ అధికారులు విచారించారు. ఆ క్రమంలో వరుణ్‌ను విచారించారు. అతడు చెప్పిన ఆధారాలతో బుధవారం హైదరాబాద్‌లోని శంషాబాద్ కాచారంలో ఒక ఇంట్లో రూ.11 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదును ఏపీలోని సిట్ కార్యాలయానికి తరలించారు. అందుకు సంబంధించిన నివేదికను ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు ఈ రోజు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు పైవిధంగా ఆదేశించింది.

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు-డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు. అయితే, పార్టీలో ఏర్పడిన అంతర్గత కలహాలతో బహిష్కరణకు గురైన ఆయన.. సొంతంగా తన వర్గాన్ని విస్తరించుకున్నారు. తాజాగా ఎన్డీయే నుంచి కూడా బయటకు రావడం.. 2026 అసెంబ్లీ ఎన్నికల ముంగిట తమిళ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.



# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ- కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి-కై-నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

# పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ ప్రక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడిరది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీప్▢ాలతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడిరది. దీనిని బిఆర్ఎస్ నేతలు స్వాగతించాలి.

### సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం

ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంచ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడిరచింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కై-న ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

### తీర్పును స్వాగతించిన కెటిఆర్

సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి ధన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.

# పరామర్శలా..బలప్రదర్శనలా ?

**అమరావతి (నినాదం):** పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. నేరుగా వెళ్లి పరామర్శించకుండా ఇంత హంగామా చేయడం అవసరమా అని అన్నారు. పోలీసులు పరిమితంగా అనుమతి ఇచ్చినా కూడా తెలుసుకోకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. ఓ మాజీ సిఎంకు ఇది తెలియదా అని అన్నారు. జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పు



పట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారని అన్నారు. ఇలా ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతు న్నారని ప్రశ్నించారు. ఇదేనా జగన్ సిఎంగా చేసిన పాలన అన్నారు. రాజకీయంగా ప్రశాంతిరెడ్డిని ఎదుర్కోలేక చవకబారు వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి జగన్ పరామర్శ సిగ్గుచేటన్నారు.. ఆస్తి పంపకాల విషయంలో తల్లీచెల్లిపై కోర్టులో గెలిచానని వీరంగం చేసే వ్యక్తిని జగన్‌లోనే చూశా. జగన్ చేసేది పరామర్శలా? బల ప్రదర్శనలా? పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేస్తే పోలీసులు అనుమతులు ఇవ్వాలా? జగన్ నెల్లూరు పర్యటనలో ఫేక్ విజువల్స్ ప్రసారం చేశారు. లేని జనాల్ని చూపించటానికి బంగారుపాళ్యం విజువల్స్‌ను నెల్లూరు పర్యటనగా చూపించారు. విశ్వసనీయత, పత్రికా విలువల గురించి గొప్పగా లెక్చర్లు ఇచ్చిన భారతీరెడ్డి ఈ ఫేక్ వీడియోలపై ఏం సమాధానం చెప్తారని మంత్రి అని ప్రశ్నించారు.

## వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది

ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ఎ`లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రా(ని)కి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తుచేశారు. విశాఖను ఐటీ- పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వడైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పనికొస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

## జగన్ కువిమర్శలు మానాలి

ప్రభుత్వాసుపత్రి గోడను సైతం కూలగొట్టారని తెలిపారు. నడి రోడ్డుపై ధర్నాలకు దిగారన్నారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలా అయితేనే ఈ తరహా ఘటనలు పునరావృతం కావని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ వెంట ఉన్న అనుచర గణం వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా కోటంరెడ్డి ఎండగట్టారు. చర్యకు ప్రతి చర్య తప్పకుండా ఉంటు-ందని వారికి సూచించారు. గత ఐదేళ్ల అధికారంలో ఉండి.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు తాము తప్పకుండా సమాధానం ఇస్తామన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌ను అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రశంసించారు. రాష్ట్రా(ని)కి సీఎంగా చంద్రబాబు ఉండడం వల్లే.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు అందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టీ-డీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. అదే సమయంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా ఎన్నో నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. గత ఐదేళ్లలో టీ-డీపీ సీనియర్ల మీద ఏ విధంగా కేసులు పెట్టావో మరిచిపోయావా అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. గతంలో అక్క, అన్నా అంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చుట్టు- వైఎస్ జగన్ తిరిగారన్నారు. ఆ తర్వాత వారిపై ప్రసన్న కుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో.. అతడిని వైఎస్ జగన్ వెనకేసుకు వస్తున్నాడన్నారు. మీకు ఇంగిత జ్ఞానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడికి, నెల్లూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. టీ-డీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై జగన్ మైనింగ్ ఆరోపణలు చేశారన్నారు. ఇదే మైనింగ్ మీ తాత వైఎస్ రాజారెడ్డి సైతం చేశారని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు.

## సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరిం చింది. ఇకపోతే సంజయ్ కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్‌కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు- ఉందని వ్యాఖ్యానించింది. నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM-VI ADDL. Judicial Magistrate of First Class : Uppal MEDCHAL-MALKAJGIRI DISTRICT : AT : L.B.NAGAR
O.S.No. 935 of 2025

Between :
1.Penumatcha Satyanarayana Murthy, S/o. late Penumatcha Brahmanandam & others.
..Plaintiffs

And

1. The Tahsildar, Uppal Mandal, M.M.Dist.
2. All concerned
..Defendants

To,
1. The Tahsildar, Uppal Mandal, M.M.District.
2. All concerned

Please take notice that the plaintiffs herein have filed the above suit for Declaration of the Legal Heirs of deceased P. Brahmanandam S/o Late P. Tatacharyulu vide O.S.No 935 of 2025 who died on 15-08-1972 .On the file of the Hon'ble II ADDL. JUNIOR CIVIL JUDGE , M.M.Dist, Uppal, At L.B.Nagar against you and another defendant and the above suit is posted on 25-08-2025 for your appearance. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// By order of the Hon'ble Court//

M/s.V.SHESHAGIRI RAO
B.Sc.,LL.B.,
Advocate,
Plot No.98/A, H.No.2-4-846/1
Road No.8,
Samathapuri colony,
Opp: New Nagole,
Kothapet, Hyderabad. Cell :9440742794
Counsel for plaintiffs

## మద్యం షాపులకు గ్రామసభల
# అనుమతి లభించేనా..?

**కోరంకి సరిపడా సభ్యులు హాజరవుతారా ?**

**మద్యం షాపులపై గిరిజనులకు ఆసక్తి ఉందా ?**




**భద్రాద్రి కొత్తగూడెం (ప్రతినిధి (నినాదం):** వచ్చే జనవరి నుంచి కొత్తగా ఏర్పాటు చేయబోయే మద్యం దుకాణాల కోసం షెడ్యూల్ ప్రాంతంలో అవసరమైన పీసా గ్రామసభల ఆమోదం నిమిత్తం గ్రామపంచాయతీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ఈ పీసా గ్రామసభలు కోరంలేక వాయిదా పడుతున్నాయి. ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న సమయంలో గిరిజనులు పనులు పోగొట్టుకొని కేవలం మద్యం దుకాణాల కోసం పెట్టే గ్రామసభలకు హాజరు కావడం కష్టమే. కోరం లేకపోతే వాయిదా వేయడం తప్ప సభ నిర్వహించకూడదు. వ్యవసాయ పనుల సమయంలో కోరంకి సరిపడా గిరిజనులను హాజరు వేయడం అధికారులకు సాధ్యం కాదు. గతంలో మద్యం వ్యాపారులు తమ అవసరం కోసం గిరిజనులకు ఒకరోజు కూలి డబ్బులు ఇచ్చి మరీ గ్రామసభకి జనాన్ని తరలించేవారు. అయితే ప్రస్తుతం నడుస్తున్న మద్యం షాపులకు ఇంకా ఐదు నెలల గడువు ఉంది. అప్పటికి నంది.. నారాయణుడు ఎవరో అన్నట్టుగా మద్యం వ్యాపారులు మనకెందుకులే అని శ్రద్ధ చూపడం లేదు. మద్యం వ్యాపారులు జోక్యం చేసుకోకుండా గ్రామసభలకు జనం రావడం అసాధ్యం. వ్యాపారులు జోక్యం చేసుకోవడానికి ఖర్చుకి జంకుతున్నారు. ఇప్పుడు ఖర్చు పెట్టి గ్రామసభలు సక్సెస్ చేస్తే తర్వాత వేలంలో తమకి షాపులు రాకుంటే ఇపుడు పెట్టిన ఖర్చు ఎలా రికవరీ అవుతుందనేది వ్యాపారుల భయం. అందుకే పీసా గ్రామసభలకు మద్యం వ్యాపారులు దూరంగా ఉంటున్నారు. వ్యాపారులు దూరంగా ఉన్నన్ని రోజులు పీసా గ్రామసభలు జరగడం కష్టమే అనేది జగమెరిగిన సత్యం. సభల నిర్వహణకు సహకరించాలని ఎక్సైజ్ అధికారులు ఇప్పటికే స్థానిక వ్యాపారులపై వత్తిడి చేస్తున్నట్టుగా సమాచారం. ఎంపిటిసి, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాకముందే పీసా గ్రామసభలు పూర్తి చేయాలి. షెడ్యూల్ వస్తే మద్యం వేలం పాటలకు ఆటంకం కలుగుతుందని భావించిన ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు ముందే కొత్త మద్యం దుకాణాల ప్రక్రియ పూర్తి చేస్తే ఆదాయం కూడా వస్తుందనే ఆలోచనతో పీసా గ్రామసభల నిర్వహణకి ఆదేశాలు ఇచ్చింది. ఆ మేరకు సంబంధిత అధికారులు పీసా గ్రామసభల నిర్వహణకు ఏర్పాట్లు చేసినా గిరిజనుల నుంచి స్పందన కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో అధికారులు గ్రామసభల తీర్మానం ఎలా ఆమోదిస్తారనేది వేచి చూడాలి....

Canara Bank
A Government of India Undertaking
Syndicate

ఎస్‌డి రోడ్ బ్రాంచ్, సికింద్రాబాద్
Phone: 7382932264
Email:cb0845@canarabank.com

**లాకరు లో ఉన్న ఐటముల యొక్క బంగారు వేలం**

మా ఎస్.డి. రోడ్ బ్రాంచ్ సికింద్రాబాద్ బ్రాంచ్, దిగువ తెలిపిన లాకర్ హోల్డర్ ఐన మీకు అ తెలియజేయునది ఏమనగా, అనగా మీకు వివిధ నోటీసులు మరియు డిమాండ్ ను పంపినప్పటికి లాకర్ అద్దె చెల్లించుటలో విఫలమైనారు. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ హోల్డర్ చే అంగీకరించబడిన నియమనిబంధన ప్రకారం నిబంధనలను అనుసరిస్తూ **తేది 22.02.2024న** లాకర్‌ను బలవంతముగా తెరిచినారు మరియు లాకర్ లో ఉన్న ఆభరణాలు **తేది 06.08.2025న వేలం వేయబడును.** సంబంధిత లాకర్ హోల్డర్ వేలాన్ని నివారించుటకు గడువు తేదీ లోగా బ్యాంక్‌కు వచ్చి & బకాయిలను చెల్లించవలసిందిగా కోరడమైనది.

| లాకర్ నం. | లాకర్ సిబిఎస్ ఖాతా నం. | గరిష్ట బరువు | లాకర్ అద్దెదారుని పేరు |
|---|---|---|---|
| 208 | 123004180387 | 6.10 Grams | లాకర్ అద్దెదారుని పేరు : బల్జీత్ గుర్నా, 207 మౌంట్ సంతోషి అపార్టుమెంట్స్, బేగంపేట్, హైదరాబాద్-500016. |

తేది: 01.08.2025, ప్రదేశం సికింద్రాబాద్,
అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ -500 095, T.S. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

**స్వాధీనతా ప్రకటన** (రూల్ 8(1) క్రింద స్థిరాస్తి కొరకు)
**SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తి స్వాధీనతకు సంబంధించి నోటీసు ప్రచురణ**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపినవారిని నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తములను తిరిగి చెల్లించమని కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకముదారు ప్రతి ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీలలో **స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన రుణబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటలో లభ్యత నందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 ఉప సెక్షన్ (8) క్రింద నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.
**బ్యాంక్‌చే ఇంతకుముందు జారీ చేయబడిన SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తేది : 26.05.2023తో గల స్వాధీనత ప్రకటన ఎస్.ఎ. నెం.307/2023తో డిఆర్‌టి-1, హైదరాబాద్ వారిచే కొట్టివేయబడినది అందువలన గౌ॥ డిఆర్‌టిచే మంజూరు చేయబడిన స్వేచ్ఛను అనుసరించి మీకు ప్రస్తుతమున్న తాజా ప్రకటన జారీ చేయడమైనది.**

| ఖాతా నెంబర్/ రుణగ్రహీత & హామీదారు పేరు & చిరునామా | ఛార్జ్/ తనఖా ఆస్తి యొక్క వివరణ | డిమాండ్ నోటీసు తేది | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| 1) శ్రీ దొమ్మాటి సాయికృష్ణ తండ్రి దొమ్మాటి సాంబయ్య, ఇం.నెం.3-47, మల్లక్కపేట గ్రామం, పరకాల మండలం, వరంగల్ జిల్లా -506164 ఇరువురి నివాసం : ఇం.నెం. 2-6-1007, కె.ఎల్.ఎన్. రెడ్డి కాలనీ, సుబేదారి, హన్మకొండ, వరంగల్ - 506001 ఇం.నెం.2-8-656, ఫ్లాట్ నెం.403, కామాక్షి టవర్స్, ఎక్సైజ్ కాలనీ, హన్మకొండ, వరంగల్ - 506002 శ్రీ దొమ్మాటి సాంబయ్య (పిఓఎ హోల్డర్) తండ్రి సర్సయ్య, ఇం.నెం. 2-6-1007, కె.ఎల్.ఎన్. రెడ్డి కాలనీ, సుబేదారి, హన్మకొండ, వరంగల్ - 506001 ఇరువురి నివాసం : ఇం.నెం.2-8-656, ఫ్లాట్ నెం.403, కామాక్షి టవర్స్, ఎక్సైజ్ కాలనీ, హన్మకొండ, వరంగల్ - 506002. ఖాతా నెం. HL-REALTY No. 37905118683 | ఆస్తి యజమాని: శ్రీ దొమ్మాటి సాయి కృష్ణ తండ్రి దొమ్మాటి సాంబయ్య, వరంగల్ (ఆర్.ఓ) జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 19346/2018 తేది: 01.09.2018 ప్రకారం శ్రీ దొమ్మాటి సాయికృష్ణ తండ్రి దొమ్మాటి సాంబయ్యకు చెందిఉండి వరంగల్ (అర్బన్), జాయింట్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో ఎక్స్‌టెండెడ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ జిల్లా (అర్బన్), హన్మకొండ మండలం, లస్కర్‌సింగారం రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 316లోని 16.18 చ.గ.ల కామన్ ఏరియాలతో కలుపుకొని 145.64 చ.గ.లు లేదా 121.76 చ.మీ.ల విస్తీర్ణము మొత్తం 161.82 చ.గ.లు గల ఖాళీ ప్లాట్ (భాగము) కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 5' కామన్ లేన్ & రామ్ చందర్ రెడ్డి యొక్క ప్లాట్, **దక్షిణం:** శ్రీరాంరెడ్డి యొక్క ప్లాట్, **తూర్పు:** డి. విమల కుమారి యొక్క ఖాళీ ప్లాట్ (భాగము), **పడమర:** 80' రోడ్డు. **కామన్ ఓపెన్ ఏరియా:** 1. కొనుగోలుదారు- దొమ్మాటి సాయి కృష్ణ & 2. దామ విమల కుమారి కొరకు ఉపయోగించే 32.36 చ.గ.లు. ఒక్కొక్కరి వాటా 16.18 చ.గ.లు. | 17-02-2023 | 31-07-2025 | తేది: 31.07.2025 నాటికి రూ. 54,52,322/-( రూపాయలు యాభై నాలుగు లక్షల యాభై రెండు వేల మూడు వందల ఇరవై రెండు మాత్రమే) + తేది : 31.07.2025 నుండి తదుపరి వడ్డీ అదనము. |

తేది : 31.07.2025, ప్రదేశం : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, Hyd.

## ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం




**కరీంనగర్ బ్యూరో (నినాదం):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం విశేష సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కమిషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి. రాజేందర్, జమ్మికుంటలో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు , ఎల్.ఎం.డి.లో ఏఎస్సైగా పనిచేసిన కె. దామోదర్ రావు , కరీంనగర్ రూరల్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి , రూరల్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన వై. చంద్రమౌళి , ఇల్లందకుంటలో ఏఎస్సైగా పనిచేసిన ఎం. మల్లయ్య , సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం. మహేందర్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సాధారణ ప్రక్రియ అని, అయితే అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం గొప్ప విజయమని కొనియాడారు. పోలీసు అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టీవీఆర్ మోడల్ హైస్కూల్‌ల్లో ఘనంగా గ్రీన్ కలర్స్‌డే ఉత్సవాలు




**కుత్బుల్లాపూర్, జులై 31 (నినాదం) :** సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీలోని టీ వి ఆర్ మోడల్ హై స్కూల్ లో " టీ వి అర్" గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్ కె జి, యు కె జి గ్రీన్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ టి,వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ , శ్రావణ మాసాలలో పచ్చని చెట్లు చిగురించి ప్రకృతి కనుల విందు చేస్తుంది. అలాంటి ప్రకృతి నుండి మనకు లభించే బొప్పాయి, సీతాఫలం, బత్తాయి వంటి పండ్లు కాయలు తినడం వల్ల జరిగే ఆరోగ్య లాభాలను తరగతి గదిలో నేర్పించడం మా విద్యాసంస్థల ప్రత్యేకత అని పేర్కొన్నారు. కూరగాయలకు అనుకూలమైన వాతావరణం ఆకుపచ్చదనాన్ని నిండుగా వెదజల్లే ప్రకృతి మానవాళికి ప్రాణవాయువును అందించడం, ఇవన్నీ కూడా మానవ జీవితానికి అత్యంత ముఖ్యమైనవని తెలుపుటకు నిదర్శనంగా గ్రీన్ కలర్ డే వేడుకలను నిర్వహించి వాటి ప్రాముఖ్యతను తెలియజేస్తామన్నారు. చిన్నారులకు ఆరోగ్య లాభాలను చేకూర్చే ఆకుకూరలు, విటమిన్లు కలిగిన పండ్లు, కూరగాయలను ఆరోగ్యాన్ని ఇచ్చేవి గా గుర్తించడం చిన్నారులకు అవగాహన కల్పించడం తద్వారా తల్లిదండ్రులకు తెలియజేయడం మా బాధ్యతగా విద్యా సంస్థలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పండ్లు కూరగాయలు ఆకుకూరల విషయంలో సంపూర్ణ ఆరోగ్యం అందిస్తాయనిటకు అవగాహన కల్పించడం లో మా అధ్యాపక బృందం చేసిన ప్రయత్నం అని హితవు పలికారు. చిన్ననాటి నుండి విద్యార్థిని విద్యార్థులకు రంగులు వాటి ప్రాముఖ్యత వివిధ రకాల పోషక ఆహారాలను వివరించడం వల్ల చిన్నారులు చైతన్యవంతులుగా అవుతారని తమ విద్యాసంస్థల అధ్యాపక బృందం అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగమే ఈ కార్యక్రమాల లక్ష్యమని వంశీకృష్ణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ కె జి, యూకేజి విద్యార్థిని విద్యార్థులు ప్రీ ప్రైమరీ అధ్యాపక బృందం ప్రిన్సిపల్ జయరాజు పాల్గొన్నారు.

Chola
Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై - 600 032, తమిళనాడు
ఇ-వేలం అమ్మకపు ప్రకటన (అమ్మకము ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) క్రింద జారీ చేయబడిన స్థిర సెక్యూర్డ్ ఆస్తుల యొక్క అమ్మకం ప్రకటన
[illegible] మరియు ముఖ్యంగా కాలమ్-(ఎ)లోని రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ చార్జ్ చేయబడిన కాలమ్-(సి)లో వివరించిన [illegible] చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, హౌసింగ్ యొక్క అధీకృత అధికారిచే కాలమ్-(డి)లో వివరించిన విధముగా నిర్మాణాత్మకముగా స్వాధీనములోకి తీసుకోబడినవి, అవి "ఎలా ఉన్నవి అక్కడ అలాగే", "ఉన్నవి ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నవో అవే" ప్రాతిపదికపై విక్రయించబడతాయి.
[illegible]

| క్ర. సం. | [A] రుణ ఖాతా నెం./ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేర్లు | [B] డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | [C] స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ | [D] స్వాధీనము రకము | [E & F] రిజర్వు ధర (రూ.లలో) బయానా (రూ.లలో) | [G] వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.: HL22KRM000122146 [illegible] | 30-07-2025 నాటికి బకాయి మొత్తం రూ.27,63,003/- [illegible] | [illegible] | [illegible] | రూ. 30,00,000/- [illegible] రూ. 3,00,000/- [illegible] | 08-09-2025న ఉ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు [illegible] |
| 2 | రుణ ఖాతా నెం.: HL21AON000115813 [illegible] | 31-07-2025 నాటికి బకాయి మొత్తం రూ.29,50,884/- [illegible] | [illegible] | [illegible] | రూ. 46,55,000/- [illegible] రూ. 4,65,500/- [illegible] | 08-09-2025న ఉ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు [illegible] |
| 3 | రుణ ఖాతా నెం.: HL03KRM000177539 [illegible] | 30-07-2025 నాటికి బకాయి మొత్తం రూ.24,78,347/- [illegible] | [illegible] | [illegible] | రూ. 33,75,000/- [illegible] రూ. 3,37,500/- [illegible] | 08-09-2025న ఉ.02.00 గం.ల నుండి సా.04.00 గం.ల వరకు [illegible] |

తనిఖీ తేదీ& సమయం: 04.09.2025న ఉ.11.00గం.ల నుండి సా.4.00 గం.ల మధ్య | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/-
పాల్గొనుటకు బిడ్/ బయానా/ అభ్యర్థన పత్రము దాఖలుకు ఆఖరి తేది: 06.09.2025న సా. 05.00 గం॥ల లోపు.

* చెల్లింపు తేది మరియు/లేదా అది వసూలు అయ్యే తేదీ వరకు లెక్కించే విధంగా రుణ ఒప్పందం నిబంధనల ప్రకారం వర్తించు విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥గు॥ వాటితో పాటు.
ఆస్తి తనిఖీ కొరకు లేదా బిడ్ డాక్యుమెంట్ పొందుటకొరకు లేదా ఏవైన ఇతర విచారణల కొరకు ఏదేని సహాయం కోసం శ్రీ మారం శ్రీనివాస్, సంప్రదించు నెం.9618237560, ఇ-మెయిల్ ఐడి: maramsrinivas@chola.murugappa.com/ శ్రీ గణేష్ రామ్, సంప్రదించు నెం.96770 02910/ షేక్ అల్తాఫ్, ఇ-మెయిల్ ఐడి: <shaikau@chola.murugappa.com>, ఫోన్ నెం. 9966867687 మరియు అంబాల నరేష్, ఇ-మెయిల్: <ambalanaresh@chola.murugappa.com>, ఫోన్ నెం. 9701034031/శ్రీ గణేష్ రామ్, ఫోన్: 96770 02910 చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధికారిని సంప్రదించవలెను. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు లేదా సమాచారం మేరకు పైన తెలిపిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై తాకట్టు రుణభారములు లేవు.
తేది: 31.07.2025
ప్రదేశం: పెద్దపల్లి, సూర్యాపేట, కరీంనగర్, తెలంగాణ
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

## ఉత్తరాలు బాగుండాలంటే మొక్కలు నాటాలి

**రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నలగొండ ప్రతినిధి జులై 31 (నినాదం) :** భవిష్యత్తు తరాల బాగును దృష్టిలో ఉంచుకొని వనమహోత్సవం కింద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం తప్పనిసరి అని, రానున్న తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండేందుకు చెట్లే ఆధారమని, అందువల్ల ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వనమహోత్సవం కింద జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలు వాటి కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు .వర్షాకాలం పూర్తయ్యేలోపే మొక్కలు నాటడం పూర్తిచేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ మండలం, వెలుగు పల్లి గ్రామానికి చెందిన రిషికేశ్ పిడుగుపాటుకు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు


**ప్రశాంత వాతావరణంలో జీవించండి**

**రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై31,(నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన టివి హనుమంతరావు అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్, ఎం సుగుణ, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, (అకౌంట్స్), మహమ్మద్ షర్ఫుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీసీఎస్ ఎల్ బి నగర్, డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్, మహమ్మద్ ఫైజుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీఐ సెల్, వి సాగర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ , ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషీర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు సిబ్బంది సంక్షేమం కోసం తాను ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా త్వరగా పెన్షన్ మంజూరు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సిఎ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డీఆర్ఎం కలిసి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, జూలై 31 (నినాదం న్యూస్) :** సికింద్రాబాద్ డి ఆర్ ఎం కార్యాలయం లో సికింద్రాబాద్ డి ఆర్ యం గోపాలకృష్ణన్, సౌత్ సెంట్రల్ రైల్వే, రైల్వే చీఫ్ ఇంజనీర్ నాగభూషణం గారిని మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఆర్ యు బి మరియు ఆర్ ఓ బి పనులు త్వరగా చేపట్టాలని వినతి పత్రం అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అందుకుగాను సికింద్రాబాద్ డిఆర్ఎం మరియు రైల్వే చీఫ్ ఇంజనీర్ రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో ఆర్ యు బి, ఆర్ఓబి పనులు కొరత గతిన చేపట్టాలని, భూదేవి నగర్ ఆల్వాల్ రైల్వే స్టేషన్ పాదచారులకు దారి కొరకు అడిషనల్ గేటు ఏర్పాటు చేయాలని , శ్రీనగర్ కాలనీలో మౌలాలి డ్రైనేజీ కొరకు ఐలా స్థలం గుండా వెళ్లేందుకు అనుమతి తీసుకొని డ్రైనేజీ పైపులైను వేయాలని, తాళ్లబస్తీ.ఇక్రిశాట్. కాలనీ ఈస్ట్ ఆనంద్ బాగ్ లో రైల్వే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలనివాజ్పేయి నగర్, నేరేడిమేట్ బిపి 8) అర్ యు బి పనులు త్వరగా చేపట్టాలని అదేవిధంగా చంద్రగిరి వినాయక్ నగర్ కాలనీలో రైల్వే స్థలంలో నీరు నిల్వ ఉన్నచోట డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని వినతిపత్రం అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జె ఎ సి వెంకన్న, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్న యాదవ్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, బంటి, భరత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల సుందరీకరణ చేపట్టాలని హైడ్రా కమిషనర్‌కు వినతి




**నాచారం, జులై 31 ( నినాదం) :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ ని బుద్ధ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా, నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి నగర్ చెరువు, పటేల్ కుంట, రామాంతపూర్ పెద్ద చెరువు, చిన్న చెరువుల్లో సుందరీకరణ పూడిక తీత గురించి చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ త్వరలోనే అన్ని చెరువులు చూసి పనులు ప్రారంభిస్తానని తెలిపారు. రామంతపూర్ చెరువుకి వచ్చి పరిశీలిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్ రావు, బైరీ నవీన్ గౌడ్, నేమూరి మహేష్ గౌడ్, కాలేరు నవీన్, ఇంద్రయ్యా, జెట్ట కిషోర్, భాషపల్లి నిరంజన్ చారి, రాంరెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ నిర్వహించిన సైదాబాద్ పోలీసులు



**మహేశ్వరం, జులై 31 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్, సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ ఎస్. చైతన్య కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మలక్‌పేట్ నియోజకవర్గం సైదాబాద్ డివిజన్‌లో వాహనాల తనిఖీలు చేపట్టారు. సైదాబాద్ కాలనీ రోడ్ లైన్ వద్ద జరిగిన ఈ తనిఖీలను ఏసీపీ ఎస్. వెంకట్ రెడ్డి, సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో ఏఎస్ఐ విజయ్‌కాంత్ నేతృత్వంలో పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు, యజమానులకు సూచించారు. నెంబర్ ప్లేటు మార్పు చట్టరీత్యా నేరమని, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. రాంగ్ రూట్‌లో వెళ్లడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి ప్రమాదానికి దారితీస్తాయని అన్నారు. వాహన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు, ఇతర అవసరమైన పత్రాలు లేని వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది కే. లక్ష్మణ్ సింగ్, కే. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలి

## రేణుక అక్షర మహిళా డిమాండ్



మణుగూరు, జూలై 31 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బీటీపీఎస్ భద్రాద్రి పవర్ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను వెంటనే నిలుపుదల చేయాలని రేణుక చౌదరి అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అక్షర మహిళా సంఘం నేతలు మాట్లాడుతూ భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏరియాలో భూస్వాములు ఉన్నత వర్గాలకు చెందిన వారు ఏజెన్సీ చట్టాలను విస్మరిస్తూ అక్రమ కట్టడాలు కడుతున్నారని దీని వెంటనే నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో బహుళ అంతస్తులకు అనుమతులు లేక పోయినా సంబంధిత అధికారులు బడాబాబులు కుమ్మక్కై బోల్ అంతస్తులు నిర్మించడం చట్ట విరుద్ధమని వారు డిమాండ్ చేశారు. గిరిజన చట్టాలను ఉల్లంఘించి తొక్కి ఉన్నత వర్గాలకు కొమ్ముగాస్తున్న స్థానిక అధికారులు బహుళ అంతస్తులు నిర్మించడం వల్ల భవిష్యత్తులో చాలా ప్రమాదాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెంతనే సింగరేణి కాలరీస్ గనుల్లో పెద్ద బాంబు బ్లాస్ట్ కి ఈ బోల్ అంతస్తులు కూలిపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండానే స్థానిక అధికారి లతో కుమ్మక్కై బహుళ అంతస్తులు ఎంత నిర్మించడం చట్టబరుం మని వారు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై స్థానిక తహసీల్దార్ కి ఎంపీడీవోకి సాంబాయ్య గూడెం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇదే విషయంపై భద్రాచలం ఐటీడీఏ భద్రాద్రి జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ బోల్ అంతస్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఏజెన్సీ చట్ట ప్రకారం అక్షర మహిళా మండలి కోర్టును ఆశ్రయిస్తామని వారి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## నగరంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి





నిజామాబాద్ ప్రతినిధి, జూలై 31 (నినాదం) : నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు మరిన్ని ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కొనసాగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు అమృత్ 2.0 పథకం కింద భానాపూర్, కాలూర్ లలో నిర్మిస్తున్న ఈ.ఎల్.ఎస్.ఆర్ ట్యాంకుల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. కాలూర్ లో ట్యాంక్ నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకుని ప్రభుత్వ పాఠశాలలు ఉన్నందున, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. దుబ్బ ప్రాంతంలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ విస్తరణ పనులను పరిశీలించారు. పనులు మందకొడిగా సాగడం పట్ల కలెక్టర్ గుత్తేదారును నిలదీశారు. ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిందని, పైప్ లైన్ విస్తరణతో పాటు నల్లా కనెక్షన్లు, సీసీ రోడ్ల నిర్మాణం పనులను కూడా జూలైలోగా సమాంతరంగా చేపడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖలీల్ వాడి, అహ్మదీబజార్ సమీకృత వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ యార్డులను కలెక్టర్ సందర్శించి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువు లోపు పనులన్నీ పూర్తయ్యేలా ప్రణాళికాబద్దంగా ముందుకెళ్లాలని అన్నారు. ఏ చిన్న పని కూడా పెండింగ్ లో ఉండకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యతతో పనులు జరిగేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పాత గంజును సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఆక్రమణల వల్ల ట్రాఫిక్ కు ఆవాంతరాలు ఏర్పడుతున్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి కలెక్టర్ దృష్టికి తేగా, తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం నాగారంలోని రాజీవ్ గృహకల్ప భవన సముదాయాలను పరిశీలించారు. లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా అవసరమైన మరమ్మతులు చేయించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఆకతాయిలు, అసాంఘిక శక్తులను నిలువరించేందుకు వీలుగా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నాగారం శివారులోని డంపింగ్ యార్డును సందర్శించారు. నగర పాలక సంస్థ పరిధిలో రోజువారీగా ఇంటింటికీ తిరిగి సేకరించే చెత్తను డంపింగ్ యార్డు వద్ద నిలువ చేస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెత్తను ఆయా విభాగాల వారీగా వేరు చేస్తూ, ఎరువులు, ఇతర అవసరాల వినియోగం కోసం యంత్రాల సహాయంతో శుద్ధి చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంత పరిమాణంలో చెత్తను శుద్ధి చేస్తున్నారు, ఎరువును ఎవరికి అందజేస్తున్నారు, తదితర వివరాలను ఆరా తీశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బయో మైనింగ్ సులభం అవుతుందని అన్నారు. మరింత పెద్ద మొత్తంలో కంపోస్ట్ తయారీ కోసం అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు.

**బస్తీ దవాఖాన, పాఠశాల ఆకస్మిక తనిఖీ**

భానాపూర్ లోని కమ్యూనిటీ హాల్ లో కొనసాగుతున్న బస్తీ దవాఖానాను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స కోసం వచ్చిన రోగులను పలుకరించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వాకబు చేశారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. మీ.హెచ్.సీ తరహాలోనే అన్ని రకాల సేవలు అందిస్తూ, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. కాగా, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలను రోజువారీగా సేకరిస్తూ నిర్దేశిత ప్రాంతంలో డిస్పోజ్ చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇన్సినరేటర్ జిల్లాలో అందుబాటులో ఉన్నందున బయో వేస్టేజ్ ప్రక్రియ పక్కాగా జరిగేలా చూడాలన్నారు.

### తెయూలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు పట్ల

# ఎమ్మెల్యే ధన్ పాల్ హర్షం



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 31 (నినాదం): తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయడం పట్ల అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇంజనీరింగ్ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని గత అసెంబ్లీ సమావేశాల్లో ఈఅంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన గుర్తు చేశారు. ఆయన కృషివల్లే నేడు తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల నాలుగు కోర్సులతో మంజూరు చేసినట్లు ఉన్న త విద్యాశాఖ సెక్రటరీ ఉత్తర్వులు జారీచేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ప్రస్తావించిన అంశానికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### వైరా ఎస్సై రామారావును

## అభినందించిన సీపీ సునీల్ దత్



వైరా, జూలై 31 (నినాదం) గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హెంగార్డు బాణాల రామచారి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు. కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హోంగార్డు కుటుంబీకులు కమిషనర్ సూచనలతో వైరా ఎస్సై రామారావు చొరవ తీసుకుని విజయవాడకు చెందిన సద్గురు సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో ఆధునిక అవసరాల కృత్రిమ కాలు బాణాల రామాచారికి అందించడం జరిగింది. అదేవిధంగా విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాల్లో రామారావు చేస్తున్న పనితీరును సి పి సునీల్ అభినందించారు. ఇప్పటికే రామారావు ఉద్యోగంలో చేరిన ముందు చేరక ముందు నుంచి తనవంతు సేవా కార్యక్రమాల్లో ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్నారు. ఈసందర్భంగా పలువురు ఉద్యోగులు కూడ వైరా ఎస్సై పి రామారావును అభినందిస్తున్నారు.

# టీయూలో ఇంజనీరింగ్ కోర్సును పటిష్టంగా నిర్వహిస్తాం

### ఇంజనీరింగ్ కోర్స్ మంజూరు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు

### విలేకరుల సమావేశంలో వైస్ ఛాన్స్‌లర్ యాదగిరి రావు



నిజామాబాద్ ప్రతినిధి, జూలై 31 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొ యాదగిరి లు కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు టీయూలో గురువారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసి యాదగిరిరావు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆగస్టు నెల ప్రారంభమయ్యే మూడవ కౌన్సిలింగ్ ద్వారా ఇంజనీరింగ్ కళాశాలలో 240 కంప్యూటర్ కి సంబంధించిన కోర్సులలో ప్రవేశాలకు అనుమతి లభించిందని ఈ కోర్సులను పటిష్టంగా నిర్వహిస్తామన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి ఇంజనీరింగ్‌లో జాయిన్ అయినా విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి లోటు ఏర్పడకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రతిష్టాత్మక మైన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు విశిష్ట కృషి చేసిన ఈప్రాంత శాసనమండలి సభ్యులు,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు భూపతి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్‌రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డికు ఈప్రాంత ప్రజా ప్రతి నిధులందరికీ ధన్యవా దాలు తెలిపారు. ఈ ఇంజనీరింగ్ కళాశాల మంజూరులో సాంకేతికంగా సహకరించిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డికి, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ కి, ప్రొఫెసర్ ఐటక్యా పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రధాన్ యోగితారాణా ,కాలేజ్ కమిషనర్ దేవసేన కృషిని ప్రశంసించారు. ఈ ఇంజనీరింగ్ కళాశాల మంజూరుకు మద్దతు తెలియజేసిన ఈ ప్రాంత విద్యార్థి సంఘాలకు, ప్రజా సంఘాలకు, తెలంగాణ విశ్వవిద్యాలయ టీచర్స్ అసోయేషన్ కు,నాన్‌టీజింగ్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ జేశారు. సమావేశంలో ఆడిట్‌సెల్ డైరెక్టర్, ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, కంట్రోలర్, కే. సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ కె రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ ఆంజనేయులు, డైరెక్టర్ పిఆర్ఓ డాక్టర్ జై పున్నయ్య, డైరెక్టర్ మైనార్టీ సెల్, డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ కవి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

## పోలీసు కమిషనర్ సాయిచైతన్య




నిజామాబాద్ ప్రతినిధి,జులై 31 (నినాదం): ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని పోలీసు కమిషనర్ సాయిచైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదవి విరమణ" వీడ్కోలు కార్యాక్రమం నిర్వహించారు. గురువారం పదవి విరమణ పొందిన వేల్పూర్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై సి. హెచ్. మురళీధర్ రాజు, పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎ.ఆర్.ఎస్.ఐలు ఎల్. నర్సింలు, ఎస్. సత్యనారాయణ గౌడ్ లకు శాలువ లతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు(జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి, ఎలాంటిరిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్పవిషయమన్నారు. మీరు డిపార్టుమెంటలు చేసిన సేవలు ఎంతో ఘనసీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని, మీరు , మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్, తిరుపతి, సతీష్, వారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, జులై 31(నినాదం): ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని లబ్దిదారులకు రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. గురువారం ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ ఏరియాలో రేషన్ షాప్ ల వద్ద లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు. ఖమ్మం త్రి టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారని తిలక్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట మేరకు కొత్త రేషన్ కార్డులను సకాలంలో లబ్దిదారులకు మంజూరు చేశారని నీరజ తెలిపారు. తమకు రేషన్‌కార్డులు అందజేసిన మేయర్ నీరజకు కాంగ్రెస్ నేత తిలక్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి 46 డివిజన్ అధ్యక్షుడు , షేక్ రజ్జి, 36వ డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు , 46 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు తుపాకుల మధు షేక్ జాకీర్ హుస్సేన్, డీలర్ జానిమియ, చల్లా రాకేష్ శరవణ, తదురులు పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై రైతులు హర్షం



ఖమ్మం, జులై 31(నినాదం):సారవంతమైన భూములు రెక్కల కష్టం చేసే రైతులు.కానీ సాగునీరు కలగా మారింది.దశాబ్దాల సాగునీటికలను సాకారం చేసి రైతాంగం తలరాత మార్చాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు మంత్రి తుమ్మల. గిరిజనుల భూములను సస్య శ్యామలం చేసేలా రఘునాథపాలెం మండలం వర ప్రధాయనిగా మారింది మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్.రఘునాథ పాలెం మండలం.ఖమ్మం నియోజక వర్గంలో ఉన్న ఈ మండలం ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉంది.అక్కడ భూములు సారవంత మైనవే కాదు ఖరీదైన భూములు. ఎకరం యాభైలక్షల నుంచి కోటి దాకా ధరలు ఉన్నాయి.సాగునీటి వసతి లేక పోయినా రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఉద్యాన పంటలకు బాగా అనువైన భూములు .గిరిజనులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో సాగు నీటి కష్టాలు. దశాబ్దాలుగా సాగు నీటి కోసం ఎదురు చూపులు. ఇలాంటి తరుణంలోఖమ్మం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన తుమ్మల ఎన్ని కల ప్రచారంలో సాగునీటి కలను సాకారం చేసే లా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తెస్తానని తుమ్మల వాగ్దానం చేశారు.రేవంత్‌సర్కార్ కొలువు తీరడంతో ఇచ్చినమాట నిలుపుకున్నారు మంత్రి తుమ్మల.

మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు. నాగార్జున సాగర్ మేజర్ కెనాల్‌పై వెంకటా యపాలెం డీఫ్ కట్ వద్ద పంప్ హౌస్ ఏర్పాటు చేసి అక్కడ నుంచి సాగు నీళ్ళను లిఫ్ట్ చేయడా నికి రూపకల్పన చేసారు.పంప్ హౌస్ వద్ద లిఫ్ట్ చేసిన నీళ్లు పైప్ లైన్ ద్వారా మంచుకొండ దేవర బోడు గుట్ట పై నిర్మాణం చేసిన డెలివరీ సిస్టర్న్ కు చేరుతాయి.సాగర్ కెనాల్ నుంచి 38 క్యూసెక్కుల నీటిని లిఫ్ట్ చేస్తే పైప్ లైన్ ద్వారా 9 కిలో మీటర్ల దూరంలో ఉన్న డెలివరీ సిస్టర్న్ కు చేరతాయి. అక్కడ నుంచి 36 చెరువులకు నీరు పైప్ లైన్లు ద్వారా చేరుతాయి.ఆరు సెగ్మెంట్ లుగా చెరువులను విడతల వారీగా నింపుతారు.మొత్తం పైప్ లైన్లు 35కి.మీ నిడివితో ఉన్నాయి. డెలివరీ సిస్టర్న్ నుంచి చెరువులకు గ్రావిటీ తో నీళ్ళు చేరతాయి. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను మంత్రి తుమ్మల నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నా రు. పంప్ హౌస్ పనులు పైప్ లైన్ పనులు క్షేత్ర స్థాయిలోకి వెళ్ళి పలుమార్లు పరిశీలన చేసారు..


**పెరగనున్న భూగర్భ జలాలు.... మత్స సంపద.. జీవ వైవిధ్యం.**

మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వల్ల రఘునాథ పాలెం మండలం సస్య శ్యామలం అవ్వడం తో పాటు, చెరువుల్లో సమృద్ధిగా నీరు నిలవ ఉంటే చుట్టు పక్కల భూగర్భ జలాలులిలిపెరుగుతాయి.దాంతో బోరు బావులుతో సాగు చేసే రైతాంగం కు కష్టాలు తీరినట్లే. చెరువుల్లో నీరు నిండుగా ఉంటే చేపలు పెరగడం తో మత్స్యకారులకు ఉపాధి కలుగుతుంది.చెరువుల్లో నీరులిలినిండుగా ఉండటం వల్ల కుల వృత్తులు వారికి ఉపాది అవకాశాలతో పాటు జీవ వైవిధ్యం తో పల్లెలు పచ్చగా మారతాయి.మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ ఆయకట్టు కింద ఎక్కువగా గిరిజనులు ఉన్నారు..దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ మంత్రి తుమ్మల సీఎం రేవంత్ అపర భగీరథులు గా నిలిచారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

# రైతు కష్టాలు తెలిసిన నిజమైన నాయకుడు తుమ్మల

### దశాబ్దల తర్వాత రఘునాధపాలెం మండలానికి కృష్ణా జలాలు

### ఏం సి మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు



ఖమ్మం, జులై 31(నినాదం):సాగర్ జలాలు పంట పొలాలు పక్కనుండే వెళ్తున్న వాటిని అందిపుచ్చుకునే అవకాశం లేకపోవడంతో పొలాలు బీడు పడ్డా యని, అలాంటి రైతన్నలకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చి నేడు నెరవేర్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మండల రైతులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు అన్నారు. గురువారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధ పాలెం మం డలం బాబుజితండలో రేగులకుంట చెరువుకు కృష్ణా జలాలు తరలిరా వడంతో రైతులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ గతంలోపంట పొలాలకు సాగునీరు అందక రైతు పడుతున్న కష్టాలను మరో రైతుకె తెలుస్తుందని అన్నారు. వ్యవసాయం చేస్తున్న మన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండల రైతుల దుస్థితి చూసి చలించి, కృష్ణాజిల్లాలు మీ పంట పొలాలకు తరలిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో... రూ.66 కోట్లతో ప్రారంభిం చబడిన మంచు కొండ లిఫ్ట్ ఇరిగేషన్ పైప్ లైన్ ద్వారా రఘునాధపాలెం మండలంలోని 33 చెరువులను కృష్ణా జలాలతో నింపటం సంతోషదగా విషయమన్నారు. దీనిలో భాగంగా బావోజి తండా రేగులకుంట చెరువు అలుగు పోయించు కున్న సంద ర్భంలో జల ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకిపాలాభిషేకము, పుష్పాభిషేకము జరుపుకో వడం సంతోషం గా ఉందన్నారు.కార్యక్రమంలో రఘునాధపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ అధ్య క్షతన జరగగా ఆత్మ కమిటీ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘు నాధపాలెం సొసైటీ చైర్మన్ తాత రఘురాం, రెంటాల ప్రసాద్, పూర్ణ, మోతిలాల్, బండి వెంకన్న, సుధాకర్మం, చుకొండ రైతు సంఘం అధ్య క్షులు బద్రు నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు.. తెల్లరేషన్ కార్డులను పంపకాలు

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదగా పంపిణీ

వైరా, జూలై 31 (నినాదం) వైరా మండలం, పట్టణం, పరిధిలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, రేషన్ కార్డులను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా వైరా మున్సిపాలిటీ 14 వ వార్డు రైతువేదిక నందు లబ్దిదారులకు అందించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధ్యక్షతన, రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతూ సంక్షేమ పథకాన్ని ప్రతి పేదవాడికి అందించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందంజలో ఉందని అదంతా మనందరి అదృష్టమని ఈనాడు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం పరితపిస్తుందని తెలియజేశారు. ఈరోజు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందించటం చాలా ఆనందంగా ఉందని మరొక ఆర్థిక వెసులు బాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక బాటలు వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అందిస్తూనే ఉంటుందని ఇలాంటి బృహస్కరమైన పథకాలు అందించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారం వచ్చాక గత ప్రభుత్వం విస్మరించిన ప్రజా సంక్షేమాన్ని ఈనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విద్వాంసకాండగా మార్చి దొరల పాలనను ఈ రాష్ట్రంలో ప్రజలపై రుద్దారు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఏ ఒక్క పేదవాడికి అందించకుండా 10 ఏళ్ల పాటు కాలయాపన చేసిన గత ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. కార్యక్రమంలో అధికారులు, మండల రెవెన్యూ తాసిల్దార్



శ్రీనివాస్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్, బొళ్ళ గంగారావు, పమ్మి అశోక్, దర్నా రాజశేఖర్, పణితి శ్రీను, వీరంశెట్టి సీతారాములు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, షేక్ సైదా, యన్నం వెంకట కోటిరెడ్డి, భూక్యా రాముడు, పమ్మి వెంకయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గుజ్జ స్వాతికి మాజీ కార్పొరేటర్

# తోటరామారావు నివాళులు



ఖమ్మం, జులై 31(నినాదం): అనారోగ్యంతో మృతి చెందిన స్వాతికి మాజీ కార్పొరేటర్ తోట రామారావు గురువారం నివాళులర్పించినా రు. ఖమ్మం నగర పరిధిలోని స్థానిక 48 వ డివిజన్ గణేష్ నగర్ లో నివాసముంటున్న గుజ్జ స్వాతి అనారోగ్యంతో మృతిచెందటంపై మాజీ కార్పొరేటర్ తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి పార్థివ దేహం పై పూలమాల ఉంచి నివాళులర్పించారు. భార్య మృతితో శోక సముద్రంలో ఉన్న శంకర్‌ను ఓదారుస్తూ వారిలో మనోధైర్యాన్ని కలిగించి మీ కుటుంబానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలియజేసి దహన సంస్కరణల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.

# డిగ్రీ కాలేజ్ విద్యార్థులతో ఎన్డీఆర్ఎఫ్ సదస్సు

ప్రకృతిలో జరిగే విపత్తులు ఎదుర్కొనే పరిస్థితులపై అవగాహన సదస్సు





మణుగూరు, జూలై 31 (నినాదం న్యూస్): ప్రకృతి వైపరీత్యాలతో జరిగే ప్రమాదాలు వరదలు ఆకస్మిక సంఘటనలు అగ్ని ప్రమాదాలు లాంటివి జరిగిన సందర్భాలుపై మణుగూరు డిగ్రీకళాశాలలో , పాలిటెక్నికల్ కాలేజీ విద్యార్థులతో అవగాహన సదస్సు బుధవారం ఎన్డీఆర్ఎఫ్ బృందా సభ్యులు స్థానిక సీఐ నాగబాబు తాసిల్దార్ అద్దంకి నరేష్ ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజీవ్ దరిత జగదీష్, ఎంపీఓ వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొని ప్రసం గించారు. మణుగూరు టౌన్ సిఐ నాగబాబు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో సంభవించే వరదలు భూకంపాలు అగ్ని ప్రమాదాలు లాంటివి సంభవించినప్పుడు ప్రతిఒక్కరూ నిబద్ధత వ్యవహ రించాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఎన్ డిఆర్ఎఫ్ సిబ్బంది సూచనలు మేరకు విపత్తులను ఎదుర్కొనే పరిస్థితులను మనం అవగాహన చేసుకో వాలని సీఐ పేర్కొన్నారు.విపత్తులు సంభవించి నప్పుడు తమను తాను రక్షించుకుంటూ ఎదుట వ్యక్తులను రక్షించడమే అవగాహన ముఖ్యఉద్దేశం అని ఆయన పేర్కొన్నారు.వరదల్లో అగ్నిప్రమాదంలో భూకంపం వచ్చినప్పుడు బాధితులను అత్యంత మెలకువగా వ్యవహరిస్తూ ప్రమాదాల నుంచి రక్షిం చడమే ఈ ఎన్డిఆర్ఎఫ్ ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే విద్యార్థులు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని నేరగాళ్లు ఉచ్చులో పడకూడదని ఆయన సైబర్ నేరగాళ్లు వాల్ పాల్పడే నేరాలు రకరకాల పద్ధతులు నిత్యం అమాయకులను బురిడీ కొట్టించడమే వారి ప్రత్యేక విద్యని అని అన్నారు. సెల్ ఫోన్లు ద్వారా మెసేజ్లు ద్వారా ఫేస్బుక్ ల ద్వారా అనేక రకాల మోసాలకు పాల్పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. సెల్ ఫోన్ లో కొన్ని మెసేజ్లు పంపించడం అవి ఓపెన్ చేస్తే మీకు ఏదో అద్భుతం జరుగుతుందని చెప్పడంతో వారి మాటలను నమ్మి ఆ లింకును ఓపెన్ చేసిన వెంటనే2ని మిషాల్లో మీబ్యాంకు ఖాతా మొత్తం ఖాళీఅవుతుందని అని పేర్కొన్నారు. అటువంటి మోసాలు పట్ల విద్యార్థులు అంకితభావంతో ఉండాలని ప్రజలను మరింత చైతన్యవంతులుగా చేసేందుకు విద్యార్థులు తమ వంతు కర్తవ్యంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఎన్డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజీవ్ దరిత జగదీష్‌ను మాట్లాడుతూ విపత్తులనే చెప్పి రావని మనం నిర్లక్ష్యగా ఉంటూ ఉన్న సమయంలో, అర్ధ రాత్రి సమయములో విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థంగా మందంగా ఎదుర్కునేందుకు విద్యార్థులే ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ విపత్తులు సంభవించి నప్పుడు వాటిని ఎదుర్కొనే పరిస్థితులపై ప్రతిఒక్కవిద్యార్థిఅవగాహన కలిగిఉండాలని అప్పుడే విద్యతోపాటు సామా జిక సేవదృక్పదముఅల వర్చుకోవటం జరుగుతుందని వారు పేర్కొన్నారు.విపత్తుల సమయంలో ఎన్డిఆర్ఎఫ్ సూచించిన సూచనలు మేరకు వారి అందించిన దుస్తులు వరదల్లో కొట్టుకుపోయే మనుషులను కాపాడేందుకు లైఫ్ జాకెట్లను ఉప యోగించడంపై అవగాహన సదస్సులో వారు వివరించారు.

# నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మద్యం బాటిళ్లు





మణుగూరు జూలై 31 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఘోర అపచారం జరిగింది. గర్భగుడిలో మద్యం బాటిల్ లభ్యమవుటం కలకలం సృష్టించింది. శతాబ్ద కాలంగా నీలకంఠేశ్వరుడు దేవాలయం మణుగూరులో నిర్మించి భక్తుల ఆరాధ్య దైవంగా భక్తిశ్రద్ధలతో కొలుచుకుంటారు. మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు నీలకంఠీశ్వరుడు ఆలయాన్ని సందర్శించి తన మొక్కులను సమర్పించి నీలకంఠేశ్వరుని పూజించడం ఆనవాయితీగా ఉంది. ఇటువంటి ఆలయంలో సడన్గా గర్భగుడిలో మద్యం బాటిల్లు దర్శనం ఇవ్వడం భక్తులను ఇస్మయానికి గురిచేసింది. జరిగిన సంఘటనపై భక్తులు నీలకంఠేశ్వరుడు ఆలయ పూజారి పై అనుమానం వ్యక్తం చేస్తూ ఆలయ కమిటీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కమిటీ సభ్యులు ఆలయాన్ని సడన్గా సందర్శించి గర్భగుడిలో ప్రవేశించి చూడగా మద్యం బాటిల్లు లభ్యం అయ్యాయి.దీంతో కమిటీ ఒక్కసారిగా కంగుతిన్నది జరిగిన సంఘటనపై ఆలయ పూజారిని నిలదీయడంతో పూజారి చేసిన అపచారాన్ని అంగీకరించాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నానని వైద్యుల సలహా మేరకే శారీరక రుగ్మతల నుంచి బయటపడేందుకు మద్యం సేవిస్తూ ఉన్నానని వివరణ ఇచ్చారు. దీంతో కమిటీ వాళ్లు సమావేశమై పూజారిని తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై భక్తులు ఆం దోళన వ్యక్తం చేస్తూ ఎంతో కాలంగా కొనసాగుతున్న భక్తులు కంటపడకుండా ఆలయ కమిటీ కంటపడకుండా పూజారి అత్యంత రహస్యంగా ఈ అపచారం చేయడం ఎంతవ రకు సమంజసం అని భక్తులు నిలదీస్తున్నారు. దేవుడికి భక్తులకు మధ్య అనుసంధానం చేస్తూ ఉండే పూజారులే ఇటువంటి అపచారాలకు పాల్పడితే ఇటువంటి వాటిని అరికట్టే వారు ఎవరని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా కుట్రలు

**వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయింది**

**ప్రభుత్వం మారుతోందంటూ సింగపూర్‌కు మెయిల్**

**మెయిల్ చేసిన మురళీకృష్ణకు వైకాపాతో సంబంధాలు**

**రాజధాని అమరావతి అభివృద్ధికి సింగపూర్ అంగీకారం**

**రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు**

**మీడియాతో మంత్రి నారా లోకేశ్**



**అమరావతి, జులై 31(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు రాకుండా చేయాలని వైసీపీ కుట్రలు పన్నుతోందని రాష్ట్ర ఐటీ-, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. రేపో మాపో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారిపోతుందంటూ సింగపూర్ అధికారులకు మురళీకృష్ణ అనే వ్యక్తి ఈ మెయిల్ చేశారని తెలిపారు. మురళీకృష్ణకు వైసీపీ నేతలతో సత్సంబంధాలు ఉన్నాయని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులందరికీ ఈ మెయిల్స్ పెట్టారని వివరించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ సంస్థతో మురళీ కృష్ణకు సంబంధమున్నట్లు- తెలిసిందన్నారు. ఇదే క్రిమినలైజేషన్ ఆఫ్ పాలిటిక్స్ అని ఆయన అభివర్ణించారు. గురువారం అమరావతిలో మంత్రి నారా లోకేష్ విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఏపీ ఎంతో నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీశారని మండిపడ్డారు. రాజధాని అమరావతి సంయుక్త అభివృద్ధికి సింగపూర్ అంగీకారం తెలిపిందన్నారు. సింగపూర్ పర్యటనలో రూ. 45 వేల కోట్ల పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. సింగపూర్‌లో నాలుగు రోజుల్లో సీఎం చంద్రబాబు 26 మీటింగ్స్ నిర్వహించారని వివరించారు. 19 వన్ టూ వన్ మీటింగ్స్‌లో తాను సైతం పాల్గొన్నానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్స్ ఏర్పాటు-కానున్నాయని చెప్పారు. అత్యధిక పన్నులు చెల్లింపు సంస్థగా ఉన్న అమర్ రాజా... పక్క రాష్ట్రానికి పారిపోయేలా చేశారని వివరించారు. అంతేకాదు.. లులూ గ్రూప్‌ను సైతం ఏపీ నుంచి జగన్ తరిమేశారని చెప్పారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే తమ లక్ష్యమని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్‌ను తిరిగి సాధించేలా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఏపీలో పెద్ద ఎత్తున డేటా సెంటర్లు రానున్నాయని తెలిపారు. ఆ క్రమంలో రాష్ట్రంలో టాటా ఇన్నోవేషన్ హబ్స్ ఏర్పాటు- కానుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని క్లస్టర్లుగా విభజించి.. అభివృద్ధికి శ్రీకారం చుట్టామని తెలిపారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణపై దృష్టి సారించినట్లు- వివరించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి బ్రాండ్ తిరిగొచ్చిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ హయాంలో ఏకపక్షంగా సింగపూర్ ఒప్పందాలు రద్దు చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో సింగపూర్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర వేశారని గుర్తు చేశారు. విశాఖను ఐటీ-పటంలో పెట్టాలని తాము నిర్ణయించామని తెలిపారు. టీ-సీఎస్‌కు రూ.99 పైసల చొప్పున భూమి కేటాయించామని మంత్రి నారా లోకేష్ వివరించారు. వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ వాతావరణం ఉందని విమర్శించారు. దీనిపై నారా లోకేష్ తనదైన శైలిలో ప్రశ్నించారు. ఎమర్జెన్సీ వాతావరణం ఉంటే అసలు జగన్ బయటకు రాగలరా..? అంటూ ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఇంటి గేటు-కు తాళ్లేసి కట్టలేదా..? అని గుర్తు చేశారు. భద్రతగా పోలీసులను పెడితే.. పోలీసులను మోహరించారని అంటారని.. పోని పోలీసులను పెట్టకుంటే భద్రత ఇవ్వలేదని పేర్కొంటారన్నారు. సొంత తల్లి, చెల్లి మీద ఎవ్వరైనా కేసులు పెడతారా..? అంటూ వైఎస్ జగన్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా నిలదీశారు. ఆ కేసులో గెలిచానని సంబరాలు చేసుకుంటారా..? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు పెట్టి సంబరాలు చేసుకునే ఏ-కై-క వ్యక్తి జగన్ మోహన్ రెడ్డే అని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తల్లి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి అసలు నాయకుడిగా పని కొస్తాడా..? అంటూ నారా లోకేష్ అనుమానం వ్యక్తం చేశారు. మద్యం కుంభకోణం కేసులో వైఎస్ జగన్ అరెస్ట్ అవుతారా అంటూ విలేకరి అడిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ ఆసక్తికర కామెంట్ చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందంటూ ఆయన వ్యాఖ్యానించారు.

## జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత

**ఆంక్షలు ఉల్లంఘించిన వైకాపాశ్రేణులు**

**లాఠీఛార్జ్ చేశారంటూ రోడ్డుపై ప్రసన్న బైఠాయింపు**



**నెల్లూరు,జూలై31(నినాదం):** వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వందల మందితో తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి ప్రయత్నించారు. పరిస్థితి అదుపుతప్పే అవకాశం ఉండటంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. వైసీపీ శ్రేణులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే, పోలీసులతో వాగ్వాదానికి దిగారు ప్రసన్న కుమార్ రెడ్డి. మహిళా డీఎస్పీ సింధుపై సైతం దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు.. లాఠీలు చుపుతూ వైసీపీ మూకలను తరిమేశారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. ఆర్ అండ్ బీ బంగ్లా దగ్గర రోడ్డుపై బైఠాయించారు. తమ అనుచరులందరినీ రమ్మంటూ ఫోన్లలో సందేశాలు పంపించారు. భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు.. రప్పా రప్పా అంటూ భయానకంగా నినాదాలు చేశారు. దీంతో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గందరగోళం, ఉద్రిక్తత నెలకొంది. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ట్రాఫిక్‌కి ఆటంకం ఏర్పడిరది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో అలర్ట్ అయిన పోలీసులు.. పలు చోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. మరోవైపు రోడ్డు ప్రయాణంలో జగన్ ఎక్కడంటే అక్కడే కాన్వాయ్ ఆపుతూ అభివాదాలు చేసుకుంటూ వెళ్లారు. శ్రీనివాసులరెడ్డి బొమ్మ సెంటర్ వద్ద జగన్‌ను చూసేందుకు వైసీపీ శ్రేణులు పోలీసులను నెట్టుకుంటూ వెళ్లారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. కాగా, పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో వైఎస్ జగన్ గురువారం నాడు ములాఖత్ అయ్యారు. జైలు నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నివాసానికి వెళ్లారు. మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై తీవ్రస్థాయిలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నిందితుడైన ప్రసన్నకుమార్ రెడ్డిని జగన్ పరామర్శించారు. ఇదిలాఉంటే.. జగన్ రాక సందర్భంగా భారీగా జనసమీకరణ చేశారు వైసీపీ నేతలు.

# సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌కు షాక్

**ముందస్తు బెయిల్ రద్దు చేసిన సుప్రీం**

**మూడు వారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం**




**న్యూఢిల్లీ, జులై 31(నినాదం):** ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ ముందస్తు బెయిల్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. సంజయ్‌కు ముందస్తు బెయిల్ ఇస్తూ గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక విభాగంలో అవినీతి కేసులో ఆయనపై ఏపీ ప్రభుత్వం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో సంజయ్‌కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. ఉన్నత న్యాయ స్థానం తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సుదీర్ఘ వాదనల తర్వాత జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టి ధర్మాసనం ఇవాళ తీర్పు వెలువరించింది. ఇకపోతే సంజయ్ కోర్టు ముందు లొంగిపోవడానికి మూడు వారాల సమయం ఇచ్చింది. సంజయ్ కస్టడీ కోసం మేజిస్ట్రేట్ కోర్టులో దర్యాప్తు సంస్థ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చుని, బెయిల్ కోరుతూ నిందితుడు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. సంజయ్‌కి ముందస్తు బెయిల్ ఇస్తూ రాష్ట్ర హైకోర్టు 49 పేజీల తీర్పు రాయడంపై గత విచారణ సందర్భంగా ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ముందస్తు బెయిల్ దశలోనే ట్రయల్ పూర్తి చేసినట్లు- ఉందని వ్యాఖ్యానించింది. నిర్వహించిన ప్రతి సదస్సులో 350 మంది హాజరయ్యారని చూపారు.. ఇదెలా సాధ్యం అని ప్రశ్నించింది. అన్ని సదస్సుల్లో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ లేకుండా ఎలా ఉంటారని విస్మయం వ్యక్తం చేసింది. ముఖ్యమైన పదవుల్లో ఉన్న అధికారులు.. అన్ని చూసుకోవాలి గానీ, ఇష్టానుసారం చేస్తే ఎలా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్నిమాపక శాఖలో నిరభ్యంతర పత్రాలు ఆన్‌లైన్‌లో జారీచేసేందుకు అగ్ని-ఎన్వోసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ అభివృద్ధి, నిర్వహణ, 150 ట్యాబ్‌ల సరఫరా కాంట్రాక్టును సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా సంస్థకు సంజయ్ అప్పగించారు. ఎలాంటి పనులూ జరగకపోయినా ఆ సంస్థకు రూ.59.93 లక్షల బిల్లులు చెల్లించేశారు. సీఐడీ తరఫున ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ- నిరోధక చట్టంపై దళితులు, గిరిజనులకు అవగాహన సదస్సుల నిర్వహణ కాంట్రాక్టును క్రిత్యాప్ -టె-క్నాలజీస్‌కు ఇచ్చి, రూ.1.19 కోట్లు-చెల్లించారు. సదస్సులు మొత్తం సీఐడీ అధికారులే నిర్వహించారు. క్రిత్యాప్ సంస్థ అసలు సదస్సులే నిర్వహించక పోయినా బిల్లుల పేరిట దోచేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఖజానాకు దాదాపు రూ.2 కోట్ల మేర నష్టం కలిగించారని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ప్రభుత్వానికి రెండు వేర్వేరు నివేదికలు సమర్పించింది. వాటి ఆధారంగా సంజయ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# 2న అన్నదాత సుఖీభవకు శ్రీకారం

**ప్రకాశం జిల్లా దర్శిలో ప్రారంభించనున్న సిఎం**

**అధికారులతో సమీక్షించిన చంద్రబాబు**



**అమరావతి, జులై 31(నినాదం):** రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలోనే గురువారం నాడు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై సంబంధిత అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఆగస్టు 2వ తేదీన 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతుంది. ఆగస్టు 2న ప్రకాశం జిల్లా దర్శిలో 'అన్నదాత సుఖీభవ' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు. అదే రోజున పీఎం కిసాన్ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.6,000 సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో రూ.14,000 కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది. మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000.. కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్టు 2న విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు 'అన్నదాత సుఖీభవ'తో లబ్ది చేకూరనుంది. ఇందుకోసం రూ.2,342.92 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఎం కిసాన్ మొదటి విడత కింద కేంద్ర ప్రభుత్వం రూ.831.51 కోట్లు- రైతుల ఖాతాలో జమచేయనుంది. కాగా, రాష్ట్ర రాజధాని అమరావతి బ్యూటిఫికేషన్, గ్రీన్ -బ్లూ మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి హాజర య్యారు. అమరావతిలో ట్రంక్ రోడ్లు, ఇతర అనుబంధ రోడ్లు, ఎల్పీఎస్ రోడ్లు, బఫర్ జోన్లలో ఎలాంటేషన్, బ్యూటిఫికేషన్, అవెన్యూ ఎలాంటేషన్‌పై చర్చించారు. అమరావతిలో అంత ర్జాతీయస్థాయి ప్రమాణాలతో పార్కులు, హరిత ప్రాంతం ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఔషధ మొక్కలను నాటడంతో పాటు- అమరావతిలో బయోడైవర్సిటీ- ఉండేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు. గ్రీన్ బెల్ట్ ప్రాంతంలో దేశీయ వృక్షజాతులు ఉండేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ కూడా సుందరంగా కనిపించేలా శ్రద్ధ పెట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎమర్జెన్సీ పరిస్థితులు

**పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరం**

**పరామర్శించ డానికి వస్తే తప్పేంటి**

**ప్రతిపక్ష నేతను చూస్తే బాబుకు భయమెందుకు**

**ప్రశ్నించేవారి గొంతు నొక్కేస్తున్నారు**

**జైలులో మాజీమంత్రి కాకాణికి పరామర్శ**

**మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నివాసంలో భేటీ**

**మీడియాతో కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శలు**



**నెల్లూరు,జూలై31(నినాదం):** రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు కనిపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తన పార్టీ వాళ్లను పరామర్శించ డానికి వస్తే తప్పేంటని.. పర్యటన కోసం ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నెల్లూరులో ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఇవాళ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు తలపిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మా పార్టీ వాళ్లను పరామర్శించడానికి వస్తే తప్పేంటి?.. పర్యటన నేపథ్యంలో ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉందని అన్నారాయన. గురువారం నెల్లూరు పర్యటనలో భాగంగా.. అక్రమ కేసుల్లో జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణితో ములాఖత్ అయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి మీడియాతో వైఎస్ జగన్ మాట్లాడారు. మా పార్టీ శ్రేణులు, అభిమానులు రాకుండా రోడ్లను తవ్విన అధ్వాన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రతిపక్ష నేతను చూసి చంద్రబాబు ఇంతలా ఎందుకు భయపడుతున్నారు?. ఇవాళ వేల మంది పోలీసులు.. లెక్కలేనంత మంది డీఐజీలు, డీఎస్పీలు ఉన్నారు. వీళ్లంతా నా సెక్యూరిటీ-కోసం కాకుండా.. అభిమానులను ఆపడం కోసం ఉన్నారు. సూపర్‌సిక్స్ అంటూ ప్రజలను మోసం చేశారు. నాడు నేడు ఆగిపోయింది. ఇంగ్లీష్ మీడియం ఆగిపోయింది. అన్ని పథకాలు ఆపేశారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. తన పాలన చూసి చంద్రబాబే భయపడుతున్నారు. ప్రజలకు సమాధానం చెప్పుకోలేకే రెడ్‌బుక్ రాజ్యాంగం. ప్రశ్నించేవారి గొంతులను నొక్కేస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే అయిన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి ప్రయత్నించారు. ప్రసన్న ఇంటిపైకి 80 మందిని పంపి దాడి చేయించారు. మారణాయుధాలతో ఇంట్లోకి ప్రవేశించి.. ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఆ దాడితో ప్రసన్న తల్లి వణికిపోయారు. ఆ సమయంలో ప్రసన్న ఇంట్లో లేరు కాబట్టి సరిపోయింది. లేకుంటే చంపి ఉండేవారేమో. ఇళ్లపై దాడులేంటి.. మనుషుల్ని చంపాలని చూడడమేంటి?. మనిషి నచ్చకపోతే చంపేస్తారా?.. ఇలాంటి దిగజారుడు రాజకీయాలు గతంలో చూడలేదు. మా పార్టీ మహిళా నేతలు రోజా, ఉప్పాడ హారిక, విడదల రజిని లాంటి వాళ్లను ఉద్దేశించి టీ-డీపీ నేతలు ఎంత దారుణంగా మాట్లాడారో అంతా చూశారు. రాష్ట్రంలో చంద్రబాబు విషబీజాలు నాటారు.. కాకాణి గోవర్ధన్‌పై 14 కేసులు పెట్టారు. కావలిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడి చేశారు. దానిని ప్రశ్నించినందుకే తప్పుడు సాక్ష్యాలు సృష్టించి కాకాణిపై కేసులు పెట్టారు. ఒక రాజకీయ నాయకుడు ప్రెస్ మీట్ పెడితే.. దానిని వాట్సాప్‌లో షేర్ చేస్తే కేసులు పెడతారా?. ఒక కేసు అయిపోగానే మరో కేసు పెట్టి వేధిస్తున్నారు. ఏ తప్పు చేశాడని కాకాణిపై కేసులు పెట్టారు?. శాడిజం చంద్రబాబు నరనరాన పేరుకుపోయిందనడానికి ఇదే నిదర్శనం అని జగన్ అన్నారు. టీ-డీపీ కార్యకర్త సాక్ష్యం చెబితే కాకాణిపై కేసు పెడతారా?. మాగుంట శ్రీనివాసులు ఫోర్జరీ కేసులో చొవ్వా చంద్రబాబు కోసం కాకాణిపై కేసు పెడతారా?. టీ-డీపీ నేతల దాడుల్లో గాయపడిన బాధితులను పరామర్శించినా కేసులు పెడతారా?. పోలీసుల పక్షపాత ధోరణిని ఎత్తి చూపించినా కేసులు పెడతారా?. ఇంతకన్నా అన్యాయమైన పరిస్థితులు ఉంటాయా?.. అని జగన్ ప్రశ్నించారు. లిక్కర్ మాఫియాకు డాన్ చంద్రబాబే. కూటమి ప్రభుత్వంలో ఇల్లీగల్ పర్మిట్ రూంలో మద్యం అమ్ముతున్నారు. ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు అమ్ముతున్నారు. మద్యం కమీషన్లు చంద్రబాబు, ఎమ్మెల్యేలే పంచుకుంటు-న్నారు. సిలికా, క్వార్ట్జ్‌ను విచ్చలవిడిగా దోచేస్తున్నారు. మైన్స్ కమీషన్లు చంద్రబాబు, లోకేష్‌కే చేరుతున్నాయి. పరిశ్రమలు నడుపుకోవాలన్నా.. ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు పాలన ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఈ పరిస్థితులే ఉదాహరణలు. నందిగం సురేష్‌ను జైల్లో పెట్టారు. వల్లభనేని వంశీని చిత్రహింసలు పెట్టారు. కాలేజీ రోజుల నాటి గొడవ.. పెద్దిరెడ్డితో కోపంతోనే మిథున్‌రెడ్డిపై చంద్రబాబు లిక్కర్ కేసు పెట్టారు. తన సొంత నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాడనే కోపంతోనే చంద్రబాబు కేసు పెట్టించాడు. కొడాలి నాని, పేర్ని నాని.. పేర్ని నాని భార్యను, అనిల్ కుమార్ యాదవ్‌ను వేధిస్తున్నారు. ఇలా ఎంతో మంది(పేర్లు చదివి వినిపించారు) అన్యాయాలను ప్రశ్నిస్తున్నవాళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారు అని జగన్ అన్నారు. చంద్రబాబూ.. మీరు ఏదైతే విత్తుతారో అదే రేపు పండుతుంది. ఎల్లకాలం మీ ప్రభుత్వం ఉండదు. కళ్లు మూసి తెరిచేలోపే మూడేళ్లు గడుస్తుంది. అప్పుడు మా ప్రభుత్వమే వచ్చింది. అప్పుడు కచ్చితంగా చంద్రబాబుకి, చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తిన అధికారులకు లెక్క జమ తీసి చట్టం ముందు నిలబెడుతాం. తప్పు చేసిన ప్రతీ ఒక్కరికి శిక్ష తప్పదు. ఇప్పటి-కై-నా అది గుర్తించండి.. అని జగన్ మరోసారి హెచ్చరించారు.

## తిరుమలలో రీల్స్ చేస్తే కఠిన చర్యలు

**-హెచ్చరించిన టిటిడి అధికారులు**



**తిరుమల, జులై 31(నినాదం):** రీల్స్ పిచ్చిలో కొందరు తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తున్నారు. అలాగే స్వామికి అపచారం చేస్తున్నారు. దీనిపై టీటీడి తీవ్రంగా స్పందించింది. ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో కొంతమంది వెకిలి చేష్టలు, డ్యాన్స్‌లతో సోషల్ మీడియా రీల్స్ చేస్తుండటంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని తితిదే విజిలెన్స్ సిబ్బంది గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించింది. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఈ తరహా చర్యలు ఆధ్యాత్మిక వాతావరణానికి విఘాతం కలిగిస్తున్నాయని తితిదే పేర్కొంది. పవిత్రమైన క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర, అసభ్య కర చర్యలు అనుచితమని.. ఇక్కడ కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కావాలని సూచించింది. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని పేర్కొంది. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.. క్షేత్ర పవిత్రతకు భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తితిదే తెలిపింది.

## పులిచింతల నుంచి భారీగా వరదనీరురాక

**విజయవాడ,జూలై31(నినాదం):** పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు- పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటు-లో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి మూడు లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

# జగన్ విమర్శలు మానాలి

**-బాబు కాదు..నీవే బావిలో దూకాలి**

**-జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ కోటంరెడ్డి**



**నెల్లూరు,జూలై31(నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన బ్రాండ్ ఇమేజ్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. అలాంటి సీఎంను అభినందించుకున్నా ఫర్వాలేదు కానీ.. ఆయనను శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. గతంలో హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగితే పోలీసుల వైఫల్యం అంటూ ప్రభుత్వంపై నిందలు వేశారని గుర్తు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పందించారు. గురువారం నెల్లూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అయితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా.. ముందస్తు చర్యలు తీసుకుంటే ఆంక్షలంటున్నారని వైసీపీ నేతల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబును బావిలో దూకాలని వైఎస్ జగన్ అంటున్నారు.. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వైఎస్ జగన్ బావిలో దూకాలని పేర్కొన్నారు. జగన్ పర్యటన సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ చెయ్యి విరగొట్టారన్నారు. ప్రభుత్వాసుపత్రి గోడను సైతం కూలగొట్టారని తెలిపారు. నడి రోడ్డుపై ధర్నాలకు దిగారన్నారు. వీరందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలా అయితేనే ఈ తరహా ఘటనలు పునరావృతం కావని ఆయన స్పష్టం చేశారు. వైఎస్ జగన్ వెంట ఉన్న అనుచర గణం వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా కోటంరెడ్డి ఎండగట్టారు. చర్యకు ప్రతి చర్య తప్పకుండా ఉంటు-ందని వారికి సూచించారు. గత ఐదేళ్ల అధికారంలో ఉండి.. అన్ని వ్యవస్థలను నాశనం చేశారంటూ వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. జిల్లాలో వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులకు తాము తప్పకుండా సమాధానం ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ ప్రశంసించారు. రాష్ట్రానికి సీఎంగా చంద్రబాబు ఉండడం వల్లే.. ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా జీతాలు అందుతున్నాయన్నారు. సీఎం చంద్రబాబుపై విమర్శలు చేసే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. గత ప్రభుత్వ హయాంలో టీ-డీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తున్న సమయంలో ఎన్నో అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. అదే సమయంలో వైఎస్ జగన్ ప్రభుత్వం అడ్డగోలుగా ఎన్నో నిర్ణయాలు తీసుకుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. గత ఐదేళ్లలో టీ-డీపీ సీనియర్ల మీద ఏ విధంగా కేసులు పెట్టావో మరిచిపోయావా అంటూ వైఎస్ జగన్‌ను సూటిగా ప్రశ్నించారు. గతంలో అక్క, అన్నా అంటూ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల చుట్టు- వైఎస్ జగన్ తిరిగారన్నారు. ఆ తర్వాత వారిపై ప్రసన్నకుమార్ రెడ్డి తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో.. అతడిని వైఎస్ జగన్ వెనకేసుకు వస్తున్నాడన్నారు. మీకు ఇంగిత జ్ఞానం ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడికి, నెల్లూరు జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వైఎస్ జగన్‌ను డిమాండ్ చేశారు. టీ-డీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిపై జగన్ మైనింగ్ ఆరోపణలు చేశారన్నారు. ఇదే మైనింగ్ మీ తాత వైఎస్ రాజారెడ్డి సైతం చేశారని ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు గుర్తు చేశారు.

# పరామర్శలా..బలప్రదర్శనలా ?

**మహిళా ఎమ్మెల్యేను దుర్భాషలాడితే పరామర్శలా**

**ఇదెక్కడి రాజకీయ నీతి జగన్**

**మండిపడ్డ హోంమంత్రి అనిత**



**అమరావతి,జూలై31(నినాదం):** పరామర్శల పేరుతో జగన్ బలప్రదర్శన చేస్తున్నారని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. నేరుగా వెళ్లి పరామర్శించకుండా ఇంత హంగామా చేయడం అవసరమా అని అన్నారు. పోలీసులు పరిమితంగా అనుమతి ఇచ్చినా కూడా తెలుసుకోకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. ఓ మాజీ సిఎంకు ఇది తెలియదా అని అన్నారు. జైళ్ల యాత్ర పేరుతో మాజీ సీఎం జగన్ విచిత్ర వేషాలు వేస్తున్నారని వంగలపూడి అనిత మండిపడ్డారు. మహిళలను ఎవరైనా కించపరిస్తే వారిని ప్రోత్సహిస్తామనే జగన్ ధోరణి సీఎంగా ఉన్నప్పుడు మారలేదని.. ఇప్పుడూ పోలేదని విమర్శించారు. చెల్లి వరుసయ్యే మహిళా నేతపై వ్యక్తిత్వ హననం చేసిన వారికి జగన్ మద్దతు పలకటాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. నెల్లూరులో జగన్ పర్యటనపై మంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలను కోర్టులు తప్పుపట్టాయి. సభ్య సమాజం ఛీకొడుతుంటే జగన్ ఒక్కరే వారికి మద్దతిస్తున్నారని అన్నారు. ఇలా ప్రజలకు ఏం సందేశం ఇవ్వబోతు న్నారని ప్రశ్నించారు. ఇదేనా జగన్ సిఎంగా చేసిన పాలన అన్నారు. రాజకీయంగా ప్రశాంతిరెడ్డిని ఎదుర్కోలేక చవకబారు వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డికి జగన్ పరామర్శ సిగ్గుచేటన్నారు.. ఆస్తి పంపకాల విషయంలో తల్లీచెల్లిపై కోర్టులో గెలిచానని వీరంగం చేసే వ్యక్తిని జగన్‌లోనే చూశా. జగన్ చేసేది పరామర్శలా? బల ప్రదర్శనలా? పరామర్శల పేరుతో బలప్రదర్శనలు చేస్తే పోలీసులు అనుమతులు ఇవ్వాలా? జగన్ నెల్లూరు పర్యటనలో ఫేక్ విజువల్స్ ప్రసారం చేశారు. లేని జనాల్ని చూపించటానికి బంగారుపాళ్యం విజువల్స్‌ను నెల్లూరు పర్యటనగా చూపించారు. విశ్వసనీయత, పత్రికా విలువల గురించి గొప్పగా లెక్చర్లు ఇచ్చిన భారతీరెడ్డి ఈ ఫేక్ వీడియోలపై ఏం సమాధానం చెప్తారని మంత్రి అని ప్రశ్నించారు.



# ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

సంపాదకీయం

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్ర మూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్ధమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభివనందించే వారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంపెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది.

గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడిరగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై :
తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు. పొత్తుల గురించి ఇప్పుడు ప్రస్తావించాల్సిన సమయం కాదని, ఎన్నికల ముంగిట ఆ అంశం గురించి మాట్లాడతామని అన్నారు. మరోవైపు ఇటీవల సినీనటు-డు విజయ్ ప్రారంభించిన తమిళ వెట్రి కళగ (టీవీకే)తో ఓపీఎస్ చేతులు కలిపే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. పన్నీర్ సెల్వాన్ని విలేకరులు పొత్తుల అంశం గురించి ప్రస్తావించగా.. కాలమే చెబుతుంది అంటూ.. సమాధానం దాటవేశారు. పన్నీర్ సెల్వం ఒకానొక సమయంలో ఏఐఏడీఎంకేలో కీలకంగా వ్యవహరించారు. ఎన్డీయే కూటమిలోనూ ముఖ్యపాత్ర పోషించారు.

# పాక్‌ను చేరదీస్తున్న ట్రంప్



### పాక్‌తో కలసి చమురు నిల్వల అభివృద్ధి
### పాక్ ఎప్పటికైనా భారత్‌కు చమురు విక్రయించగల దని వ్యాఖ్య

భారత్‌పై కత్తికట్టిన ట్రంప్ పాక్‌ను దువ్వే ప్రయత్నంలో ఉన్నారు. పాకిస్తాన్ తో కలిసి చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి పనిచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా పాకిస్తాన్ ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మవచ్చని పేర్కొన్నారు. పాకిస్తాన్ తో మేము ఇప్పుడే ఒక ఒప్పందాన్ని చేసుకున్నాం. దీని ద్వారా పాకిస్తాన్, యునైటెడ్ స్టేట్స్ వారి భారీ చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి కలిసి పనిచేస్తాయి. ఈ భాగస్వామ్యానికి నాయకత్వం వహించే చమురు కంపెనీని మేము ఎంచుకునే పక్రియలో ఉన్నాము. బహుశా వారు ఏదో ఒక రోజు భారతదేశానికి చమురు అమ్మే అవకాశం ఉందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశంపై 25శాతం సుంకం, భారత్, రష్యన్ సైనిక పరికరాలు, ఇంధన కొనుగోలుపై అదనపు జరిమానా ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ పోస్ట్ చేశారు. వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించవచ్చని వ్యాఖ్యానించారు. భారత దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల్లోనే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

అమెరికా, పాక్‌ల మధ్య ఒక వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరుదేశాలు చమురు నిల్వలను పెంచుకోవడంలో కలిసి పనిచేస్తాయన్నారు. అందుకోసం ఒక మంచి చమురు కంపెనీని ఎంచుకునే పక్రియలో ఉన్నామన్నారు. దీని కారణంగా భవిష్యత్తులో భారత్‌కు పాక్ చమురు విక్రయించొచ్చు అని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది. ఇక, వాణిజ్య ఒప్పందాలకు సంబంధించి అనేక దేశాల నాయకులతో మాట్లాడానని ట్రంప్ పేర్కొన్నారు. వారంతా యూఎస్‌ను సంతోషపెట్టాలని చూస్తున్నారన్నారు. అదేవిధంగా మరికొన్ని దేశాలు సుంకాల తగ్గింపు కోసం ప్రతిపాదనలు చేస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ వాణిజ్య లోటును తగ్గించడంలో సహాయపడతాయన్నారు. ఈ ఒప్పందంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందం భవిష్యత్తులో తమ భాగస్వామ్యం కొనసాగేందుకు ఉపయోగ పడుతుందన్నారు.టారిఫ్‌లు ప్రకటించిన అనంతరం ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. సుంకాలపై భారత్‌తో ఇంకా చర్చలు జరుపుతున్నామన్నారు. ఈసందర్భంగా మరోసారి బ్రిక్స్‌ను ప్రస్తావించారు. యూఎస్‌కు వ్యతిరేకంగా, డాలర్‌ను అణగదొక్కాలని బ్రిక్స్ దేశాలు చూస్తున్నాయని ఆరోపించారు. భారత్ కూడా ఆ కూటమిలో భాగమేనన్నారు. కానీ, అది జరగనివ్వనని స్పష్టంచేశారు. భారత ప్రధాని మోదీ తనకు మంచి స్నేహితుడని ఉద్ఘాటించారు. అయితే, వారు పెద్దఎత్తున సుంకాలు విధిస్తున్నారని ప్రస్తుతం వాటిని తగ్గించేందుకు ఆ దేశం సిద్ధమైందని పేర్కొన్నారు. మరోవైపు ట్రంప్ ప్రకటించిన సుంకాల ప్రభావంపై అధ్యయనం చేస్తున్నట్లు- భారత్ తెలిపింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

### కేంద్రానికి శశిథరూర్ సూచన

# ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

న్యూఢిల్లీ, నినాదం:
ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు- ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు-ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూఢిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు- పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు- తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు.




# మన జీవన విధానాలను మార్చేసిన 'వెబ్'

ఇంటర్నెట్ అంటే కేవలం సమాచారం ఇచ్చిపుచ్చుకునే ఒక సాధనం మాత్రమే కాదు, అది మన సమాజం, ఆర్థిక వ్యవస్థ, వ్యక్తిగత జీవితాలను నిరంతరం ప్రభావితం చేస్తున్న ఒక శక్తివంతమైన వేదిక. ఇది మొదట సమాచారం పంచుకోవడానికి మాత్రమే ఉద్దేశించబడింది. కానీ ఇప్పుడు ఒక వ్యక్తి ఆన్‌లైన్‌లో చేసే ప్రతి పని, ప్రతి కదలిక సమాజంలో పెద్ద మార్పులకు కారణమవుతున్నాయి. కృత్రిమ మేధస్సు, వర్చువల్ రియాలిటీ , ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి కొత్త టెక్నాలజీలు వెబ్‌ను కొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఇది కేవలం సమాచార మార్పిడికి మించిన ఒక అనుభవంగా మారుతోంది

**కనిపించని మలుపులు:**
ప్రపంచ వెబ్‌కు సర్ టిమ్ బెర్నర్స్-లీ పునాది వేశారు. ఇది నిజంగా అద్భుతమైన ఆవిష్కరణ. కానీ వెబ్ చరిత్రను పరిశీలిస్తే అది ఇప్పుడు ఉన్న రూపంలోనే ఉండాలనేది అనివార్యం కాదని అర్థమవుతుంది. హెచ్.టి.టి.పి, హెచ్.టి.ఎమ్.ఎల్ లాంటి టెక్నాలజీలు రాకముందు సమాచారం పంచుకోవడానికి అనేక ఇతర మార్గాలు ఉండేవి. ఉదాహరణకు, ప్రాజెక్ట్ జనాదు అనే ఒక పాత ప్రాజెక్ట్ గురించి చాలామందికి తెలీదు. దీని రూపకర్త టెడ్ నెల్సన్. ఆయన సమాచారాన్ని ద్వి-దిశాత్మకంగా లింక్ చేయగల ఒక వ్యవస్థను ఊహించారు. అంటే ఒక డాక్యుమెంట్ నుండి ఇంకో డాక్యుమెంట్‌కు లింక్ ఇస్తే తిరిగి ఆ రెండో డాక్యుమెంట్ నుండి మొదటి దానికి కూడా ఒక లింక్ ఆటోమేటిక్‌గా ఏర్పడుతుంది. ఈ పద్ధతిలో సమాచారం ఎవరు సృష్టించారు, ఎక్కడి నుండి వచ్చిందో స్పష్టంగా తెలిసేది. కానీ వెబ్ సామాన్య ప్రజలకు త్వరగా అందుబాటులోకి రావడానికి, బెర్నర్స్-లీ సరళమైన ఒకే దిశలో లింక్ చేసే పద్ధతిని ఎంచుకున్నారు. ఇది తక్కువ ఖర్చుతో, సులభంగా ఉపయోగించుకోగలిగేలా చేసింది. అయితే, దీని వల్ల "లింక్ రాట్" వంటి సమస్యలు వచ్చాయి. అంటే వెబ్‌లోని పాత లింకులు పనిచేయకుండా పోవడం, సమాచారం ఎవరు రాశారో తెలియకపోవడం వంటివి జరిగాయి. ఒకవేళ ఆ ప్రాజెక్ట్ జనాదు లాంటి వ్యవస్థలు వచ్చి ఉంటే మన వెబ్ ప్రపంచం చాలా భిన్నంగా ఉండేది. సమాచారానికి మరింత నిలకడ, సృష్టికర్తలకు సరైన గుర్తింపు లభించేవి.

**డిజిటల్ సార్వభౌమత్వం - ప్రపంచ గ్రామం విడిపోతోంది:**
మొదట్లో వెబ్‌ను "సరిహద్దులు లేని ప్రపంచ గ్రామం"గా ఊహించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు స్వేచ్ఛగా కనెక్ట్ అవ్వగలరని నమ్మారు. కొంతవరకు అది నిజమే. కానీ ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. దేశాలు తమ డేటాపై తమ ప్రజల ఆన్‌లైన్ కార్యకలాపాలపై మరింత నియంత్రణ సాధించడానికి ప్రయత్నిస్తున్నాయి. "డిజిటల్ సార్వభౌమత్వం" అనే భావన పెరుగుతోంది. అంటే, దేశాలు తమ సరిహద్దుల్లోని ప్రజల డేటాను తమ దేశంలోనే నిల్వ చేయాలని, అక్కడే ప్రాసెస్ చేయాలని పట్టుబడుతున్నాయి. యూరోప్‌లోని జీడీపీఆర్ లాంటి కఠినమైన డేటా గోప్యతా చట్టాలు దీనికి ఉదాహరణ. ఈ ధోరణి వెనుక జాతీయ భద్రత, ఆర్థిక ప్రయోజనాలు, సమాచార ప్రవాహాలపై ప్రభుత్వాల నియంత్రణ వంటి కారణాలు ఉన్నాయి. ఇది పౌరుల డేటాను రక్షిస్తుందని, స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేస్తుందని కొందరు వాదిస్తున్నారు. అయితే, ఇది వెబ్‌ను విచ్ఛిన్నం చేసి, "స్ప్లింటర్‌నెట్" గా మారుస్తుందని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటే ప్రపంచ వెబ్ ఒకే నెట్‌వర్క్‌గా కాకుండా, దేశాల సరిహద్దులకు పరిమితమైన చిన్న చిన్న నెట్‌వర్క్‌లుగా విడిపోవచ్చు. ఇది సమాచార ప్రవాహాన్ని అడ్డుకుంటుంది, ఆవిష్కరణలను తగ్గిస్తుంది. వెబ్ విశ్వవ్యాప్త స్వభావాన్ని దెబ్బతీస్తుంది. రాబోయే కాలంలో, దేశాల ప్రయోజనాలకు, వెబ్ ప్రపంచవ్యాప్త స్వభావానికి మధ్య సమతుల్యతను ఎలా సాధించాలనేది ఒక పెద్ద సవాలు.

**పర్యావరణానికి తెలియని మూల్యం:**
వెబ్ మన జీవితాలను సులభతరం చేస్తుంది. కానీ దీనికి పర్యావరణపరమైన మూల్యం ఉందని చాలా మందికి తెలియదు. ఇంటర్నెట్ మౌలిక సదుపాయాలు అంటే, పెద్దపెద్ద డేటా సెంటర్లు, సముద్రం అడుగున వేసిన కేబుళ్లు, వైర్‌లెస్ టవర్లు, భారీ మొత్తంలో విద్యుత్‌ను వినియోగిస్తాయి. మన డిజిటల్ ప్రపంచానికి వెన్నెముక వంటి ఈ డేటా సెంటర్లు ఒక్కోటి చిన్నపాటి నగరాలంత విద్యుత్‌ను ఉపయోగిస్తాయి. ఇవి ప్రధానంగా జాతీయ విద్యుత్ గ్రిడ్‌లపై ఆధారపడతాయి. పునరుత్పాదక ఇంధన వనరులు తక్కువగా ఉన్న చోట్ల, ఇవి భారీగా గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలకు కారణమవుతాయి. అంతేకాకుండా ఈ డేటా సెంటర్లు వేడెక్కకుండా చూసేందుకు భారీ మొత్తంలో నీరు అవసరం. ఇది నీటి కొరత ఉన్న ప్రాంతాలలో స్థానిక నీటి సరఫరాపై తీవ్ర ఒత్తిడిని పెడుతుంది. మనం క్లౌడ్ కంప్యూటింగ్, స్ట్రీమింగ్, కృత్రిమ లమేధ వంటి డేటా ఇంటెన్సివ్ సేవలను ఎక్కువగా ఉపయోగిస్తున్న కొద్దీ వెబ్ పర్యావరణ భారం పెరుగుతోంది. వెబ్ దీర్ఘకాలం మనుగడ సాగించాలంటే సుస్థిర వెబ్ డిజైన్, తక్కువ శక్తిని వినియోగించే అల్గారిథమ్‌లు, డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం పునరుత్పాదక ఇంధనం వైపు మారడం అత్యవసరం. ఇది కేవలం సాంకేతిక సమస్య కాదు. మన పర్యావరణ భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశం.

**వెబ్ ముఖచిత్రాన్ని మారుస్తున్న కృత్రిమ మేధస్సు:**
కృత్రిమ మేధస్సు కేవలం వెబ్‌లోని ఒక సాధనం కాదు. అది వెబ్ నిర్మాణంలోనే అంతర్భాగంగా మారిపోయింది. మనం కంటెంట్‌ను ఎలా సృష్టిస్తాం, కనుగొంటాం, ఉపయోగిస్తాం అనే విధానాన్ని కృత్రిమ మేధస్సు పూర్తిగా మారుస్తోంది. కృత్రిమ మేధస్సు ఆధారిత అల్గారిథమ్‌లు ఇప్పటికే మన సోషల్ మీడియా ఫీడ్‌లు, సెర్చ్ ఫలితాలను నియంత్రిస్తున్నాయి, మనకు నచ్చిన విధంగా సమాచారాన్ని అందిస్తున్నాయి. అయితే దీనివల్ల కొత్త సవాళ్లు కూడా పుట్టుకొస్తున్నాయి. దీనివలన "ఫిల్టర్ బబుల్స్" ను సృష్టించే అవకాశం ఉంది. అంటే ఒక వ్యక్తికి నచ్చిన సమాచారాన్ని మాత్రమే చూపిస్తూ, వారి ఆలోచనలను మరింత బలోపేతం చేస్తుంది. అలాగే తప్పుడు సమాచారాన్ని భారీ స్థాయిలో వ్యాప్తి చేసే ప్రమాదం ఉంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి కంటెంట్ నియంత్రణ, డిజిటల్ అక్షరాస్యత, వెబ్‌లో నిజమైన సమాచారం అంటే ఏమిటి అనే దానిపై కొత్త ఆలోచనలు అవసరం. దీని ప్రభావం మనం వెబ్‌లో "యూజర్"గా, "సృష్టికర్త"గా ఎలా ఉండాలి అనే దానిపైనే తిరిగి ఆలోచించేలా చేస్తోంది. వెబ్ 3 డీసెంట్రలైజేషన్: వెబ్ భవిష్యత్తుకు కొత్త అడుగులు ప్రస్తుతం మనం ఉపయోగిస్తున్న వెబ్‌ను వెబ్ 2 అంటారు. ఇది కొన్ని పెద్ద కంపెనీల నియంత్రణలో కేంద్రీకృతమై ఉంది. అయితే, ఇప్పుడు వెబ్ 3 అని పిలువబడే ఒక కొత్త తరహా వెబ్ గురించి చర్చ జరుగుతోంది. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే దీనిని వెబ్‌ను డీసెంట్రలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే, సమాచారం, డేటా ఒకే చోట కాకుండా, అనేక కంప్యూటర్‌లలో వికేంద్రీకృతంగా నిల్వ చేయబడతాయి. దీనివల్ల వినియోగదారులకు తమ డేటాపై ఎక్కువ నియంత్రణ వస్తుంది.మధ్యవర్తులు లేకుండానే ఆర్థిక లావాదేవీలు చేయవచ్చు. (డీసెంట్రలైజ్డ్ ఫైనాన్స్ - డేఫి). ఎన్ఎఫ్‌టీలు, డీఏఓలు (వంటి కొత్త భావనలు వెబ్3 లో భాగం. ఎన్ఎఫ్‌టీలు డిజిటల్ ఆస్తులకు యాజమాన్యాన్ని ఇస్తాయి. డీఏఓలు అనేవి బ్లాక్‌చెయిన్ ద్వారా నడిచే సంస్థలు. ఇక్కడ నిర్ణయాలు సభ్యులందరి ఓటింగ్‌తో జరుగుతాయి. అయితే వెబ్ 3 లో కూడా సవాళ్లు ఉన్నాయి. టెక్నాలజీ ఇంకా అభివృద్ధి దశలో ఉంది. వినియోగించడం చాలామందికి కష్టం. భద్రతా సమస్యలు, నియంత్రణ లేకపోవడం వంటివి కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. అయినప్పటికీ, వెబ్‌ను మరింత ప్రజాస్వామ్యీకరించే సామర్థ్యం దీనికి ఉంది.

**రేపటి వెబ్‌ను మనం ఎలా తీర్చిదిద్దాలి?**
వెబ్ కేవలం ఒక టెక్నాలజీ కాదని, అది నిరంతరం పరిణామం చెందుతున్న ఒక లైవ్ వ్యవస్థ అని గుర్తుంచుకోవాలి. దాని చరిత్రలో వదిలేసిన మార్గాల నుండి, ప్రస్తుత డిజిటల్ సార్వభౌమత్వం, పర్యావరణ భారం, కృత్రిమ మేధ విస్తరణ, వెబ్ 3 ఆవిర్భావం వంటి సవాళ్ల వరకు, వెబ్ భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మనం వినియోగదారులుగా, డెవలపర్‌లుగా, ప్రభుత్వాలుగా, పౌరులుగా తీసుకునే నిర్ణయాలు వెబ్ కనెక్టివిటీకి, జ్ఞానానికి, అవకాశాలకు ఒక శక్తిగా కొనసాగుతుందా లేదా అది విచ్ఛిన్నమై, తక్కువ బహిరంగ, తక్కువ సమానమైన డిజిటల్ భవిష్యత్తును మిగిల్చిపోతుందా అని నిర్ణయిస్తాయి. వెబ్ అందించిన అద్భుతమైన మార్పులను మనం గౌరవిస్తూ అదే సమయంలో మరింత బాధ్యతాయుతమైన, స్థిరమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ ప్రపంచాన్ని నిర్మించడానికి మనం ఎలాంటి అడుగులు వేయాలి అనే దానిపై ఆలోచిద్దాం.

జనక మోహన రావు దుంగ
8247045230

# పుస్తకం లాంటిదే మన జీవితం !

(ఆధ్యాత్మిక చింతన)

కొత్త పుస్తకంలో అన్ని పుటలూ ఖాళీగానే ఉంటాయి. ప్రతి పుటా ఓ తెరిచిన పుస్తకమే. ఓ పుటలో పిచ్చి గీతలు గీసినా, లేక స్ఫూర్తినిచ్చే కథనాలు రాసినా అది ఆ పుస్తకంలో భాగం మాత్రమే. దాన్ని వదిలి మరో పుట తిప్పితే మరకలు లేని వర్తమానం స్వాగతం పలుకుతుంది. తెలిసో తెలియకో గత తప్పిదాల అనుభవం రెండో భాగాన్ని అర్థవంతంగా మలచుకోవడానికి ప్రేరణ కావాలి. దీన్ని జీవితానికి అన్వయిస్తే పుస్తకంలోని ప్రతి పుటా మన జీవితంలో ఓరోజు వంటిది. ప్రతి సూర్యోదయం మనకు ఆ రోజు సద్వినియోగమో దుర్వినియోగమో అయ్యేందుకు అవకాశం కల్పిస్తూనే ఉంటుంది. మునుపటి అనుభవంతో భవిష్యత్తుకు మార్గం చూపే వాక్యాలు వర్తమానంలోనే రాసుకోవాలి. ఇదంతా కూడా పాజిటివ్ దృక్పథం అలవర్చుకుంటేనే సాధ్యం అవుతుంది. నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్తులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం. నెగెటివ్ ఎనర్జీతో నిత్యం మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొందగలం.





# బీరకాయతో సమస్యలన్నీ హాంఫట్

బీరకాయ చాలా మంది సాధారణంగా తినే కూరగాయ.. బీరకాయలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్లు, ఖనిజాలు.. ఫైబర్ పుష్కలంగా ఉన్న బీరకాయను క్రమం తప్పకుండా తీసుకుంటే.. పలు సమస్యలను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీరకాయ చాలా మంది సాధారణంగా తినే కూరగాయ.. బీరకాయలో అనేక రకాల పోషకాలు ఉన్నాయి.. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్లు, ఖనిజాలు.. ఫైబర్ పుష్కలంగా ఉన్న బీరకాయను క్రమం తప్పకుండా తీసుకుంటే.. పలు సమస్యలను నివారించవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. బీరకాయతో చేసిన వంటకాలను చాలా మంది ఇష్టంగా తింటారు.. బీరకాయ కూర, చట్నీతోపాటు పలు రకాల వంటకాలు తయారు చేసుకుంటారు. ఇతర కూరగాయలతో పోలిస్తే.. బీరకాయ మృదువుగా, సులభంగా కరుగుతుంది.. కావున.. దీన్ని వండడానికి ఎక్కువ శ్రమ పడాల్సిన అవసరం ఉండదు.. అంతేకాకుండా.. బీరకాయను ఇతర కూరలతో కలిపి కూడా సులభంగా వండుకుని తినవచ్చు..

**ఎన్నో పోషకాలు..**

బీరకాయలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. బీరకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ కె, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.. ఇవి శారీరక, మానసిక ఆరోగ్యానికి అవసరం.. అందుకే బీరకాయను తినాలని నిపుణులు సూచిస్తున్నారు.

ముఖ్యంగా బీరకాయలోని ఔషధ గుణాల గురించి ఆయుర్వేదంలో కూడా ప్రస్తావించారు. ఇలా ఎన్నో పోషకాలున్న బీరకాయను క్రమం తప్పకుండా తినడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.. పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారు..? వాటి వివరాలను తెలుసుకోండి..

బీరకాయలో శరీరంలో ఇన్సులిన్ లాగా పనిచేసే కొన్ని సహజ పదార్థాలను కలిగి ఉంటుంది.. అందుకే ఇది డయాబెటిక్ రోగులకు కూడా చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారు ఈ బీరకాయను రాత్రి భోజనంలో తీసుకుంటే మంచిది.. ఉదయం నాటికి వారి రక్తంలో చక్కెర పూర్తిగా నియంత్రణలో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. బీరకాయ జీర్ణక్రియను మెరుగుపరిచే, రక్తాన్ని శుద్ధి చేసే కూరగాయ. ఇది మలబద్ధకం, గ్యాస్ట్రిటిస్, అజీర్ణం వంటి కడుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

కడుపు సమస్యలు ఉన్నవారికి బీరకాయ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని వినియోగం శరీరాన్ని లోపలి నుండి శుభ్రపరుస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. ప్రేగులను శుభ్రం చేస్తుంది.

బీరకాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ పరిస్థితి మెరుగుపడుతుంది. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుంది. దీనిని జుట్టు, చర్మ సంరక్షణ కోసం కూడా ఉపయోగిస్తారు.

బీరకాయలో కేలరీలు తక్కువగా ఉంటాయి.. అంతేకాకుండా శక్తికి మూలంగా దీనిని పరిగణిస్తారు. ఇందులో అధిక మొత్తంలో నీరు, ఫైబర్ ఉంటాయి.. ఇది ఆకలిని నియంత్రించి.. బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

బీరకాయలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది.. అంతేకాకుండా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించి.. ఆరోగ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది..

### వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా..

# వేపతో చక్కటి పరిష్కారం..!



మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె వేప ఆకులు వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించవచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలితంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినాలతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

## మామిడిపొడి దోస పచ్చడి



**కావలసిన పదార్థాలు**


దోసకాయలు: మీడియం సైజువి రెండు
మామిడి పొడి: టేబుల్ స్పూను
పచ్చి మిరపకాయలు: నాలుగు
ఆవాలు, మెంతులు: అరటీస్పూను చొప్పున
పచ్చిశనగపప్పు, మినపప్పు: స్పూను చొప్పున
నూనె: రెండు టేబుల్ స్పూన్లు
ఇంగువ: కొద్దిగా,
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
పసుపు: చిటికెడు,
ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ముందుగా దోసకాయల్ని కడిగి, చెక్కుతీసుకొని, చిన్నచిన్న ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు బాణట్లో కొంచెం నూనె వేసి అందులో పచ్చిశనగపప్పు, మినపప్పు, ఆవాలు, మెంతులు వేసి వేయించాలి. అందులోనే పచ్చిమిరపకాయలు, ఇంగువ కూడా జోడించి తీసి పక్కకు పెట్టుకోవాలి. కాస్త చల్లారాక వీటిని మిక్సీలో వేసి కచ్చాపచ్చాగా పట్టి పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు మూకుట్లో కొద్దిగా నూనె వేసి కాగాక, దోసకాయ ముక్కలు వేసి మూతబెట్టి కాసేపు మగ్గనివ్వాలి. దోసకాయలతో పాటే కొద్దిగా కొద్దిగా మామిడి కాయ పొడిని కూడా వేసి కాస్త మగ్గనివ్వాలి. తర్వాత ఇందులోనే ఇందాక మిక్సీ పట్టి పెట్టికున్న మిశ్రమంతో పాటు, సన్నగా తరిగిన కొత్తిమీర, ఉప్పు, కొద్దిగా పసుపు కూడా వేసుకుని బాగా కలుపుకొంటే పుల్లపుల్లగా నోరూరించే మామిడిపొడి దోస పచ్చడి రెడీ. ఆవిర్లు కక్కే అన్నంతో నెయ్యికి జోడీగా దీన్ని రుచిచూసేయండి మరి! (ఇందులోని పొడి కోసం.. మామిడి కాయను చెక్కు తీసి సన్నగా తురిమి బాగా ఎండబెట్టాలి. దాన్ని మిక్సీలో వేసి ఒక్క పట్టు పట్టి మళ్లీ ఎండబెట్టుకోవాలి. మరీ మెత్తటి పొడిగా కాకుండా కాస్త బరకగా ఉండేలాగా దీన్ని పట్టుకోవాలి. ఇది చింతపండు బదులుగా పచ్చళ్లు, పులిహోరల్లాంటి వివిధ వంటకాల్లో వాడుకోవచ్చు.)

### అకస్మాత్తుగా గుండెపోటు ఈ ముందస్తు హెచ్చరికలను

# విస్మరించొద్దు

***మరణాలు అందరినీ కలచివేస్తున్నాయి. పసిప్రాయం మొదలు నడివయస్సు వరకు పలువురు గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. మరీముఖ్యంగా యువతే ఎక్కువగా గుండెపోటు బారిన పడి ప్రాణాలు వదులుతున్నారు. ఈ మధ్య నిత్యం ఇలాంటి ఘటనలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కరోనా తర్వాత యువగుండెకు ముప్పు వాటిల్లుతోంది. అప్పటివరకూ బాగానే ఉన్నవారు అంతలోనే ఉన్న చోటే కుప్పకూలి గుండెపోటుతో ప్రాణాలు వదులుతున్నారు.***




2024లో భారత్‌లో హృదయ సంబంధిత మరణాలు ప్రధాన ఆరోగ్య సమస్యగా ఉన్నాయి. దేశంలో ప్రతి నలుగురిలో ఒకరు గుండెపోటుతో మరణిస్తున్నారు. అయితే, గుండెపోటు ఆకస్మాత్తుగా సంభవించదని కొన్ని గంటలు, రోజులు, నెలలు, ఒక్కోసారి ఏడాది ముందే మన శరీరానికి హెచ్చరిక సంకేతాలు అందుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఛాతీలో అసౌకర్యం, అలసట, అజీర్ణం వంటి తేలికపాటి లక్షణాలు గుండెపోటుకు హెచ్చరిక సంకేతాలుగా పేర్కొంటున్నారు. వాటిని ప్రజలు విస్మరించడం వల్లే చివరికి ప్రాణాలు వదులుతున్నారన్నారు. ఇలాంటి లక్షణాలు అనిపించినప్పుడే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఆకస్మిక గుండెపోటు సంభవించినప్పుడు ఛాతీలో తీవ్రమైన నొప్పి, అసౌకర్యం, ఊపిరి ఆడకపోవడం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కలినిపిస్తాయని నిపుణులు పేర్కొన్నారు. కొంతమందికి గుండెపోటుకు గురవడానికి కొన్ని రోజులు లేదా వారాల్లో అసాధారణ అలసట, ఛాతీలో అసౌకర్యం, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపించొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని ప్రోడ్రోమల్ లక్షణాలు అంటారు. ఈ లక్షణాలను ప్రారంభ దశలో గుర్తించడం చాలా కష్టమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లక్షణాలను గుర్తించి సకాలంలో సరైన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చని పేర్కొంటున్నారు. ఛాతీలో నొప్పి లేదా అసౌకర్యం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చేతులు, వీపు, మెడ, దవడ, కడుపులో నొప్పి లేదా అసౌకర్యం, తలనొప్పి లేదా తలతిరగడం, కోల్డ్ స్వెట్స్, వికారం లేదా వాంతులు వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.ప్రస్తుత సిబ్బందికి వార్షిక వేతన పెంపును వాయిదా వేయాలని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్ణయించిందని ఆంగ్లపత్రికలు పేర్కొన్నాయి. అంతర్జాతీయంగా తమ సంస్థలో పని చేస్తున్న మొత్తం 6 లక్షల మందికి పైగా ఉద్యోగుల్లో 2 శాతానికి సమానమైన 12,000 మందికి పైగా తొలగించనున్నట్లు ఇటీవల సంస్థ ప్రకటించిన సంగతి విదితమే. దీనితో పాటు ఈ నిర్ణయాలు తీసుకుందని సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ), ఇతర అధునాతన సాంకేతికతలపై సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని.. క్లయింట్ల ప్రాజెక్టులకు అనుగుణంగా వారిని కేటాయిస్తున్నామని టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ఇటీవల తెలిపారు. హైదరాబాద్, పుణె, చెన్నై, కోల్‌కతా కార్యాలయాల్లో దీర్ఘకాలంగా ప్రాజెక్టుల్లో లేని ఉద్యోగులను సంస్థ తొలగిస్తున్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. అనుభవజ్ఞులను నియమించుకునే ప్రక్రియలనూ నిలిపివేసినట్లు సమాచారం.ఇతర కంపెనీలు కూడా ఇటువంటి విధానాలనే అనుకరించే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 2 రోజుల్లో రూ.28,149 కోట్లు తగ్గిన మార్కెట్ విలువ: దాదాపు 12,000 మంది ఉద్యోగులను తొలగిస్తామని ప్రకటించిన నేపథ్యంలో టీసీఎస్ షేరు రెండో రోజూ డీలాపడింది. మంగళవారం 0.73% తగ్గిన షేరు రూ.3056.55 వద్ద ముగిసింది. గత రెండు రోజుల్లో కంపెనీ మార్కెట్ విలువ రూ.28,148.72 కోట్లు తగ్గి రూ.11.05 లక్షల కోట్లకు చేరింది.




### ఆరు భారతీయ చమురు

## కంపెనీలపై అమెరికా ఆంక్షలు




సుంకాలు, జరిమానాలతో భారత్‌పై విరుకుపడుతున్న డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం.. ఆరు భారతీయ ఆయిల్ కంపెనీలకు షాకిచ్చింది. ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారన్న ఆరోపణలతో మన చమురు కంపెనీలపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు ఆ దేశ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. చమురుతో నిధులు సమకూర్చుకొని మధ్య ప్రాచ్యంలో సంఘర్షణలకు ఇరాన్ ఆజ్యం పోస్తున్నదని అందులో పేర్కొంది. ఈ నేపథ్యంలో టెహ్రాన్ ఆదాయన వనరులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ జాబితాలో కాంచన్ పాలిమర్స్, అల్‌కెమికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, రామ్నిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ, జూపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ ఇండస్ట్రియల్ కెమికల్స్ లిమిటెడ్, పెర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు ఉన్నాయి. వీటితోపాటు టర్కీ, యూఏఈ, చైనా, ఇండోనేషియాలోని పలు సంస్థలపై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. 2024, జనవరి నుంచి 2025 జనవరి మధ్య ఆయా సంస్థలు ఇరాన్ నుంచి మిథనాల్, టోలున్, పాలీథైలిన్ వంటి పదార్థాలను దిగుమతి చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భారత్‌కు చెందిన చమురు కంపెనీలు పదుల మిలియన్ల అమెరికన్ డాలర్ల విలువ చేసే దిగుమతి చేసుకున్నాయని యూఎస్ విదేశాంగ శాఖ వెల్లడించింది.


## స్విగ్గీ నష్టం డబుల్..

### సగానికి పైగా క్విక్ కామర్స్ నుంచే!

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.1197 కోట్ల నికర నష్టాన్ని నమోదుచేసింది. గతేడాది ఇదే సమయంలో కంపెనీ రూ.611 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. అంటే ఏడాదిలో నష్టాలు దాదాపు రెట్టింపయ్యాయి. సమీక్షా త్రైమాసికంలో స్విగ్గీ మొత్తం ఆదాయం కూడా రూ.3,310 కోట్ల నుంచి రూ.5,048 కోట్లకు పెరిగింది. డెలివరీ ఖర్చులు, అడ్వైర్టైజ్‌మెంట్ ఖర్చులు, ఎంప్లాయీ బెనిఫిట్స్, క్విక్‌కామర్స్‌కు సంబంధించి లాజిస్టిక్స్ ఖర్చులు వంటి మొత్తం ఖర్చులు కూడా రూ.3908 కోట్ల నుంచి రూ.6244 కోట్లకు పెరిగాయి. ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో స్విగ్గీ షేరు 0.62 శాతం లాభంతో రూ.403 వద్ద ముగిసింది. విభాగాల వారీగా చూస్తే ఫుడ్‌డెలివరీ సెగ్మెంట్ ఆదాయం రూ.1799 కోట్లు కాగా.. రూ.202 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. క్విక్‌కామర్స్ విభాగమైన స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ఆదాయం రూ.806 కోట్లు కాగా.. రూ.797 కోట్ల నష్టాన్ని నమోదు చేసింది. సప్లయ్ చైన్, డిస్ట్రిబ్యూషన్ ఆదాయం రూ.2,259 కోట్లు కాగా.. ఈ విభాగంలో రూ.47 కోట్ల నష్టం వచ్చినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. దీర్ఘకాలిక సుస్థిర లాభాల దృష్ట్యా ఇతర విభాగాలపై పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం భారీ నష్టాలకు కారణమని స్విగ్గీ సీఈఓ శ్రీహర్ష మాజేటి తెలిపారు.

# దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు..

పసిడి ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. రూపాయి బలపడడంతో పుత్తడి ధరలు దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల బంగారంపై రూ.500 తగ్గి తులానికి రూ.98,520కి చేరింది. 22 క్యారెట్ల బంగారంపై రూ.400 తగ్గి తులానికి రూ.97,800కి పనతమైందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. బంగారం బాటలోనే వెండి ధర సైతం భారీగానే పతనమైంది. రూ.2వేలు తగ్గి కిలోకు రూ.1.12లక్షలకు చేరుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25శాతం సుంకాలు విధించిన ప్రపంచ మార్కెట్‌లో రూపాయి బలపడడం విశేషం. డాలర్‌తో పోలిస్తే 22 పైసలు బలపడి 87.58 వద్ద ముగిసింది. ఆగస్టు 1 గడువుకు ముందు వాణిజ్య ఒప్పందం కుదరకపోతే భారత వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తామని అమెరికా ప్రకటించిన తర్వాత బుధవారం రూపాయి 87.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ బంగారం ధరలు తగ్గాయని తెలిపారు. సానుకూల యూఎస్ స్థూల ఆర్థిక డేటా కారణంగా డాలర్ బలపడడంతో బులియన్ మార్కెట్‌పై ఒత్తిడిని పెంచిందన్నారు. తాజా జీడీపీ డేటా రెండో త్రైమాసికంలో యూఎస్ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందిందని సూచిస్తుందని తెలిపారు. ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ రీసెర్చ్ అనలిస్ట్ (కమోడిటీ అండ్ కరెన్సీ) జతిన్ త్రివేది మాట్లాడుతూ బంగారం ధరలు హెచ్చు తగ్గులకు గురవుతున్నాయన్నారు. సుంకాల ఆందోళనల మధ్య సమీప భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గిస్తామని ఫెడ్ రిజర్వ్ ఎలాంటి సూచనలు ఇవ్వలేదన్నారు. ప్రపంచ మార్కెట్లలో బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ బంగారం 0.89 శాతం పెరిగి ఔన్సుకు 3,304.14 డాలర్లకు చేరాయి. విదేశీ మార్కెట్‌లో స్పాట్ సిల్వర్ ఔన్స్‌కు 2.22 శాతం తగ్గి 36.30కి చేరుకుంది. పెట్టుబడిదారులు ద్రవ్య విధానం, వ్యక్తిగత వినియోగ వ్యయం (PCE) సూచిక,



నిరుద్యోగ డేటా, యూఎస్ స్థూల ఆర్థిక డేటాను నిశితంగా పరిశీలిస్తారని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా చెప్పారు.

# యూపీఐ లావాదేవీలు.. పేటీఎం, గూగుల్‌పేకు ఐసీఐసీఐ షాక్

యూపీఐ ఆధారిత లావాదేవీల వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది. గల్లీ దుకాణాల దగ్గర్నుంచి మాల్స్ వరకు ప్రతిచోటా గూగుల్ పే, పేటీఎం, ఫోన్ పే లావాదేవీలే జరుగుతున్నాయి. దీంతో ఆయా పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు వసూలుచేసేందుకు సిద్ధమైంది ప్రైవేటు బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ యూపీఐ లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్న పేమెంట్ అగ్రిగేటర్లపై ఛార్జీలు విధించనుంది. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ ఫీజులు వసూలుచేయనున్నట్లు ఆంగ్ల మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఈనెల ఆరంభంలోనే పేమెంట్ అగ్రిగేటర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ సమాచారమిచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఐసీఐసీఐలో ఎస్క్రో ఖాతాను నిర్వహించే అగ్రిగేటర్‌పై ప్రతి లావాదేవీకి 2 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.6 వరకు ఛార్జీలు విధించనుందట. ఇక, ఎస్క్రో ఖాతా లేని వారైతే.. ఈ ఛార్జీలు రెట్టింపు కానున్నాయి. అంటే ప్రతి లావాదేవీకి 4 బేసిస్ పాయింట్ల చొప్పున గరిష్ఠంగా రూ.10 వరకు ఫీజులు వసూలుచేయనున్నట్లు సమాచారం. కళ్లతో చెల్లింపులు చేయొచ్చు.. పిన్ అవసరం లేదు




ఈ ఛార్జీలతో ఐసీఐసీఐ బ్యాంక్ ఉన్న మర్చెంట్స్‌పై ఎలాంటి అదనపు భారం పడదు. కేవలం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ మర్చంట్స్ కోసం డిజిటల్ పేమెంట్లు నిర్వహించే పేమెంట్ అగ్రిగేటర్లపై మాత్రమే ఛార్జీలు ఉండనున్నట్లు ఐసీఐసీఐ తమ నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. యూపీఐ లావాదేవీల నిర్వహణకు సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సిన మొత్తాన్ని ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు భరిస్తోంది. ఈ క్రమంలోనే ఖర్చుల భారాన్ని తగ్గించుకునేందుకు బ్యాంకు ఈ ఛార్జీలు విధిస్తోన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులపై ప్రస్తుతం ఎలాంటి ఛార్జీలు లేవు. అయితే, అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు కొంతకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీలను ప్రవేశపెట్టనున్నట్లు ఇటీవల వార్తలు రాగా.. కేంద్రం వాటిని కొట్టివేసింది. అయితే, గతవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఉండాలని అభిప్రాయపడ్డారు. "ఇది ఎప్పటికీ ఉచితంగా ఉండకూడదు. దీనిపై ఛార్జీలు అవసరం. ఎవరో ఒకరు వాటిని భరించాలి" అని అన్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.



# ట్రంప్ సుంకాలు..

### రెండో సెషన్‌లో నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోసెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 24,800 పాయింట్ల కంటే దిగువన ముగిసింది. సెన్సెక్స్ 296 పాయింట్లకుపైగా పతనమైంది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. ఆగస్టు ఒకటి నుంచి భారత్ నుంచి వచ్చే అన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు, సైనిక ఆయుధాలను కొనుగోలు చేయడంపై ట్రంప్ సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం ఉదయం మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఏ దశలోనూ సూచీలు మళ్లీ కోలుకోలేదు. ఉదయం 80,695.50 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైన సెన్సెక్స్.. ఇంట్రాడేలో 81,803.27 పాయింట్ల గరిష్టానికి చేరుకొని.. అత్యల్పంగా 80,695.15 పాయిం ట్లకు పడిపోయింది. చివరకు 296.28 పాయింట్లు నష్టపోయి.. 81,185.58 వద్ద ముగిసింది. నిఫ్టీ 86.70 పాయింట్లు తగ్గి.. 24,768.35 పాయింట్లు వద్ద కొనసాగుతున్నది. దాదాపు 1,490 షేర్లు లాభపడగా.. 2,365 షేర్లు పతనమయ్యాయి. హెచ్‌యూఎల్, జియో ఫైనాన్షియల్, ఎటర్నల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటీసీ నిఫ్టీలో లాభా లను ఆర్జించాయి. అయితే, నష్టపోయిన వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, సన్ ఫార్మా ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7 శాతం తగ్గాయి. ఎఫ్ఎంసీజీ 1.4శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్ 1.4 శాతం పెరగ్గా.. ఐటీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాం క్, ఫార్మా, రియాల్టీ, టెలికాం 0.5–1.8 శాతం వరకు పతనమయ్యాయి.

# వివో నుంచి కొత్త ఫోన్.. టీ4ఆర్ 5జీ స్పెసిఫికేషన్స్ ఇవే!

టీ సిరీస్‌లో వివో మరో కొత్త మొబైల్‌ను తీసుకొచ్చింది. వివో టీ4ఆర్ 5జీ పేరిట దీన్ని విడుదల చేసింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ప్రాసెసర్, 50 ఎంపీ రేర్ కెమెరా సెటప్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చారు. వివో టీ4ఆర్ 5జీలో 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 120Hz రిఫ్రెష్ రేటు, 1,800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15 ఆధారంగా పనిచేస్తుంది. ఇందులో మీడియాటెక్ డైమెన్సిటీ 7400 ప్రాసెసర్ ఇచ్చారు. 5,700 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తోంది. ఇది 44W ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. కెమెరా విషయానికొస్తే.. ఈ ఫోన్ వెనకభాగంలో 50 ఎంపీ సోనీ IMX882 ప్రధాన కెమెరా, 2 ఎంపీ బొకే కెమెరా ఇచ్చారు. 32 ఎంపీ సెల్ఫీ కెమెరా ఇచ్చారు. 4కె వీడియో రికార్డింగ్‌తో వస్తోంది. ఇది బ్లూ, సిల్వర్ కలర్స్‌లో లభిస్తుంది. వివో టీ4ఆర్ 5జీ మూడు వేరియంట్లలో అందుబాటులోకి రానుంది. 8జీబీ + 128జీబీ వేరియంట్ ధర 19,499తో ప్రారంభం కానుంది. 8జీబీ+265జీబీ వేరియంట్ ధర రూ.21,499 కాగా.. 12జీబీ+256జీబీ ధర రూ.23,499గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఫోన్ ఆగస్టు 5 నుంచి అందుబాటులోకి రానుంది. వివో అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌తో పాటు ఎంపిక చేసిన రిటైల్ స్టోర్‌ల్లో కొనుగోలు చేయొచ్చు.



# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నాచారం, జులై 31 ( నినాదం న్యూస్ ) : ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వ రెడ్డి సహకారంతో మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్ షిప్ మరియు సూర్య నగర్ కాలనీ లోని బీటీ రోడ్ల మరమ్మతుల పనుల కోసం 65 లక్షలు విడుదల. బస్తీ బాటలో వెలువడిన సమస్యల కోసం నిరంతరం కృషి నెమలి అనిల్ కుమార్. నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన జనప్రియ టౌన్ షిప్ వాసులు మరియు కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు. ఈ కార్యక్రమంలో జనప్రియ టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పీజీ.సుదర్శన్, టి శ్రీకాంత్ రెడ్డి, కె.రాజేష్, బెల్లం శ్రీనివాస్, కె. సాయి కిరణ్ గౌడ్, వి.శ్రీనివాస్, బాల్ రాజ్ గౌడ్, జోష్, మహేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, ఫసియుద్దీన్, మని, పర్వతా లు, మల్లు, కె.సురేష్ గౌడ్, ఎం జయంత్ గౌడ్, వంగవీటి విస్ను, గడ్డం వినీష్ యాదవ్, పాషా, వెంకట్, రాకేష్, సజ్మా, సోనీ, ఇష్రాత్ బాను, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల బస్తీ సమస్యలు పరిష్కరించాలి

**నార్ల సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**



**అల్వాల్, జూలై31 నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ లోని పిట్టల బస్తి వాసులతో నార్ల సురేష్ ఆధ్వర్యంలో పిట్టల బస్తి డ్రైనేజ్ సమస్య డ్రైనేజ్ అవుట్ లెట్ సమస్య పరిష్కరించాలని కోరుతూ బస్తివాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఇందుకుగాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. సురేష్ సేవాసమితి వ్యవస్థాపకుడు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడునార్ల సురేష్ మాట్లాడుతూ డివిజన్లో సమస్యలేమైనా ఉంటే దృష్టికి తెస్తే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామని సురేష్ సేవా సమితి డాక్టర్ అవార్డు గ్రహీత నార్ల సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, ధనరాజ్, మహేష్, రాజేష్, రాజేందర్, చిన్న, రాజ్, ఇంద్రసేకర్ బస్తివాసులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తు న్నామని తెలియజేశారు. పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు, బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్,
# కనీస వేతనం అమలు చేయించాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించిన శరగడం నర్సింగరావు**
**కంపెనీలలో పని చేస్తున్న కాంట్రాక్టు లేబర్ కు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటా**
**ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హామీ**



**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం) :** కుత్బు ల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నరసిం హారావు బుధవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మర్యాద పూర్వకంగా కలిశారు. పరిశ్రమలలో కాంట్రా క్టు పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ ఐ, పిఎఫ్ సౌకర్యాలు కలిపించాలని, కనీస వేతనాలు అమలు చేసేలా చర్యలు తీసుకో వాలని మంత్రికి విన్నవించారు. శరగడము నర్సింగ్ రావు విన్నపాన్ని మన్నించిన ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పందిస్తూ లేబర్ కమిషనర్ తో సంప్రదించి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని, కాంటాక్ట్ కార్మికులం దరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు వర్తించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు శరగడం నర్సింగరావు ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తెరవడం కాదు..
# ఎన్నికల హామీలు అమలు చేయండి

**గంటి సురేష్ కుమార్**



**కొడంగల్, జులై 31 (నినాదం) :** ఊరూరా మద్యం దుకాణాలు పెంచడం సరికాదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, యువతకు ఉద్యోగాలు కల్పించాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వస్తున్న ఊరూరా వైన్స్ ఏర్పాటు పై క్యాబినెట్ ఆమోదించడం సరికాదని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే మద్యంతో అనేక కుటుంబాలు విచ్ఛిన్నమవుతుంటే ప్రజా పాలన పేరుతో ప్రజలను మత్తులో ముంచి ఆదాయం దండుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు, మద్యంతో ప్రజల బతు కులు చెదిరిపోతుంటే మద్యాన్ని నివారించవలసిన ప్రభుత్వాలు గ్రామ గ్రామాన మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు, మద్యం అమ్మకాలతో రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని గత ప్రభుత్వాన్ని ఎద్దేవా చేసిన ముఖ్యమంత్రి ఇప్పుడు రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నామనడం దుర్మార్గం అన్నారు. అధికారంలోకి వచ్చాక మద్యం నిషేదిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక మద్యం పాలసీ చట్ట సవరణ చేయడం సిగ్గుచేటు అన్నారు, ప్రస్తుతం ఉన్న వైన్ షాపుల లైసెన్సులను ఫీజు రూ. 2 లక్షలు ఉన్నదాన్ని 3 లక్షలకు పెంచడం ఏమిటన్నారు, మేనిఫెస్టోలో తెలంగాణ యువతకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక విచ్చలవిడిగా మద్యం విక్రయించి తెలంగాణ యువతను మద్యం మత్తులో ముంచాలని కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు.

# పారిశుద్ధ కార్మికులు స్పెషల్ డ్రైవ్

**అల్వాల్, జూలై 31 (నినాదం న్యూస్) :** మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పారిశుద్ధ కార్మి కులు లక్ష్మీ కళా రోడ్డు లో సిబ్బందిచే డ్రైనేజ్ మాన్యువల్స్ పరిశుద్ధ కార్యక్రమం నిర్వహించారు. వెంకటేష్ వాళ్ల సిబ్బంది పాల్గొన్నారు



# చెట్లను నాటి వాటిని పరిరక్షిద్దాం
# భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందజేద్దాం

**ఎమ్మెల్యేకేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్, జూలై 31 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ ఏ.పీ.హెచ్.బి కాలనీలోని జిహెచ్ఎంసీ పార్క్ - 1 లో ఏ.పీ.హెచ్.బి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన వన మహోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావితరాలకు స్వేచ్ఛా వాయువును అందించేందుకు ప్రతి ఒక్కరూ చెట్లను నాటడమే కాదు, వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డీసీ నర్సింహా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రఘువీర్ రెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, సీఐ నరసింహ రాజు, ఏ.పీ.హెచ్.బి కాలనీ వాసులు ఎర్వ సాయికిరణ్ (బంటి), భాష, జగన్, రత్తయ్య, రమణయ్య, సుధాకర్ రావు, వెంకట్ రెడ్డి, ఓం ప్రకాష్, స్థానిక నాయకులు ఎర్వ శంకరయ్య, సుధాకర్, ఓంకార్ రెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, సతీష్ గట్టోజీ, తారక రాణి, ఈశ్వరి, బాలు నేత, కొండ శ్రీను, గౌస్, అల్లావుద్దీన్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి
# 17వార్షికోత్సవం వేడుకలు



**కీసర, జూలై 31, (నినాదం):** కీసర మండలం నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న శ్రీ రామా సహిత సత్యనారాయణ స్వామి, శిరిడి సాయిబాబా దేవస్థానం 17వ వార్షికోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి ,అన్నం రాజు సురేష్, నాగారం మున్సిపల్ టీజేఎస్ అధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, సత్యం సాగర్, బోర్వెల్ శ్రీనివాస్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జి.సాయిలు, ఏం శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్, వెంకటేష్, సాయికుమార్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార రంగంలో ముందడుగు

**కేంద్ర రాష్ట ప్రభుత్వాల నుండి అనేక పథకాలు,**
**మహిళా పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఈ**
**ప్రోగ్రాంపై అవగాహన కార్యక్రమంలో**
**జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**




**మేడ్చల్మల్కాజిగిరి ప్రతినిధి, జులై31 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వీ హబ్ (వుమెన్ ఎంటర్ ప్రినియార్ హబ్ మినిస్ట్రీ అఫ్ ఐటిఈ అండ్ సి తెలంగాణ ప్రభుత్వం) డిఆర్ డిఎ ఆధ్వర్యంలో జిల్లాలోని. ఎస్ హెచ్ జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎం ఎస్ ఎం ఈ ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం సహాయక మహిళలకు అధిక మొత్తం రుణాలను 35 శాతం సబ్సిడీతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు పర్చుస్తుందని, మహిళలు అనేక రకాల వ్యాపారాలు చేస్తున్నారని, వ్యాపారంలో లాభాలను ఆర్జించడం సంతోషం కరమని తెలిపారు. మహిళలకు వ్యాపారంలో మార్కెటింగ్ చేయుటకు, రుణాల పొందుటలో ఎమైనా సమస్యలు వస్తే తమ దృష్టి తీసుకురావాలని ఆమె తెలిపారు. ఈ ప్రోగ్రాం లో ఎంపికైన మహిళ వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్, మార్కెటింగ్ పై అవగాహన అందిస్తారు. నేటి ఆధునిక, సాంకేతి యుగంలో మహిళలు అన్నిరంగాల్లో రాణించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎం ఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, సూక్ష్మ,చిన్న, మధ్యతరగతి (ఎం ఎస్ ఎం ఈ ) వ్యాపారస్తులకు సబ్సిడీ పై ఆర్థిక సహాయం అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామిక వేత్తలకు తమ బిజినెస్ అభివృద్దిని వేగవంతం చేసుకొని వ్యక్తిగతంగా తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సంరద్భంగా వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని మహిళా వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ అండ్ డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ అండ్ మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుందని అన్నారు. అనంతరం ఈ ప్రాథమిక శిక్షణలో, ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి సభ్యుల వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.ఓ సాంబశివరావు, పీడీ మెప్మ విజయ లక్ష్మి, వీ హబ్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సాయిరామ్, జిల్లా స్వయం సహాక సంఘాల అధ్యక్షులు అజయ లక్ష్మి, డిఆర్పి డివిస్. అమర్సింగ్ , జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర అధికారులు తదితరులు, వీ హబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కీసర సీఐని మర్యాదపూర్వకంగా
## కలిసిన మాజీ చైర్మన్, కౌన్సిలర్లు



**కీసర, జూలై 31, (నినాదం) :** మేడ్చల్ జిల్లా, కీసర కీసర పోలీస్ స్టేషన్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఆంజనేయులుని నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

**బండారి లక్ష్మారెడ్డి**



**నాచారం, జులై 31 ( నినాదం న్యూస్ ) :** కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ లో గురువారం జరిగిన కాలనీ సంక్షేమ సంఘం భవన నిర్మాణ భూమి పూజ కార్యక్ర మంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యే లా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. శ్రీ సాయి కృష్ణ ఎంక్లేవ్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి, వీణా, దేవి గీత తదితరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, గంప కృష్ణ, బి.వి. నరసింహారెడ్డి, ఎస్ ఏ రహీం, తాళ్ల వెంకటేష్ గౌడ్, జై కృష్ణ, సంపత్, ప్రసాద్ రెడ్డి, చల్ల వెంకటేశ్, శేఖర్ నాయక్, బాలాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌లో లంబాడీలకు గుర్తింపు లేదు : దశరథ్ నాయక్



**మహేశ్వరం, జులై 31( నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం లో లంబాడీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఒక్క లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వలేదని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ మండిపడ్డారు. లంబాడీలకు జరిగిన అన్యాయం గురించి లంబాడి విద్యార్థి సంఘాలు గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చాయి. ఈ సందర్భంలో ముందస్తుగా ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్ తో పాటు పలువురు నాయకులను కడ్తాల్ పోలీసులు అరెస్టు చేశారు. మాయ మాటలు చెప్పి లంబాడీల ఓట్లను దండుకున్న రేవంత్ రెడ్డి సర్కార్ లంబాడీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లంబాడీలకు ప్రత్యేక గుర్తింపు ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి కావాలని లంబాడీలకు అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. త్వరలోనే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లంబాడీలు రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. అరెస్టు అయిన వారిలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు పాండు నాయక్ శీను నాయక్ మోతిలాల్ నాయక్ కిషన్ నాయక్ చందర్ నాయక్ కిషన్ నాయక్ భిక్య నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేసులు కొట్టివేతతో
# నాయకుల హర్షం



**కొడంగల్ జులై31 (నినాదం) :** కొడంగల్ లో గతంలో జరిగిన కందుల దొంగతనం పై ధర్నా చేసిన కాంగ్రెస్ నాయకులపై గత ప్రభుత్వం కేసులు నమోదు చేయగా, అట్టి కేసులను గురువారం కొడంగల్ కోర్టు కొట్టి వేయడం తో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కందుల దొంగలకు శిక్షపడాలని తాము శాంతి యుతంగా ధర్నా చేస్తే ఆనాటి ప్రభుత్వం తమపై అక్రమంగా కేసులు నమోదు చేయించారనీ,నేడు కోర్టు కేసును కొట్టివేయడం జరిగిందని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం. కృష్ణంరాజు,నాయకులు యూసుఫ్, ప్రశాంత్,ఆనంద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, వెంకట్రాములు గౌడ్, సత్యపాల్, జయకృష్ణ, శంకర్ నాయక్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ సైడ్ రోడ్లకు వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

**దమ్మాయిగూడ కమిషనర్ కు వినతి పత్రం సమర్పణ**
**అహ్మద్ గూడ ప్రెస్ క్లబ్ సభ్యులు**



**జవహర్‌నగర్/ దమ్మాయిగూడ, జూలై31 (నినాదం):** అసలే వర్షాకాలం ఆపై చిమ్మ చీకటి తేలు పాములు మొదలగు సరిసృపాలు సంచరించే కాలం ఇది. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సైడ్ రోడ్డు వద్ద అహ్మద్ కూడా డబుల్ బెడ్ రూమ్ కాలనీలకు వెళ్లే రహదారుల పరిస్థితి. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ కూడా డబుల్ బెడ్ రూమ్ కాలనీకి వెళ్లాలంటే జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సైడ్ రోడ్డు ఒక్కటే దగ్గరి మార్గం. ఈ మార్గం గుండా ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతం అడవి ప్రాంతానికి సమీపంలో ఉండడం వల్ల రాత్రి సమయంలో అక్రమ కార్యక్రమాలు అసాంఘిక శక్తులకు అడ్డగా మారిందని అహ్మద్ కూడా డబల్ బెడ్ రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సైడ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్లు లేకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని ఈ ప్రాంతంలో స్ట్రీట్ లైట్లు, సీసీ కెమెరాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. వినతి పత్రాన్ని స్వీకరించిన కమిషనర్ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహాగర్జనకు తరలిరండి

**కొల్లి నాగేశ్వరరావు**



**కొడంగల్, జులై 31 (నినాదం) :** ఆగష్టు 2 న కొడంగల్ పట్టణంలోని కెఎస్ వి ఫంక్షన్ హాలులో జరిగే మహా గర్జన సభకు ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నారని, నియోజకవర్గ పరిధిలోని వితంతువులు, వికలాంగులు, ఫించన్ దారులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. ప్రచారానికి సంబంధించిన రథాలను గురువారం కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో జెండా ఊపి ప్రారంభించారు. అందెరాంబాబు మాదిగ, మున్నంగి నాగరాజు మాదిగ, సొట్ట నరేంద్ర మాదిగ, బొర్రా భిక్షపతి, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆశయానికి అనుగుణంగానే ప్రభుత్వ పాలన

**పేదల సొంతంటి కలను నెరవేర్చడమే ధ్యేయం**
**21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్**
**హాజరైన కమిషనర్, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్**





**జవహర్ నగర్ జులై 31 (నినాదం ):** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్రంలో ఇందిరమ్మ ఆశయానికి అనుగుణంగానే ప్రభుత్వ పాలన సాగుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21 వ డివిజన్లో మున్సిపల్ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో గుండె యాదమ్మ, వసంత, రఘు అనే ముగ్గురు లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తదితరులు హాజరై కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్పొరేషన్ లో ఇందిరమ్మ ఇండ్లతో ప్రతి పేదవానికి సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని రేవంత్ పాలనలో రాష్ట్రం తో పాటు మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. జవహర్ నగర్ లో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని అర్హులైన ప్రతివారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. 21వ డివిజన్ ప్రజలకు కనీస అవసరాలైన మంచినీరు, డ్రైనేజీ ,రోడ్లు, వీధిదీపాల సౌకర్యాలు కల్పించి ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, మిట్టు, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొడంగల్, జులై 31 (నినాదం) :** నేడు కొడంగల్ పట్టణంలో విద్యుత్ పనులు కొనసాగుతున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏడిఇ అర్జున్ కుమార్, ఏఈ ప్రవీణ్ కుమార్ లు తెలిపారు. కొడంగల్ పట్టణంలోని నూతన 11 కెవి లైన్ పనులు కొనసాగుతున్న కారణంగా ఉడిమేశ్వరం, అప్పాయిపల్లి, మిషన్ భగీరథ, కొడంగల్ పట్టణం, పర్సాపూర్, గుడ్లకుంట,పాతకొడంగల్, కొండారెడ్డి పల్లి గ్రామాలకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. రైతులు సహకరించవలసిందిగా కోరారు.

## వరద కాలువ నిర్మాణం చేయాలని
# ఆమరణ నిరాహార దీక్ష..



**జమ్మికుంట, జులై 31 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద ముప్పుకు గురికాకుండా కాపాడాలంటూ కాలనీకి చెందిన మాజీ వార్డు సభ్యులు తూడి రవి చందర్ గురువారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత కొద్ది సంవత్సరాలుగా వర్షాలు భారీగా పడినప్పుడు లోతట్టు ప్రాంతంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీకి పైభాగం నుండి నీరు రావడంతో పూర్తిగా మునిగిపోయి లక్షలాది రూపాయలను నష్టపోవడమే కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు కేవలం ముప్పుకు గురైనప్పుడు మాత్రమే వచ్చి వరద కాలువ నిర్మాణం చేపడతామని హామీలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాలనీకి చెందిన రవి చందర్ వరద కాలువ నిర్మాణం చేపట్టడంతో పాటు అక్రమంగా కట్టడాలు నిర్మించడం వల్లనే కాలువ నిర్మాణంలో జాప్యం జరుగుతుందని వెంటనే అధికారులు స్పందించి తక్షణ చర్య తీసుకోవాలంటూ దీక్షను చేప ట్టారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తన సిబ్బందితో దీక్షా స్థలానికి పంపించి వరద కాలువ నిర్మాణానికి కావలసిన చర్యలు చేపట్టడంతో పాటు అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో దీక్షను విరమింప చేశారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



**జమ్మికుంట, జూలై 31 (నినాదం) :** ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాజి చిరంజీవి లత దంపతుల కుమారుడు శ్రీహాన్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గం టీఆర్ఎస్ నేతలు. శ్రీహాన్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణంలోని వర్తక సంఘం కళ్యాణమండపం లో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పింగళి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ నియోజకవర్గం టీఆర్ఎస్ యూత్ నాయకులు జెకె మైనార్టీ నాయకులు జానీ నాయకులు జోడు కుమార్ దెబ్బేట రాజు బిజెపి నాయకులు కొమ్ము అశోక్ ఎర్ర వెంకటేష్ విద్యార్థి సంఘం నాయకవెంకటేష్ వెంకటేష్ తో పాటు పలువు రు పాల్గొన్నారు.

## ఐవీఎఫ్ కేంద్రాల్లో
# జిల్లా వైద్యాధికారి తనిఖీలు



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ స్పెషల్ డ్రైవ్ టీం సభ్యులతో కలిసి గురువారం కరీంనగర్ పట్టణంలోని ఐవిఎఫ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో భగంగా ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ కేంద్రాలలోని అల్ట్రా సౌండ్ యంత్రాల పనితీరు వారు నిర్వహించే రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డ్స్ తనిఖీ చేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టము 1994,1996 నిబంధనలు, మెడికల్ టర్మినేషన్ ప్రెగ్నెన్సీ చట్టం, అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నిక్స్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారము చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తనిఖీ సమయంలో ప్రత్యేక వైద్య నిపుణులైన డాక్టర్లు, కౌన్సిలర్స్, డైరెక్టర్స్ ల ఒరిజినల్ సర్టిఫికెట్స్, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను వెరిఫై చేసారు. ఏఆర్టి ఎక్విప్మెంట్ మైక్రోస్కోప్స్ , క్రయో ఫ్రిజర్వేషన్ పరికరాలు, అండాల ఆస్పిరేషన్ పంప్స్, అనెస్తీసియా రీసె స్టేషన్స్ ట్రాలీలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయన్నారు. అనంతరం తీగలగుట్టపల్లి బస్తీ దావఖానను సందర్శించి అందులో పలు రికార్డులు అవుట్ పేషెంట్ రిజిస్టర్, రక్తపోటు, షుగర్ వ్యాధి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సీజన్లో వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, జ్వరపీడితులను గుర్తించి వెంటనే చికిత్స చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సనజవేరియా, సఖి కన్సల్టెంట్ లక్ష్మి, ఎన్జీవో పద్మపాని, పోలీస్ అధికారి విజయమణి, డాటా ఎంట్రీ రమేష్, సూపర్వైజర్ సయ్యద్ సాబీర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ సస్పెన్షన్

**గంగాధర సీడీపీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేసినా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో (నినాదం) :** విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అంగన్వాడీ టీచర్, సూపర్వైజర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. గంగాధర సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీస్ ఇచ్చారు. బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చొప్పదండి మండలం రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా నిరుప యో గంగా ఉన్న అంగన్వాడీ కేంద్రం గదిలో ఆట వస్తువులు ఉంచి తాళం వేయడం, పిల్లలు ఉపయోగించే వాష్ రూములకు తాళం వేసి ఉంచడం, పిల్లల హాజరు తక్కువగా నమోదవడం, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి కారణాలవల్ల రుక్మాపూర్ అంగన్వాడి టీచర్ వి. స్వరూపను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారి చేశారు . సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించాల్సిన సూపర్వైజర్ కే.శశికుమారిని విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం కారణంగా సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షణ లోపం కారణంగా గంగాధర ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నర్సింగారాణికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అంగన్వాడి సెంటర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే, సంబంధిత అంగన్వాడీ టీచర్లు, పర్యవేక్షకులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# డబుల్ బెడ్రూం పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి**
**పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి**
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సౌకర్యాలు అన్నీ కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం ఇల్లంతకుంట మండల కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా జవ్వాజి అనిల్**



**జమ్మికుంట, జులై 31 (నినాదం):** ఇల్లంతకుంట మండల తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ని జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఇల్లంతకుంట మండల అధ్యక్షుడిగా జవ్వా జి అనిల్ ప్రధాన కార్యదర్శిగా తిప్పరపోయిన శ్రీకాంత్ ను ఎందుకు ఉన్నట్లు రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాల రైతంగం ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కార దిశగా నిరంతరం పోరాటం చేసే విధంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అని అన్నారు. మండల అధ్య క్షులు గా జవాజి అనిల్, ప్రధాన కార్యదర్శిగా తిప్పరపోయిన శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా చింతల కౌశిక్, ఉపాధ్యక్షులుగా ఉజ్జోతుల రవి, కుమార్, రమేష్, కమిటీ సభ్యులుగా వెంకటేశ్వర్లు, తిరుపతి, ప్రశాంత్, సురేష్, రాజు, ఓదెలు, వీరిని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగినది. ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజనీర్



**జగిత్యాల ప్రతినిధి, జులై 30: ( నినాదం) :** జగిత్యాల జిల్లా లో మరో అవినీతి ఇంజనీర్ ఏసీబీ వలకు చిక్కాడు. పంచాయతీరాజ్ శాఖలో విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేస్తున్న అనిల్ కుమార్ ను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కథనం ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన వెంకటేశం అనే కాంట్రాక్టర్ గతంలో తాను చేసిన వివిధ పనులకు చెందిన క్వాలిటీ కంట్రోల్ క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు అనిల్ కుమార్ డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. 23 లక్షల పైబడిన బిల్లులకు చెందిన క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చేందుకు 18 వేలు డిమాండ్ చేసినట్లు, చివరకు పదివేలకు ఒప్పందం కుదుర్చుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం 3 వేల రూపాయలు ఇచ్చిన బాధితుడు ఆ తర్వాత ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ క్రమంలో బుధవారం మరో 7 వేల రూపాయలు అందిస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు.

## చికిత్స పొందుతూ గర్భిణీ మృతి

**జమ్మికుంట, జులై 31 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని శాలవాడకు చెందిన బంకుల జ్యోతి(33) అనే వివాహిత మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. జ్యోతి ప్రస్తు తం 8 నెలల గర్భంతో ఉన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా మెరుగైన వైద్య చికిత్స కొరకు వరంగల్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు మృతురాలి తల్లి లక్ష్మీ ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఎస్సారెస్పీ నీటితో చెరువులు నింపండి

**మంత్రి ఉత్తమ్ ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్**



**జగిత్యాల, జులై 29( నినాదం ):** కురుస్తున్న భారీ వర్షాలతో ఎస్సారెస్పి ప్రాజెక్టు లోకి భారీగా నీరు చేరిందని ఈ నీటితో మొదటగా చెరువులు నింపాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. మంగళవారం హైదరాబాద్ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జగిత్యాల రైతన్నలపై ఆలోచన చేసి మంత్రి కి వినతి పత్రం అందించారు. వర్షాల తో ఇప్పటికే ఎస్సారెస్పిలోకి 93 టి ఎంసిల నీరు చేరిందన్నారు. ప్రస్తుతం లక్ష్య క్యూసెక్కుల స్థిర ఇన్ ఫ్లో ఉందని మరో 40 టి.ఎమ్.సి ల నీరు ఎస్సారెస్పి లోకి రానున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎస్సారెస్పి లోకి 38 టి. ఎమ్. సిల నీరు చేరగానే పంట పొలాలకు, సాగు అవసరాలకు నీరు విడిచేవారని పేర్కొన్నారు. ఈ సారి ఆలా కాకుండా ముందుగా కాకతీయ కాలువ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా చెరువులు నింపాలని కోరారు. ప్రస్తుతం చెరువులు ఎండిపోయి ఉన్నాయని మొదలె చెరువులను నింపితే భూ గర్భ జలాలు పెరుగుతాయని ఎమ్మెల్యే కోరారు. జగిత్యాల జిల్లా రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకొని కాకతీయ కాలువల డిస్ట్రిబ్యూటర్ల ద్వారా చెరువులను నింపేలా జిల్లా కలెక్టర్ కు, ప్రాజెక్టు అధికారులకు తక్షణమే ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మంత్రికి ఇచ్చిన వినతిపత్రం లో కోరారు.

# మామిడాల పల్లిలో కుక్కల బెడద

**వీధి కుక్కల నుండి కాపాడాలని ఎంపీఓకు వినతి**



**జమ్మికుంట, జులై 31 (నినాదం) :** వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటి దాడిలో ఇప్పటికే చాలామంది గాయపడ్డారని తక్షణమే వాటిని గ్రామం నుండి పంపించే ప్రయత్నం చేసి గ్రామస్తులను కాపాడాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్ మండల ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ, మామిడాల పల్లి గ్రామంలో రోడ్డుపై ప్రజలు తిరగాలంటే భయపడి పోతున్నారని పక్క గ్రామంలో ఉన్న కుక్కలను సైతం మామిడాల పల్లి గ్రామంలో వదిలిపెట్టి పోయారని వీధి కుక్కల దాడిలో వృద్ధులు పిల్లలకు గాయాలకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి ఆ కుక్కల నుండి గ్రామ ప్రజలను కాపాడాలని ఎంపీ ఓ కు వినతి పత్రం అందించడం జరిగిందని మహేష్ పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కన్నా ముందుగానే అధికారులు స్పందించి కుక్కలను గ్రామం నుండి తరలించే విధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం



**జమ్మికుంట, జూలై 31 (నినాదం) :** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య ను స్థానిక అఖిలపక్ష నాయకులు ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పొనగంటి మల్లయ్య ను టీఆర్ఎస్ వి హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆలేటి శ్రీరామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మృదుస్వభావి స్నేహశీలి పొన్నగంటి మల్లయ్య మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని వారి సేవలు జమ్మికుంట లోనే కాకుండా రాష్ట్రస్థాయిలో అందించి మంచి పేరు తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ, అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మల్లయ్య భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ, తనపై అభిమానంతో పార్టీలకు అతీతంగా సన్మానం చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన మున్నూరు కాపు సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతకాల ప్రవీణ్ కౌశిక్ నాగరాజు వినోద్ కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు గెల్లురాజు యాదవ్ సతీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ముగిసిన
## శ్రావణమాస సప్తహ ఉత్సవాలు



**మల్యాల, జులై 31 (నినాదం):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి సన్నిధిలో శ్రావణమాస సప్తహ ఉత్సవాలు నేటితో ముగిసాయి .పవిత్రమైన శ్రావణమాసం పురస్కరించుకొని ఏడు రోజులపాటు కొనసాగిన ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఆంజనేయ స్వామికి ఫల పంచామృత అభిషేకం ,సహస్రనామార్చన ,పట్టు వస్త్రాలంకరణ చేసి అమ్మవారి సన్నిధిలో ఉదయం అభిషేకం ,కుంకుమార్చన, సాయంకాలం వివిధ వాహనంలా పైన స్వామివారిని సేవపై విహరించారు. చివరి రోజున గురువారం స్వామివారికి అష్టోత్తర కలిశాభిషేక దీపాలంకరణ వంటి కార్యక్రమాలు చేపట్టారు .ఈ సందర్భంగా కార్యనిర్వహణ అధికారి టి శ్రీకాంత్ రావు ,ఆలయ పర్యవేకకులు డి సునీల్ కుమార్ ,ఎన్ చంద్రశేఖర్ ,జి హరిహరనాథ్, దేవాలయ ఇన్స్పెక్టర్ బి ఉమామహేశ్వర రావు, అర్చకులు, వేద పారాయణ దారులు, సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు ఎరువుల సమస్య రాకుండా చూడాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో (నినాదం):** రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఏవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ లు చేస్తూ..ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు. ఎరువులు నిల్వ చేసే గోదా ములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు.

**ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి..**

జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆసుపత్రులలో మందులు అందుబాటులో ఉంచుకోవాలి**
**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల ప్రతినిధి, జులై 31 ( నినాదం) :** ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. గురువారం జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తనిఖీ చేశారు. అక్కడి సిబ్బందిని ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్రాంతంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేయించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులుపై అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గురించి కలెక్టర్ నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కన్నడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టాదారుల వివరాల ఎంక్వయిరీని పారదర్శకంగా చేపట్టాలి

**జగిత్యాల జిల్లాలోని కోమన్ పల్లి**
**పైలెట్ గ్రామ సర్వే సత్వరమే పూర్తిచేయాలి**
**రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి..**
**రాష్ట్ర సీసీఎల్ఏ.. కమిషనర్ లోకేష్ కుమార్**
**సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు**



**జగిత్యాల ప్రతినిధి, జులై 31( నినాదం) :** రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలను, పహానీలోని వివరాలతో చేపట్టే ఎంక్వయిరీ పారదర్శకంగా చేయాలని రాష్ట్ర సిసిఎల్ఏ.. కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే, సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీ-సర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఏ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), బి ఎస్ లత, ఆర్డీవో మధుసూదన్, ఏ.డి.ఎస్ అండ్ ఎల్. ఆర్.ఎస్ బీర్పూర్ తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. బీర్పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలను, పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి రెండు రోజుల్లో రిపోర్ట్ అందజేయాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ, సర్వే సిబ్బందికి క్షేత్ర స్థాయికి వెళ్లి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం %ఖ%ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని.. ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## డీపీఆర్ఓ రమేష్ సేవలు మరువలేనివి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 31 ( నినాదం) :** డి పి ఆర్ ఓ రమేష్ కుమార్ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవి విరమణ సమావేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .జిల్లా మంత్రుల కార్యక్ర మాలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులను సమన్వ యం చేయడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. అదేవిధంగా డిపిఆర్ఓ రమేష్ మాట్లాడుతూ తాను 1996లో ఐఎన్ పి ఆర్ విధులలో చేరానని కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, భూపాలపల్లి, జిల్లాలలో విధులు నిర్వహించి సూర్యాపేటకు 2022లో అదనపు పౌర సంబంధాల అధికారిగా విధులలో చేరానని తెలిపారు . జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ల పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్ సహాయ సంచాలకుల వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## బాబా ఆలయంలో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు



**చింతపల్లి, జూలై 31( నినాదం) :** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, ఏవి రెడ్డి, మాస భాస్కర్, మాజీ సర్పంచులు అంగిరేకుల గోవర్ధన్, ఉజ్జిని హేమలత నరేందర్ రావు, ఆ పార్టీ నాయకులు నాగమళ్ళ యాదగిరి, జక్కుల శేఖర్ ప్రకాష్, కంబాలపల్లి సైదులు తదితరులు పాలుగోన్నారు.

## మిషన్ భగీరథ అసంపూర్తి పనులతో ప్రజలకు ఇబ్బందులు




**నర్సంపేట, జులై 31(నినాదం):** నర్సంపేట పట్టణంలో మిషన్ భగీర థ అసంపూర్తి పనులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని 21 వార్డ్ చింతల నరేందర్ ఇంటి దగ్గర గత పాలకులు చేసిన నిర్లక్ష్యం పనులతో కొంత కాలం క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ తీసి వదిలేశారు. దీంతో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్య స్తాంగా మారింది. నిత్యం విద్యార్థులు తిరిగే రోడ్డు ని చాలా ప్రమాదంగా మార్చారు. దీనిని బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్ లు శుక్రవారం రోజు మున్సిపాలిటీ కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కమీషనర్ వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్య ఉన్న ప్రాంతాన్ని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ ,సంబంధిత అధికారులను వెంటనే పంపించి ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

## గుండేడు ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రం సేవలపై సంతృప్తి



కమలాపూర్ జులై 31 (నినాదం న్యూస్) జాతీయస్థాయి నాణ్యత ప్రమాణాల గుర్తింపు సర్టిఫికెట్ కోసం గురువారం ఢిల్లీ నుండి జాతీయ స్థాయి కమిటీ సభ్యులు డాక్టర్ రుపాలి రామ్, డాక్టర్ జాతీయ సయ్యద్, లు గుండేడు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం వైద్యులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు, రోగులకు,అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.వర్చువల్ గా ఆరోగ్య కేంద్రంలో ఉన్న సౌకర్యాలు పరిశీలించారు.ఏ ఎన్ సి, పి ఎన్ సి,ఇమ్యునైజేషన్ ,నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ ,అందిస్తున్న పలు రకాల సేవల గురించి తెలుసు కొని సంతృప్తిని వ్యక్తం చేసారని తెలిపారు.ఈ సమావేశంలో వర్చువల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య జాతీయ స్థాయి కమిటీ సభ్యుల పలు విషయాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ సాగర్, అఖిల్, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా పద్మశ్రీ,పల్లె దవాఖాన వైద్యాధికారి డా సంయుక్త, ఆర్బీఎస్కే కె వైద్యాధికారులు డా కవిత,డా దుర్గ ప్రసాద్ ,డిపిఒ రుకుముద్దీన్, రవీందర్, హెల్త్ సూపర్వైజర్ కనకలక్ష్మి, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, ఏంటి చంద్రమౌళి, జనార్దన్, హెల్త్ అసిస్టెంట్ ప్రభాకర్, ఫార్మసిస్ట్ సదరక, ఏఎన్ఎంలు అరుణ, సరస్వతి, ఆశ కార్యకర్తలు సంధ్య, సరిత, కృష్ణవేణి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలి



**కమలాపూర్ జులై 31 (నినాదం న్యూస్)** పాడై పోయిన వస్తువులు ఉపయోగించకుండా నాణ్యమైన వస్తువులు వాడి విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని మండల అభివృద్ధి అధికారి గుండె బాబు తెలిపారు. మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ను గురువారం ఎంపీడీఓ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఉల్లిగడ్డలు పాడైపోయి ఉండటంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని వెంటనే తొలగించి, కొత్తవి కొనుగోలు చేయాలని వార్డెన్ కు సూచించారు.అదేవిధంగా వసతి గృహంలోని గదులు పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, వర్షాకాలంలో వసతి గృహం పరిసరాలలో ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. హాస్టల్ ఆవరణలో చెత్తను తొలగించాలని, విద్యార్థులకు వాలీబాల్, షటిల్ వంటి ఆటల కోసం కోర్టులు ఏర్పాటు చేయాలని .వసతి గృహం పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతగా ఉండాలన్నారు. కాలం చెల్లిన వంట సామాగ్రి,వస్తువులు వాడరాదని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నిల్వచేసిన భోజనం కాకుండా ఎప్పటికప్పుడు తాజా భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ కట్టయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పురస్కారం అందుకున్న
## గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ సుబ్బారావు




**వరంగల్ జూలై 31 (నినాదం న్యూస్ ) :** సామాజిక విద్య సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ ను వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు స్వీకరించారు. విద్యతో వెలుగు నింపుతూ తమ పాఠశాలలో చదువుతూ తల్లిదండ్రులను కోల్పోయి న పేద, ఆర్థికంగా వెనకబడిన విద్యార్థులకు పదవ తరగతి వరకు ఉచితంగా నాణ్యమైన విద్యను అంది స్తున్న గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు కు కేంద్ర ప్రభుత్వ గౌరవ డాక్టరేట్ పురస్కారంతో సత్కరించింది. సామాజిక విద్య సేవ విభాగంలో గౌరవ డాక్టరేట్ ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రొఫెసర్ జగదీష్ ముఖి జీ అస్సాం, నాగాలాండ్ మరియు మిజోరం రాష్ట్రాల మాజీ గవర్నర్ చిరాగ్ పాశ్వాన్ జీ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి మీనాక్షి లేఖి జీ, మాజీ విదేశాంగ సహాయ మంత్రి, చందన్ కుమార్ చౌదరి జీ , ఢిల్లీ శాసనసభ సభ్యుడు నుస్రత్ భారుచా భారతీయ బాలీవుడ్ నటి నవాబ్ నజాఫ్ అలీ ఖాన్ , హైదరాబాద్‌లోని నిజాం కుటుంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెనిజులా, మాల్దీవులు, ఇరాక్, రువాండా పాల్గొన్నారు.

## వరద ప్రవాహానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**హుజూర్ నగర్, జూలై 31 (నినాదం):** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్న కృష్ణా పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక...నాగార్జునసాగర్ నీటిపారుదల ప్రాజెక్టు డ్యాం గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహ వరద అతివేగంతో దిగువ ప్రాంతానికి రావడం జరుగుతుంది సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గంలో పాలకీడు మండలం, మఠంపల్లి మండలం, మరియు చింతలపాలెం మండలంలో ఉన్న కృష్ణ నది ఆనుకొని ఉన్న గ్రామాలు వెంటనే అప్రమత్తమై సురక్షిత ప్రాంతంలో ఉండాలి... పశువులు మేపటం కోసం, వ్యవసాయ మోటార్లు కోసం, చేపల వేట కోసం మరియు నీటి మీద ఎలాంటి రవాణా చేయడానికి కృష్ణా నది దగ్గరకు వెళ్లేందుకు ప్ర య త్నిం చ వ ద్దు .... అధికారుల సహకారం సూచనల మేరకు ఎప్పటికప్పుడు స్పందించాలి. ఈ మేరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పోలీసు అత్యవసర సేవా విభాగం 100 డైల్ ను వినియోగించుకోవాలి అని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు తెలియజేశారు.

## ఆస్పత్రి విభాగాల్లో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తాం



**నల్లగొండ ప్రతినిధి జులై 31 ( నినాదం)**నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజిషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి సమావేశానికి హాజరయ్యారు.

# విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**

**ఆయుష్మాన్ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు**



**భూపాలపల్లి, జూలై 31 (నినాదం):** విద్యార్థులకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు.

**ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం పరిశీలన**

గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీలను పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడే సమావేశం నిర్వహించి ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఆస్పత్రిలో సరిపడా మందులు నిల్వ ఉంచుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. జ్వరం ప్రబలిన ప్రాంతాలల్లో వైద్య క్యాంపు లు నిర్వహిస్తూ వ్యాధుల ను అరికట్టాలని తెలిపారు. ప్రబలిన వ్యాధులపై అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా వివిధ గ్రామాలలోని పాఠశాలలు, గురుకుల పాఠశాలలో విద్యార్థులను పరీక్షించి ప్రతి విద్యార్థి ఆధార్ కార్డు నెంబర్ ఆధారంగా విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం జడ్.పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాల ఆవరణ మొత్తం పరిశీలించారు. పాఠశాలలో బోధనా విధానాన్ని, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. తదనంతరం పాఠశాల ఆవరణలోనే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సదుపాయం లేదని వారు తెలుపగా వెంటనే జిల్లా విద్యుత్ శాఖ అధికారికి ఫోన్ చేసి అంగన్వాడి కేంద్రానికి విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం నిర్మాణంలో ఉన్న గాజుల స్వాతికి చెందిన ఇందిరమ్మ ఇల్లు ను పరిశీలించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేయాలని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, డా. ప్రమోద్ కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎం.పి.ఓ నాగరాజు ప్రధానోపాధ్యాయులు మంజుల, రాజు, పంచాయతీ సెక్రెటరీ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులతో కలిసి సాధారణ వ్యక్తిలా భోజనం...**

నేను మీలాగే అని విద్యార్థులతో ముచ్చటిస్తూ భూపాలపల్లి మండలం అజాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని భోజనానికి ముందు ప్రార్థనలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి తినటమే కాక, భోజనానికి ముందు వారు చేసే ప్రార్థనలో కూడా కలెక్టర్ పాల్గొనడం ప్రత్యేకత సంతరించుకుంది.పిల్లలతో కలిసి ఉండటం తనకు ఎంతో ఆనందంగా ఉందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతిపై ఆసక్తిగా ప్రశ్నలు వేసి, వారికి మార్గదర్శకంగా మౌలిక సదుపాయాల మెరుగుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు

**ముర్రుపాలు అతి ముఖ్యమైనవి**

**శిశువులకు 6నెలల వరకు**

**తల్లి పాలే శ్రేష్టం**

**తల్లి బిడ్డలకు రక్షణ కవచాలు పాలు**



**కమలాపూర్ జులై 31 (నినాదం న్యూస్)** తల్లి పాలు బిడ్డలకు వరం.అమ్మ పాలు అమృతం తో సమానం అని పిల్ల ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఎంతోగానో ఉపయోగ పడతాయని మన పెద్దలు చెప్తుంటారు. అయితే నేటికీ కొందరు తల్లులకు .తల్లి పాల ప్రాముఖ్యత గురించి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆగస్టు 1నుండి 8వ తేదీ వరకు వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తల్లి పాలు శిశువుల ఎదుగుదలకు అవసర మైన పోషకాలను అందిస్తూ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఉపయోగపడతా యని,శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా రోగ నిరోధక శక్తిని పెంచడానికి,ఎన్ని సంవత్సరాల వరకు పాలు పట్టాలి, రోజుకు ఎన్నిసార్లు పాలు పట్టాలి అనే విషయాలపై శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తారు.

**ముర్రుపాలు అంటే...**

బిడ్డ పుట్టిన మొదటి అరగంట లోపే తల్లులకు వచ్చే పాలను ముర్రు పాలు అంటారు. ఈ పాలు శిశువుకు తప్పనిసరిగా పట్టించాలి. వీటివల్ల శిశువుకు రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటుగా సమతు ల్యమైన ఆహారం అందుతుంది. అదేవిదంగా ఈ పాలలో ఏ విటమిన్, మాంస కృత్తులు అధికంగా ఉంటాయి.శిశువుకు తల్లిపాలు సులువుగా జీర్ణమవుతాయి. శిశువు పుట్టిన గంట నుండి ఆరు నెల వరకు తల్లి పాలు తప్ప ఎలాంటి ఆహారం అందించ కూడదు. ఈ తల్లిపాలు పరిశుభ్రంగా ఎలాంటి క్రిములు లేకుండా ఉంటాయి. ఈ పాలు చర్మ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధులు,రాకుండా కాపాడుతాయి. ప్రతి రోజు బిడ్డ కు 8 నుండి10 సార్లు బిడ్డకు 6 నెల వరకు పాలు పట్టాలి.

**తల్లి బిడ్డలకు రక్షణ కవచాలు...**

ఆరు నెలల వరకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయి. మాంసం కృత్తులు, ప్రోటీన్స్, విట మిన్స్, అందుతాయి.క్యాల్షియం నిల్వలు పెరుగు తాయి. మెదడు వికాసానికి తోడ్పడతాయి. అదేవిధంగా తల్లులు తమ శిశువులకు పాలు ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఊబకాయం రాకుండా ఉంటారు. రొమ్ము గర్భసంచి క్యాన్సర్ లు రాకుండా ఉంటారు. ఎముకల బలహీనత నుండి రక్షణ కలుగుతుంది. అందుకే గర్భిణీలు, బాలింతలు, పుట్టిన బిడ్డలకు తప్పకుండా పాలు ఇవ్వాలి.నేటి నుండి జరిగే తల్లి పాల వరోత్సవాల లో బాగంగా మండలంలోని 23 గ్రామ పంచాయతీ లలో ఉన్న 54 అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయిన 278 మంది గర్భిణీ స్త్రీలకు,248 మంది బాలింతలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## పగడి పుల్లయ్య పదవీ విరమణలో పాల్గొన్న బీసీ నాయకులు



**మిర్యాలగూడ జూలై 31 ( నినాదం):** పగిడి పుల్లయ్య వెంకటమ్మ లైన్ మెన్ ను విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున విద్యుత్ బిసి సంఘం గురువారం మిర్యాల గూడ డివిజన్ అధ్యక్షుడు బచ్చు రామచందర్ అధ్యక్షతన పదవీ విరమణ ఫంక్షన్ మిర్యాల గూడ డివిజన్ ఆఫీసులో జరిపించడం జరిగి నది పదవి విరమణ కు ముఖ్య అతిథులుగా ఎం శ్రీనివాస చారి, ఏడిఈ కోడిరెక్క రవికుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, టౌన్ టు ఏఈ రవీందర్ రెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నల్గొండ జిల్లా అధ్యక్షులు వై వి గిరి మాట్లాడుతూ పదవి విరమణ ఫంక్షన్‌కు 1104 యూనియన్, 327 యూనియన్, టి ఆర్ వి కె ఎస్ యూనియన్, ఎస్సీ ఎస్టీ సంఘా లు, మైనార్టీ, ఓసి అసోసియేషన్, అధికారులు ఉద్యోగులు మహిళా ఉద్యోగులు కార్మికులు కుటుంబ సభ్యులు పాల్గొని ఘనంగా సన్మానించారు పుల్లయ్య లైన్మెన్ వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఈ సంస్థలో ఒక భాగమై మీ జ్ఞానాన్ని మీ అనుభవాన్ని తోటి వారితో కలిసి పంచుకున్నందుకు మన సంస్థకు మీ ఎనలేని కృషికి మీ సేవకి ధన్యవాదాలు తెలియజేస్తూ వృత్తిలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించి పలువురి మన్ననలు పొందిన మీరు పదవి విరమణ చెందుతున్న సందర్భంగా మన విద్యుత్తు బీసీ అసోసియేషన్ తరపున పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమైన అనుభవాన్ని ఇచ్చారు పదవి విరమణ జీవితం సంతోషంగా ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నాము . కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, చంద్రశేఖర్, గంజి పాండురంగ, హరికిషన్, కొండల్, పగిడి పుల్లయ్య వారి కూతుర్లు కుమారుడు అల్లుళ్ళు వినయ, అనుష, నవీన్, మురళి, హరి, షఫీ, తోట వెంకటేశ్వర్లు, కొండల్ నాయక్, రిజ్వాన్, సైదులు, కృష్ణారెడ్డి, అశోక్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జులై 31 (నినాదం న్యూస్) :** కీర్తిశేషులు బుడపురి నరసింహారావు, యశోదమ్మ జ్ఞాపకార్థం పడిదల మాధవరావు కుమారులు స్వాతి ,శ్రవణ్ గురువారం నూతనకల్ మండలం అలుగునూరు పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య మాట్లాడుతూ దాతల సహకారం మరువలేనిదని గుర్తింపు కార్డులు అందజేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకపోవాలి

**టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ కమిటీని అభినందించిన ఎమ్మెల్యే**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని సన్మానించిన టీడబ్ల్యూ జేఎఫ్ పట్టణ కమిటీ**



**వనపర్తి ప్రతినిధి, జులై 31(నినాదం)** టీడబ్ల్యూ జేఎఫ్ వనపర్తి పట్టణ నూతన కమిటీని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అభినందించారు. వనపర్తి పట్టణ టీడబ్ల్యూ జేఎఫ్ నూతన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాస గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కు వనపర్తి పట్టణ అధ్యక్షుడు కడమంచి శేఖర్, ప్రధాన కార్యదర్శి దుప్పల్లి సురేష్ పూల మొక్క అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకపోవాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండి జర్నలిస్టులు తమ వృత్తిని కొనసాగించాల న్నారు. మంచి, చెడును గుర్తించి ప్రజలను మెల్కోపే వార్తలు రాయాలన్నారు. ఈ సమాజంలో ప్రధాన భూమిక పోషించేవి పత్రికలన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయ, మహిళ సాధికారిత, ఉద్యోగ, ఉపాధి, శాస్త్ర సాంకేతిక రంగంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు వెయ్యి కోట్ల నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని పనులకు టెండర్లు పూర్తి అయ్యాయని, ఒక ఐటీ టవర్ పనులకు టెండర్లు కావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రపంచానికి తెలియప రుచాల్సిన గురుతర బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. జర్నలిస్టు లు అందరికి మార్గదర్శకులుగా ఉండాలని ఆయన కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాదన్నారు. ప్రతి జర్నలిస్టు కు హెల్త్ కార్డ్ లు ఇప్పించ్చే విధంగా కృషి చేస్తానని ఆయన చెప్పారు. అదే విధంగా ఇన్సూరెన్స్ పాలసీ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారదిగా ఉండి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా వచ్చే పథకాలు మంజూరు చేయిస్తానన్నారు. పవిత్రమైన పత్రికా రంగాన్ని కలంకం చేయకుండా జర్నలిస్టులు మలుసుకోవాలన్నారు. జర్నలిస్టులకు అన్ని వేళల్లో తాను అండగా ఉంటానని, అందుకు జర్నలిస్టులు కూడా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ఎత్తిపట్టి రాయాలన్నారు. టీడబ్ల్యూ జేఎఫ్ జర్నలిస్టులందరికీ ఆయన హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు అంబటి స్వామి జర్నలిస్టుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో టీ డబ్ల్యూ జేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, మహబూబ్ నగర్ టీడబ్ల్యూ జేఎఫ్ అధ్యక్షులు వాకిటి అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, బంకల రవి, కోశాధికారి పవన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి.నిరంజన్, హుస్సేన్, జిల్లా సహాయ కార్యదర్శులు విష్ణువర్ధన్ సాగర్, బాలరాజు, ప్రవీణ్ కుమార్, ప్రచార కార్యదర్శి సుజిత్, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు ఎండి.ముజీబ్, కార్యదర్శులు చాంద్ బాషా, సిరిగిరి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు భాషలపై పట్టు సాధించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 31 (నినాదం న్యూస్) :** విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ భాషలపై పట్టు సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం సూర్యాపేట మండలం టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలంటే పాఠశాల స్థాయి నుండే కష్టపడాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని తెలిపారు. అనం తరం విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డివిఓ సతీష్ కుమార్, డిఆర్డిఏ వీవీ అప్పారావు, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు పాప య్య ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి, జూలై 31( నినాదం):** మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నూతనంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోసం ఎంపీహెచ్డబ్ల్యు కోర్సులకు గాను దరఖాస్తులను స్వీకరించనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వాసవి తెలిపారు. ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సుల కోసం 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని, పదో తరగతి ఉత్తీర్ణత పొందిన బాలికలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. అదేవిధంగా 6,7 తరగతులలో 10 సీట్ల చొప్పున ఖాళీ ఉన్నట్లు, బాలికలు వెంటనే ఆయా తరగతులకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశాన్ని బాలికలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## మంత్రివర్గంలో లంబాడీలకు అవకాశం కల్పించాలే

**విజయవంతమైన గాంధీ భవన్ ముట్టడి**

**ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపకులు ధరావత్ గణేష్ నాయక్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని, కులగణనలో లంబాడీల జనాభా తెలుపాలనే డిమాండ్‌తో చేపట్టిన గాంధీభవన్ ముట్టడి విజయవంతమైందని లంబాడి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు జాతీయ సమన్వయకర్త ధరావత్ గణేష్ నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్న లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వడంలో విఫలమయ్యారని అదేవిధంగా కులగణలలో లంబాడి జనాభా బహిర్గతం చేయ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. లంబాడీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఓడించాలని లంబాడి ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి హక్కుల పోరాట సమితి అధికారంలో త్వరలోనే యాత్ర చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జిగా వచ్చిన నటరాజన్ పాదయాత్రను తెలంగాణ రాష్ట్రంలో అడ్డుకుంటామని గణేష్ నాయక్ హెచ్చరించారు. అక్రమ అరెస్టులతో భయపడేది లేదని సమస్యలు పరిష్కారానికి మార్గం చూపాలని. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన సంఘ నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు పట్టకండి శ్రీనివాస్ గిరిజన విద్యార్థి సంఘం జాతీయ నేత వెంకట లంబాడి హక్కుల పోరాట సమితి మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షురాలు పున్ని భాయ్, రాష్ట్ర కార్యదర్శి దేవి బాయ్, అచ్చి బాయ్, లక్ష్మి ,భారత్, మంగా, సైదా, సునీల్, వినోద్ పాల్గొన్నారు.

## కార్మిక ఇన్సూరెన్స్ చేయించిన విశ్వకర్మలు



**చింతపల్లి, జూలై 31 (నినాదం)** మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ కమిటీ అధ్యక్షుడు విగ్రహాల మన్మదాచారి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మండల పరిధిలోని విశ్వకర్మలు కార్మిక ఇన్సూరెన్స్ చేయించుకున్నారు. ఇందుకోసం నిర్మాణంలో ఉన్న ఆలయ ప్రాంగణంలో మండలంలోని వివిధ గ్రామాల వారితో పాటు, రంగారెడ్డి జిల్లా లోని గ్రామాల విశ్వకర్మలు సుమారు 110 మంది కార్మిక ఇన్సూరెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి కార్తీక్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారినిఫోటో స్కాన్ తో పాటు డిజిటల్ చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చ అధ్యక్షుడు మన్మధ చారి మాట్లాడుతూ ఇన్సూరెన్స్ లేబర్ కార్డు ప్రతి కార్మికుడికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. కార్డు గల వ్యక్తికి ఇద్దరు కుమార్తెలు ఉన్న ఎడల వివాహ నజరానా కింద 30 వేల రూపాయలు, భార్య లేదా కుమార్తె ప్రసవం సమయంలో 30 వేలు, ప్రమాదవశాత్తు కార్మికునికి మరణం సంభవిస్తె నామినికి గాని కుమారునికి 6 లక్షల రూపాయలు ఇవ్వబడుతుందని తెలిపారు.పని చేస్తూ ప్రమాదానికి గురై అంగవైకల్యం సంభవిస్తె అంగవైకల్యం శాతాన్ని బట్టి 5 లక్షలు,, రూపాయల వరకు ఇవ్వడం జరిగుతుందని వెల్లడించారు.కార్డు గల వ్యక్తి సహజ మరణానికి ఒక లక్ష రూపాయలను లబ్ది పొందవచ్చని ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణం, సంఘ సభ్యుల సమస్యల పరిష్కా రం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## పబ్లిక్ స్కూళ్లలో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానం

**పెద్దపల్లి (ప్రతినిధి, జూలై31(నినాదం):** 2025-26 విద్యా సం,రానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులు ఆగస్టు 08 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని, విద్యార్థులకు మొత్తం (2) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థి 2018 జూన్ 1 నుండి 2019 మే 31 మధ్యలో జన్మించి ఉండాలని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేల లోపు ఉండాలని, ధృవీకరణ పత్రాలు ఆదాయం,కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్,పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేసిన ఆగస్టు 8 సాయంత్రం 5 గంటల లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని,ఆగస్టు 10 న లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించు ఉంటుందని,ఇతర వివరాలకు పెద్దపెల్లి కలెక్టరేట్ లోని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయం నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## స్కూల్ బస్‌లను తనిఖీ చేసిన ఎస్ఐ



**ధర్మారం జూలై 31 (నినాదం):** ఈ రోజు ధర్మారం లోని వివిధ స్కూల్ బస్ వాహనాల యొక్క డాక్యుమెంట్స్ ని తనిఖీ చేయడం జరిగింది మరియు అన్ని వాహనాల డ్రైవర్ లకి లైసెన్స్ కలిగి ఉండాలని రోడ్డు పై అన్ని సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్, పాఠశాల యాజమాన్యానికి మరియు డ్రైవర్లకు సూచించారు.

# భగీరథకు నై.. డబ్బాలకు సై






**మంచిర్యాల ప్రతినిధి, జూలై 31(నినాదం):** మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుంది. భగీరథ కంటే స్వచ్ఛమైన తాగునీరు ఇంకెక్కడా దొరకదు ప్రభుత్వ విద్యా సంస్థలు, కార్యాలయాలు భగీరథ నీరు మాత్రమే వాడాలి. మిషన్ భగీరథ నీటిపై ప్రజలకు మరింత విశ్వాసం కల్పించడం కోసం ప్రభుత్వ కార్యాలయంలో శుద్ధి చేసిన మిషన్ భగీరథ నీరు తాగాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు కొట్లు వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సరఫరా చేస్తున్న స్వచ్ఛమైన నీటిని తాగాలని అధికారులు చెప్పుకస్తున్నారు. కాని జిల్లాలో నిబంధనకు విరుద్ధంగా కొనసాగుతున్న మినరల్ వాటర్ ప్లాంటును కట్టడి చేయాల్సిన అధికారులు అదే వాటర్ తాగుతూ నిర్వాహకులను ప్రొత్సహిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు మిషన్ భగరథ నీళ్లు సరిగా అందుబాటులో ఉండటం లేదు అధికారులు సైతం మినరల్ వాటర్ తాగుతున్నారు.

**మిషన్ భగీరథ నీరు సురక్షితం...**

మనిషి ఆరోగ్యానికి మిషన్ భగీరథ నీరు మంచిదని అధికారులు చెబుతున్నారు. మిషన్ భగీరథ నీటిలో శరీరానికి కావల్సిన లవణాల శాతం తగు మోతాదులో ఉండటంతో ఆరోగ్య సమస్యలు మెరుగు అవుతాయి. ఈ నీటి వినియోగంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఐనప్పటికీ నీటిని తాగడానికి కొంత మంది ప్రజలు వెనుకంజ వేస్తున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా నీటి శుద్ధి కేంద్రాలు...**

వాటర్ ప్లాంటు ఏర్పాటుకు బీఎస్ఐ అనుమతి ఉండాలి. ప్రతి ఏడాది రెన్యూవల్ చేయాలి జిల్లాలో శుద్ధి నీటి పేరుతో జరుగుతున్న వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సాగుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అధికారులు దృష్టి సారించడం లేదు. కొందరు వ్యాపారులు ప్రజలకు మోసం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. నీటిలో రసాయనాలు కలిసి అమ్మేస్తున్నారని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు ఇళ్లలో అక్రమంగా మంచినీటి ప్లాంటు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్నారు. నిబంధనలు పాటిస్తున్న కేంద్రాలు జిల్లాలో చాలా తక్కువ ఉన్నాయి. నిబందనలు పాటించని వాటిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. దీనికి తోడుగా మిషన్ భగీరథ నీటిపై అపోహలు పొగొట్టాలి.

**ఆదర్శం చోటే నిర్లక్ష్యం...**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు మినరల్ వాటర్ కొనుక్కొని తాగుతున్నారు. అధికారులు భగీరథ నీరు తాగు ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సి వారు అనధికార కేంద్రాల నుంచి వచ్చిన నీరు తాగడం చర్చనీయాంశమైంది.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి




**చెన్నూర్ జూలై 31 (నినాదం న్యూస్):** చెన్నూర్ పట్టణంలో ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బీ ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థలతోపాటు విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిఆర్ఎస్ నేతల డిమాండ్ చేశారు రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించా లని నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోపాటు, ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులకు బీసీ సామాజికవర్గానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ బి ఆర్ఎస్ వి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన మహోత్సవం లక్ష్యాలను పూర్తిగా సాధించాలి

### గీత కార్మికులకు తాటి మొక్కలు పంపిణీ చేసిన కలెక్టర్‌కుమార్ దీపక్



చెన్నూర్ జూలై 31 (నినాదం న్యూస్): భవిష్యత్తు తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో గీత కార్మికుల సంక్షేమంలో భాగంగా 400 తాటి మొక్కలు నాటడంతో పాటు గీత కార్మికులకు మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు సహజ సిద్ధమైన, సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, ప్రజలు తమ ఇండ్లలో మొక్కలు నాటి పరిరక్షించాలని తెలిపారు. మండలంలోని పొక్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా 200 మొక్కలు నాటారు. అనంతరం పాఠశాల పరిధిలో కూరగాయల మొక్కలను అభివృద్ధి చేసి తాజా కూరగాయలు పొందేందుకు ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ను ప్రారంభించారు. పాఠశాలలోని వంటశాల, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో నాణ్యమైన, పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెకులలో పలు ప్రశ్నలు అడిగి వారి వరనా సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో చదవాలని, ఉన్నత స్థానాలలో నిలువాలని అన్నారు. గ్రామంలో ఆరోగ్య ఉ... ప కేంద్రం ఏర్పాటులో భాగంగా అనువైన ప్రదేశం కొరకు స్థల పరిశీలన చేశారు. పల్లెదవాఖానా ఆయుష్ భారత్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని అంగ్రాజ్పల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణుల వివరాల ను ఎప్పటికప్పుడు నవీకరించాలని, సమయానుసారంగా చేసుకోవలసిన పరీక్షలు, తీసుకోవలసిన మందులు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిల్లల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, వ్యాక్సినేషన్ కొరకు దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని, ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. చెన్నూర్ మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయాన్ని తహశిలార్ మల్లిఖార్జున్తో కలిసి సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. భూభారతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు.

# విద్యార్థుల్లో జాతీయ భావన పెంచేందుకే సందర్శన




**పెద్దపల్లి ప్రతినిధి,జూలై31(నినాదం):** భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని,ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు.గురువారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు హైదరాబాద్ లోని చారిత్రాత్మకమైన రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా విద్యార్థులు రాష్ట్రపతి భవన్ చరిత్ర,నిర్మాణ శైలి, ఇందులో ఉన్న ముఖ్యమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు.అక్కడి గైడ్‌ల సహాయ సహకారంతో ప్రాంగణంలోని ప్రధాన హాల్స్,సమావేశ మందిరాలు మరియు రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించే ప్రదేశాలపై పూర్తి అవగాహన కలుగజేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత రాష్ట్రపతి అధికారిక నివాసాల్లో ఒకటైన ఈ భవన సముదాయం విద్యార్థుల్లో జాతీయ గౌరవాన్ని,ప్రజాస్వామ్య పరిరక్షణపై అవగాహనను పెంపొందించేందుకు ఒక అద్భుతమైన వేదికగా నిలిచిందన్నారు.ఈ సందర్శన విద్యార్థులకు ఒక స్ఫూర్తిదాయకమైన అనుభూతిని కలిగించిందని తెలిపారు.విద్యార్థుల్లో జాతీయతాభావన, చరిత్ర పట్ల గౌరవం, ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి ప్రయాణాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్శన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన అధికారులకు,రాష్ట్రపతి భవన్ సిబ్బందికి గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యం తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్శనలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,దీపిక, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ ను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని జూలై 31( నినాదం):** మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియామకమైన కుడుదుల వెంకన్నను , సంఘ డైరెక్టర్లు ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. గురువారం మంథని ఏఎంసి కార్యాలయంలో వెంకన్నకు టోపీ బహుకరించినారు. డైరెక్టర్లు కన్నెబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రావికంటి వెంకటేష్ లతో పాటు పాలక వర్గాన్ని శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో వెంకన్న కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకన్నకు కాంగ్రెస్ పార్టీ ద్వారా తగిన గుర్తింపు లభించిందని అన్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వెంకన్న ను ఏఎంసి చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు కొత్త శ్రీనివాస్, లెక్కల కిషన్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, నాయకులు ఊదరి శంకర్, పెంటరి రాజు, సాదుల శ్రీకాంత్, దొరగొర్ల శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు పర్శవేని మోహన్,ఆరెల్లి వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలి




**మంథని జూలై 31( నినాదం):** ఓటు హక్కు పై విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం కాకతీయ పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. పాఠశాలోని విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించి, స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ సెక్రటరీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థుల ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తి భావి తరాలకు అందించడం ఎంతో అవసరమని ఓటు హక్కు గొప్పతనని ఆయన వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పాఠశాలలో ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని, ప్రపంచంలో భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం అని, ఇంత గొప్ప ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు పైన అవగాహన కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. కాకతీయ పాఠశాలలో ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలోని నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి ఎన్నికల నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు. కౌంటింగ్ అనంతరం స్కూల్ హెడ్ బాయ్ గా సాయిరాం రెడ్డి, హెడ్ గర్ల్ గా ధన శ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా వరుణ్, డిసిప్లిన్ కమిటీ మెంబర్ గా శ్రీనిధి ఎన్నికైనట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి, పావని, పాఠశాల బోధన బోదనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృత్తినే దైవంగా భావించి.. రైతులతో మమేకమై పని చేశా

### సీఈవో బొంగోని శంకర్ గౌడ్
### ఉద్యోగ విరమణ చేసిన సీఈవోను సన్మానించిన చైర్మన్ కోటవీణ రాజమల్లారెడ్డి



**సుల్తానాబాద్, జూలై 31(నినాదం):** 31 సంవత్సరాలుగా కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అందరితో మమేకమై పనిచేశానని సీఈవో బొంగోని శంకర్ గౌడ్ అన్నారు. నాకు సహకరించిన రైతులకు, ప్రజా ప్రతినిధులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో శంకర్ గౌడ్ పదవి విరమణ సన్మాన మహోత్సవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించా రు. గురువారం ఉద్యోగ విరమణ పొందుతున్న వారిని సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజా మ ల్లారెడ్డి తోపాటు పాలక వర్గం, అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కనుకుల పిఎసిఎస్ చైర్మన్ కోటవీణ రాజమల్లారెడ్డి మాట్లాడుతూ, 31 సంవత్సరాలుగా విధులు నిర్వహించి, అంకిత భావంతో పనిచేసి విశిష్ట సేవలందించి ఉద్యోగ విర మణ పొందడం గొప్ప విషయమని వారు కొని యాడారు. వారి శేషజీ వితం అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపా లని కోరుతున్నామన్నారు. అనంతరం సీఈవో శంకర్ గౌడ్ మాట్లాడుతూ తాను 31 సంవత్సరం క్రితం కను కుల సహకార సంఘంలో అటెం డర్ 6వందల జీతంతో మొదలై, బిల్ కలెక్టర్ నుండి సీఈఓ గా చేస్తూ నేడు పదవి విరమణ చెందుతున్నానని అన్నారు. తనకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, రైతులకు ప్రజలకు రుణపడి ఉంటానని అన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్



**ఆసిఫాబాద్,జూలై 31( నినాదం న్యూస్) :** విద్యారంగాన్ని బలోపేతం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన ఉద్యోగులకు షోకాజ్ నోటీస్, స్థానచలనం చర్యలు తీసుకోవడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. గురువారం జిల్లాలోని బోథ్ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట మనిషి సుకుమాబాయి, కామాటి సావిత్రిబాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంతో పాటు సి.ఆర్.టి. లాల్ సింగ్ కు స్థానచలనం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ బోథ్ బాలుర వసతి గృహం విద్యార్థులు చేసిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, కూరగాయలు, వంట సామాగ్రి, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించడం పరిశీలించి, పాఠశాలలో మరుగుదొడ్లు సరిగా లేనందున ఒక్కరోజులో మరమ్మత్తులు చేయాలని ఎ.ఈ. సునీల్ ను ఆదేశించారు. ఫ్యాన్లు సరిగా రాకపోవడంతో సాయంత్రంలోగ మరమ్మత్తు చేయించాలనివ సతి గృహ పర్యవేక్షకుడు నామ్ దేవ్ ను ఆదేశించారు. విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన సి.ఆర్.టి. ను వేరే ప్రాంతానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించకపోవడంతో కుక్, కామాటీలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించడంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిలువ లేకుండా తొలగించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సబ్జెక్టుల వారీగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతీ రోజు స్టోర్ రూమ్, వంటగది శుభ్రంగా ఉండేలా చూడడంతో పాటు విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి సబ్జెక్టుల వారీగా విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరీక్షించారు.

### మృతుడి పిల్లలకు
# ఉచితంగా విద్యనందిస్తా



**సుల్తానాబాద్, జూలై 31(నినాదం) :** మృతుని కుమారులకు ప్రైవేటు పాఠశాలలో 10 వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తాన ని ప్రగతి కరస్పాండెంట్ గర్రెపల్లి సురేందర్ హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంసుల్తా న్ పూర్ గ్రామానికి చెందిన అనగోని సుమన్ గౌడ్ పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నా డు. తండ్రిని కోల్పోయి అనాథలుగా మారిన పిల్ల లను, భార్య మమతను ప్రిన్సిపల్ గర్రెపల్లి కావ్య, వైస్ ప్రిన్సిపల్ ఉపేందర్, ఇంచార్జి కేరళ గోపి తో కలిసి పరామర్శించి, 50 కిలోల బియ్యం, 1116 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సం దర్భంగా కరస్పాం డెంట్ గర్రెపల్లి సురేందర్ మా ట్లాడుతూ, మృతుడు సుమన్ ఇద్దరు పిల్లలను గురుకుల పాఠశాలలో చేర్పిస్తా అని హామీ ఇచ్చా రు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలో వాళ్లు చ దువుతున్న తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుని భార్య అన్నలు వది నలు మాధవి శ్రీనివాస్, కవిత రాజు గౌడ్, రోహిత క్రాంతి గౌడ్, తల్లి అనగోని లక్ష్మీ పాల్గొన్నారు.

## గ్రామాల్లో బి.ఆర్.ఎస్ సమావేశాలు



**ధర్మారం జులై 31 (నినాదం):** ఈరోజు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం గోపాలరావుపేట మరియు శాయంపేట గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అందరూ పార్టీ కోసం కలిసి కట్టుగా పనిచేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని వారి వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపాలరావు పేట మరియు శాయంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆరే కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్పించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 31(నినాదం):** ఆరె కులస్తులను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్పించాలని కోరుతూ సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబుతో కలిసి జిల్లాలోని ఆరె సంఘం నాయకులు గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని తన అధికారిక నివాస గృహంలో కలిశారు. గత కొన్ని ఏళ్లుగా ఆరె కులస్తులు ఎదుర్కొంటున్న ఓబిసి సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కి వివరించారు. అరె కులస్తులను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్పించాలని ఎమ్మెల్యే కోరగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖతో ఈ విషయాన్ని చర్చించి ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్పించే విధంగా కృషి చేస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంకాపురే గణపతి, డోకె దామోదర్, ఎలకరి దామోదర్, ఎల్ములే మల్లయ్య, సత్పుతే తుకారాం, లోనరే రవీందర్, దుబ్బుల వెంకన్న, భరత్ తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 31(నినాదం):** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. గురువారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ను సందర్శించి, సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, చార్జ్ షీట్లు, కేస్ డైరీలు,ఇతర అధికారపత్రాలను పరిశీలించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రత మరియు భద్రత పరంగా అవసరమైన సూచనలు అందించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు నేరాల నియంత్రణకు కృషి చేయాలని, డయాల్ 100 కాల్స్ కి తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకునేలా ఉండాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంచే విధంగా ప్రజలతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం, కాగజ్ నగర్ రూరల్ సీఐ కుమార స్వామి, కాగజ్ నగర్ రూరల్ ఎస్.ఐ సందీప్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్



**మంథని జూలై 31( నినాదం):** సిఐటియు అనుబంధ సంఘమైన మంథని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షునిగా గడిపెల్లి మల్లేష్ గురువారం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మంథని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాలుగవ మహాసభ సందర్భంగా సభ్యులంతా కలిసి గడపెల్లి మల్లేష్ ను ఎన్నుకున్నట్లు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా గడిపల్లి మల్లేష్ మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకున్నామని ఇకముందు సైతం తమ హక్కులను పరిరక్షించుకుంటామన్నారు.. ఇదే పోరాట స్ఫూర్తితో రానున్న కాలంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై రాజి లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తనను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్న కార్మికులకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలోనే గౌరవ అధ్యక్షులుగా బూడిద గణేష్, చింతల గోవింద్, ప్రధాన కార్యదర్శిగా చిప్పకుర్తి చందు, గౌరవ సలహాదారులుగా వడ్లకొండ దేవేందర్, ఇరుగాల వేణును ఎన్నుకున్నారు. గడి పెల్లి మల్లేష్ ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వృత్తినే దైవంగా భావించి పని చేశా

### -పంచాయతీరాజ్ ఈఈకి సన్మానం



**సుల్తానాబాద్, జూలై 31(నినాదం):** సుల్తానాబాద్ పంచాయతి రాజ్ సబ్ డివిజన్ లో 9 సం.లుగా అందరితో మమేకమై పనిచేశానని ఈఈ కొరిమి దేవేందర్ అన్నారు. గురువారం సు ల్తానాబాద్ మండల కేంద్రంలో పంచాయతీరాజ్ విభాగంలో సబ్ డివిజన్ ఈఈ గా విధులు నిర్వహిస్తున్న కొరిమి దేవేందర్ గురువారం ఉద్యోగ వి రమణ పొందుతున్న సంధర్భంగా పంచాయతీరా జ్ కార్యాలయం నందు పదవి విరమణ సన్మాన మహోత్సవ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎస్ ఈ చక్రవర్తి, ఎంపీడీవో దివ్యదర్శనరా వు హాజరై ఉద్యోగ విరమణ పొందిన కొరిమి దే వేందర్ ని శాలువాలతో ఘనంగా సన్మా నించా రు.పంచాయతీ రాజ్ లు 9 సం.రాలుగా విధులు నిర్వహించి, అందరి మన్ననలను పొంది, సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం గొప్ప వి షయమని వారు కొనియాడారు. వారి ఉద్యోగ విరమణ అనంతరం వారి యొక్క శేషజీవితం అ ష్ట ఐశ్వర్యాలతో, ఆయురారో గ్యాలతో సుఖసం తో షాలతో గడపాలని కోరుకున్నారు. ఈ కార్యక్ర మములో జిల్లా పంచాయతీ ఇంజనీరు గిరీష్ బాబు, సుల్తానాబాద్ ఏఈ సచిన్, ఎలిగేడు ఏఈ రవీంద్ర, శ్రీనివాస్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం



**పదేళ్ల రేషన్ కార్డుల కల నెరవేరింది**
**21మంది కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల ప్రతినిధి, జులై 31(నినాదం):** నిరుపేదలు గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల కల నెరవేరిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని బుగ్గారం మండలంలో పోచమ్మ ఫంక్షన్ హాల్లో అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. అలాగే 21 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని మండల పరిధిలో రేషన్ కార్డుల జారీప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. అలానే రేషన్ కార్డు రాని వారు కంగారు పడాల్సిన పనిలేదని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, కార్డురాని వారు మీ సేవలో కానీ, ప్రజాపాలనలో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో దాదాపు 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీచేసే రేషన్ కార్డులో కొత్తపేర్లను కూడా కలిపేందుకు అవకాశం కల్పించామని తెలిపారు. వాటన్నింటిని పరిశీలించిన తర్వాత అర్హులైన వారికి మళ్లీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇప్పటికే ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అందనికార్డులు ఇప్పుడు వారి చేతుల్లోకి రానుండటంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ బియ్యం, నిత్యావసర వస్తువులు తక్కువ ధరకు అందించేందుకు ఈ కార్డులు కీలకం కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ దిశగా చేసిన మరో గొప్ప అడుగు అని పలువురు పేర్కొంటున్నారు. తద్వారా మరిన్ని పేద కుటుంబాలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాల నుండి లబ్దిపొందే అవకాశం కలుగనుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసుధన్, బీసీ వెల్ఫేర్ అధికారి సునీత, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ , ఎంపీడీవో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు

**ఏదులాపురం మున్సిపాలిటీ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి**


**ఖమ్మం, జులై31(నినాదం):** సకల సౌకర్యా లతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణస్థలాన్ని మొత్తం పరిశీలించారు. సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్అండ్‌బీ అధికారులు, జిల్లా కలెక్టర్‌ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తిస్థాయిలో చదును చేయాలని అన్నారు. ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు. మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని వసతులతో ఉండే విధంగా



నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్, వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు. మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్‌లో భాగస్వామ్యం చేయాలని అన్నారు. సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా తాగునీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలన్నారు. ప్రతిఫ్లోర్‌లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని, అక్కడ తాగునీటి ట్యాప్ ఉండాలన్నారు. కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టేందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజ్"
# జనహిత పాదయాత్ర

**భీమ్ భరత్ ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం**
**వేలాదిగా తరలివచ్చిన ప్రజలు కార్యకర్తలు**



**చేవెళ్ల జులై 31( నినాదం):** జనహిత పాదయాత్రకు బయలుదేరిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఐటీ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్‌బాబు స్పోర్ట్స్ చైర్మన్ శివ సేన రెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి, చేవెళ్ల మీదుగా వెళ్తున్న నేపథ్యంలో, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఆధ్వర్యంలోచేవెళ్లలోని షాబాద్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం,భీమ్ భరత్ సత్యనారాయణరెడ్డి, గౌరి సతీష్ రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గజమాలతో పెద్దఎత్తున స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో చేవెళ్ళ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేవెళ్ళ నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు , రాష్ట్ర నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ మైనార్టీ సెల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కిసాన్ సెల్ అధ్యక్షులు బీసీ సెల్ అధ్యక్షులు ఎస్సీ సెల్ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీసంఖ్యలో ప్రజలు సకాలంలో పాల్గొని విజయ వంతం చేశారు.




# ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు

**జ్వరం లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**
**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం,జూలై31(నినాదం):** ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వ వైద్య కేంద్రాలు పని చేస్తున్నాయని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురు వారం కూసుమంచి మండలం కేంద్రంలోని ఆయు ర్వేద, యునానీ, హెూమియో ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ.పి. సేవలు, మందుల అందుబాటు, సూచిక బోర్డు, వైద్య సేవలు, ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసీ, ప్రసూతి కాన్పుల గది, అపరేషన్ థియేటర్ పరిశీలించారు. డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రోజుకు ఎన్నిఓ.పి.లను చూస్తున్నారని అడిగి తెలుసుకు న్నారు. రోగులకు వైద్యంపై సమగ్రంగా



వివరాలు తెలిపి మందులు వాడే పద్ధతిని వివరించాలని, వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. గర్భిణిల కాన్పుల గదిలో కావా ల్సిన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించి, ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు దృష్టి పెట్టాలని వైద్యు లకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టుపక్కల, ఆవర ణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధిక రులను అదేశించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, తదితర వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసు కోవాలని తెలిపారు. వ్యాధి లక్ష ణాలు ఉన్న ప్రతిఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహిం చాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఆసుపత్రిలోఅవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడా ల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వైద్యాధికారులు డా. సాయికుమార్, డా. లక్ష్మిలోహిత, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ఉప్పల్‌లో జరుగుతున్న బోనాల వేడుకల సందర్భంగా రాచకొండ సిపి సుధీర్ బాబు ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. అనంతరం సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు. పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో భారీ బందోబస్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు చేశారు.

**మేడ్చల్ మల్కాజిగిరి**
**ప్రతినిధి,జులై31,(నినాదం)**

# టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ.హర్ష

**బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై31(నినాదం):** టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను నవంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పాలకుర్తి మండలం బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి. హెచ్.సి లో ఉన్న వార్డులు,ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న రేబుల్ (టీబి వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభా ను గుర్తించి నవంబర్



లోపు వారి స్క్రినింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్



ఆదేశించారు. ఎన్.సి.డి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం,బీపి వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ల్యాబ్‌లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందిం చాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పెద్దపల్లి శాంతినగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం,కిచెన్ ఏరియా,తరగతి గదులను పరిశీలించారు.

పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళీ,డాక్టర్ లక్ష్మి భవానీ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# విజయ్ సేతుపతిపై మహిళ ఫిర్యాదు

**నేనేంటో నా కుటుంబానికి తెలుసన్న సేతుపతి**

ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి స్టార్‌గా ఎదిగారు నటుడు విజయ్ సేతుపతి. ఆయనపై ఓ మహిళ ఇటీవల సంచలన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని ఆమె సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. దీంతో ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా తనపై వచ్చిన ఆరోపణలపై విజయ్ సేతుపతి స్పందించారు. తన కుటుంబం ఎంతో బాధ పడిందన్నారు. ఆమెపై తన టీమ్ సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేసిందన్నారు. నన్ను ఎన్నోఏళ్లుగా చూస్తున్నవారంతా ఆమె ఆరోపణలు చూసి నవ్వుకున్నారు. నేనేంటో నాకు తెలుసు. ఈ రకమైన తప్పుడు ఆరోపణలు నన్ను బాధించలేవు. కానీ, నా కుటుంబం, సన్నిహితులు ఎంతో కలత చెందారు. 'వీటిని పట్టించుకోకండి. ఆమె ఫేమస్



కావడం కోసం కావాలని ఇలా చేస్తోంది. కొన్ని నిమిషాలపాటు హైలైట్ అవుతుంది. పాపం ఎంజాయ్ చేయనీయండి' అని వారితో చెప్పాను. మేము ఆమెపై సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశాం. ఏడు సంవత్సరాలుగా నేను ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. ఇప్పటివరకూ దేనికీ భయపడలేదు. ఇలాంటివి ఎప్పటికీ నన్ను బాధించవు అని విజయ్ సేతుపతి వివరించారు. కోలీవుడ్‌లో క్యాస్టింగ్ కౌచ్ బాగా ఉందని.. దీనివల్ల తన స్నేహితురాలు ఎంతో ఇబ్బందిపడిందని రమ్య అనే ఓ మహిళ ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. విజయ్ సేతుపతి కూడా ఆమెను ఇబ్బందిపెట్టారని తెలిపింది. తన స్నేహితురాలు మానసికంగా కుంగుబాటుకు గురైందని పోస్ట్‌లో రాసుకొచ్చింది. అయితే ఆమె తన పోస్ట్‌ను కొన్ని గంటల్లో డిలీట్ చేసింది. దీంతో విజయ్ అభిమానులు ఆమెపై విరుచుకుపడ్డారు. విమర్శలు నిజమైతే పోస్ట్ ఎందుకు డిలీట్ చేశారని ప్రశ్నించారు. దీంతో ఆ మహిళ మరో పోస్ట్ పెట్టి వివరణ ఇచ్చింది. కోపంలో ఇలా చేశానని.. అది వైరల్ అవుతుందని ఊహించలేదని తెలిపింది. తన స్నేహితురాలి గోప్యత కోసం పోస్ట్ డిలీట్ చేసినట్లు- చెప్పింది.

# వార్-2 నుంచి ఊపిరి ఊయలగా.. సాంగ్ విడుదల



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్‌కి ఫైనల్‌గా మ్యూజికల్ ట్రీట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ టస్టైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ఔ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



# మనమే కొట్టినాం..

**రష్మిక ట్వీట్**

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో అన్ని ఈ టీవట్‌లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టెక్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.

## నాచారంలో కొత్త మల్టీప్లెక్స్

లాంఛనంగా ప్రారంభించిన దిల్ రాజు హైదరాబాద్ సినీ ప్రియులకు గుడ్ న్యూస్. మూవీ లవర్స్‌ని అలరించడా నికి మరో కొత్త మల్టీప్లెక్స్ అందుబా టులోకి వచ్చింది. అత్యంత విలాసవంతమైన, అధునాతన సౌకర్యాలతో కూడిన యూకే సినీప్లెక్స్ నాచారంలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్‌లతో పాటు శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఈ 4-స్క్రీన్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, యూకే సినీప్లెక్స్ థియేటర్ ఎంతో ఉన్నతంగా ఉందని ప్రశంసించారు. 'సౌండ్ సిస్టమ్, స్క్రీన్, సీట్లు ఎంతో బాగున్నాయి. ఉప్పల్, హబ్సిగూడ, నాచారం ప్రాంతాల్లో నివసించే వారికి ఈ మల్టీప్లెక్స్ వినోదాన్ని పంచడంలో సరికొత్త అనుభూతిని ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పృతికా ఉదయ్, రుషిల్ ఉదయ్‌లతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

## ప్రేక్షకులను ఆకట్టుకునేలా
# కింగ్డమ్ మూవీ



విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేక పోయారు. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటుడు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741